హంసిని గత వారాంతాల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
21-10-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 262, పేజీలు : 12 వెల : 6.50

నిఠారీ హత్య కేసు: మొనీందర్ పంథేర్ విడుదల

హమాస్ అధికార ప్రతినిధి అరెస్టు

5లో

## ఫైబర్ నెట్ కేసు



### బాబు ముందస్తు బెయిలుపై విచారణ

# నవంబరు 8కి వాయిదా

### స్పెషల్ లీవ్ పిటిషన్‌పై 'సుప్రీం'లో సుదీర్ఘంగా సాగిన వాదోపవాదాలు

### క్వాష్ పిటిషన్‌పై కూడా అదే రోజు తీర్పు

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిఫైబర్‌నెట్ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ విపక్షనేత చంద్రబాబు దాఖలుచేసిన స్పెషల్ లీవ్‌పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. వచ్చే నెల 8కి వాయిదా వేసింది..స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసుపై తీర్పు అదేరోజు వెలువరిస్తామని సుప్రీం కోర్టు తెలిపింది. ఆ తరువాత ఫైబర్‌నెట్ కేసు అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని సుప్రీం కోర్టు వెల్లడించింది. అప్పటి వరకు ఫైబర్‌నెట్ కేసులో యథాతథ స్థితి కొనసాగించాలని ఆదేశించింది. అంతవరకు చంద్రబాబును అరెస్ట్ చెయొద్దని స్పష్టం చేసింది. ఫైబర్‌నెట్ కేసులో తన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టేస్తూ ఎపి హైకోర్టు ఈ నెల 9న ఇచ్చిన తీర్పును సవాల్‌చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేది ధర్మాసనం ఎదుట చంద్రబాబు తరపున న్యాయవాది సిద్దార్ధ లూథ్రా, ప్రభుత్వంతరపున రంజిత్‌కుమార్ వాదనలు వినిపించారు. చంద్రబాబుపై మూడు ఎఫ్‌ఐఆర్‌లు ఉన్నాయని,ఒకదానికి సంబంధించి తీర్పు రిజర్వుఅయిందని సిద్దార్ధ లూథ్రా న్యాయస్థానం దృష్టికి తీసుకుని వెళ్లారు. ఫైబర్‌నెట్ కేసులో అరెస్ట్ చేయవద్దని ఇప్పటికే చెప్పారన్నారు.ఎపి ప్రభుత్వం తరపున రంజిత్‌కుమార్‌వాదిస్తూ ఒకవ్యక్తి కస్టడీఉన్నప్పుడు మళ్లీ అరెస్ట్‌అనే ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు. చంద్రబాబు జ్యూడిషియల్ కస్టడీ కొనసాగుతుందన్నారు.ఈ అంశాన్ని కౌంటర్ అఫిడవిట్‌లో వివరించామన్నారు.వాదనలు విన్న సుప్రీం కోర్టుతదుపరి విచారణను నవంబర్8కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేది ధర్మాసనం ప్రకటించింది.

## వ్యవసాయ మార్కెటింగ్‌లో

# కొత్త సంస్కరణలు

- రైతు భరోసా కేంద్రాలను బహుళ ప్రయోజన కేంద్రాలుగా మార్చేందుకు రూ.9093కోట్లు
- పంట ఉత్పత్తులకు 10రోజుల్లోగా నగదు చెల్లింపు
- రాష్ట్రంలో 5812 వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- తడిసిన పత్తి, వరి, వేరుశనగల కొనుగోలుకు ఏర్పాట్లు: సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థలో ప్రభుత్వం తీసుకు వచ్చిన మార్పులు సత్ఫలితాలను అందిస్తున్నాయన్నారు. వ్యవసాయం మన రాష్ట్ర పురోగతి కీలకమని సిఎం జగన్ పునరుద్ఘాటించారు. అంతటి ప్రాధాన్యత ఉన్న వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రయో జనం కల్పిస్తోందన్నారు. వ్యవసాయరంగా భివృద్ధికి సంబంధించి ఆయన సంబంధిత శాఖా ధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. రైతు భరోసా కేంద్రాల నుంచి వ్యవసాయ రంగంలో అభ్యున్నతి ఆరంభం కావాలన్నారు. రైతులు అత్యంత ప్రయాస పడి సాధించే అధిక వ్యవ సాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఉండాల న్నారు.రైతులకు సరైన ధర వచ్చేవిధంగా అధికా రులు నిరంతరం అ ప్రమత్తంగా ఉండాలన్నారు. ఏయే పంటలకు ఎంఎస్‌పి లభించడం లేదో సమాచారం యాప్ ద్వారా వస్తోందని వెంటనే చర్యలు తీసుకుంటామని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. వ్యవసాయంలో పెట్టే పెట్టుబడి లాభాలను అందిస్తోందనే నమ్మకాన్ని రైతులకు కలిగిస్తున్నామని సిఎం వైఎస్ జగన్ రెడ్డి స్పష్టం చేసారు. రైతు తన వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటు ధరను కలిస్తున్నామన్నారు. అవసరమైతే ప్రభుత్వమే పంటలను కొనుగోలు చేస్తోంద న్నారు. 10641 రైతుభరోసా కేంద్రాలు ద్వారా పంటలకు కనీస మద్దతుధరలు లభిస్తున్నాయా? లేదా అన్న అంశంపై సమాచారం కచ్చితంగా ప్రతి రోజు అధికారుల వద్ద కీలక సమాచారం ఉండాలన్నారు. ఆ సమాచార నివేదికలను అలర్ట్స్‌ను ప్రతి రోజు పరిశీలించాలన్నారు.రైతుల నుంచి కొనుగోలు చేసిన వ్యవసాయ ఉత్పత్తులకు 10 రోజుల్లోగా సొమ్ము చెల్లింపు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 5811 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు సమావేశంలో సిఎం జగన్‌కువివరించారు. పంట లకు కనీస మద్దతు ధరలను ఇప్పటికే మనం ప్రకటించామన్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాల యాలు, కీలక ప్రభుత్వ కార్యాలయాలు, కూడళ్లల్లో మద్దతు ధరల పోస్టర్లను ప్రదర్శించాలని సిఎం జగన్ ఆదేశించారు. ఏ పంటకు ఏ మద్దతు ధర లభిస్తుందనే విష యంలో రైతుకు అవగాహన కలిగించాలన్నారు. వర్షాలు కారణంగా దెబ్బతిన్న వరి,వేరుశనగ, పత్తి వంటి పంటలను కొనుగోలు చేయడంలో రైతులు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి జగన్ అధికారులకు ఆదేశాలు జారీచేసారు.పత్తి రైతులు ఎలాంటి ఇబ్బందులు రాకుండాచూడాలని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులకు సిఎం జగన్ ఆదేశాలు ఇచ్చారు.పంటలను అమ్ముకోవడా నికి రైతులు ఇబ్బందులు పడుకున్నారు. అటు వంటి పరిస్థితుల్లో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలన్నారు. ప్రత్యామ్నయ మార్కెట్లను చూపించాలి,లేని పక్షంలో ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. ఈ విషయంలో వ్యవసాయ శాఖా మంత్రి,సంబంధిత అధికారులతో ప్రతి రోజు సమీక్ష చేయాలన్నారు. రైతులకు అందు తున్న కనీస మద్దతు ధరలు, కొనుగోళ్లపై ప్రతి రోజు సమీక్ష చేయాలన్నారు.సిఎం యాప్ ద్వారా అందుతున్న డేటాపై డిస్కస్ చేయాలన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. మనం రైతు భరోసా కేంద్రాల అభివృద్ధికి రూ.9093 కోట్లు ఖర్చు చేస్తున్నందున ఆ పరిధిలో నిర్మిస్తున్న గిడ్డంగులు, శీతలగిడ్డంగులు ఏర్పాటు కావాల న్నారు.డ్రైయింగ్ ప్లాట్‌పామ్స్, ఆక్వా ఇన్‌ఫ్రాస్ట క్చర్, అందుబాటులో ఉంచుతున్న వ్యవసాయ యంత్రపరికరాలు, ప్రోక్యూర్‌మెంటు సెంటర్లు,బల్క్‌మిల్క్ కూలింగ్ యూనిట్లు,ఆక్వా బజారు, ఫ్రీసాసింగ్ ప్లాంట్లు, ప్రాససింగ్ ప్లాంట్లు, ఇ-మార్కెటింగ్ ప్లాట్‌ఫాంలతో ≫2



శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదికపై నింగికి గురిపెట్టిన గగన్‌యాన్ టెస్టింగ్ రాకెట్

## గగన్‌యాన్ తొలి టెస్టింగ్ ప్రయోగం నేడే

### మానవసహిత అంతరిక్ష యాత్రలకు శ్రీకారం

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 20 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ తొలి మానవ సహిత అంతరిక్ష యాత్రకు శనివారం ఉదయం శ్రీకారంచుట్టనుంది. అంతరిక్షంలో వ్యోమగాములను ప్రవేశపెట్టేటప్పుడు ప్రమాద పరిస్థితులు ఎదుర్కోవడానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకునేందుకు క్రూ ఎస్కేప్ సిస్టం ప్రయోగం చేపడుతున్నారు. శ్రీహరికోట నుంచి గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ టివి-డి1 పేరుతో ఒక రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ ≫2

## చీరాల బాపట్ల స్టేషన్ల మధ్య పూర్తయిన విద్యుదీకరణ

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త :** ద.మ.రైల్వే మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాముఖ్యత ఇస్తూ డబ్లింగ్, ట్రిప్లింగ్ ప్రాజెక్టు పనులపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ దిశలో ఎపిలో విజయవాడ గూడూరు ట్రిప్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టు శరవేగంగా పురోగమిస్తోంది. అలాగే, మరో కీలకమైన సెక్షన్ అయిన చీరాల బాపట్ల మధ్య 16.7 కి.మీ.ల మేర పూర్తి చేసి ప్రారంభించింది. దీంతో గ్రాండ్ ట్రంక్ మార్గం వంటి రద్దీ మార్గాలలో రద్దీని తగ్గించడంలో సహాయపడుతూ రైలు కార్యకలాపాలను సులభతరం చేస్తుంది. ఈ రైలు మార్గం ఏపీలోని ప్రకాశం బాపట్ల జిల్లాల పరిధిలోకి వస్తుంది. ద.మ.రైల్వే పరిధిలోని విజయవాడ గూడూరు మధ్య గ్రాండ్ ట్రంక్ మార్గంలో ఉన్న ఈ సెక్షన్ దేశంలోని ఉత్తర, తూర్పు ప్రాంతాలను దక్షి ≫2

# ప్రభుత్వ ఉదాశీనతవల్లే తిరోగమనం

### నవంబర్ 10 నుండి హెచ్ఎల్‌సికి నీరు ఆగిపోనున్నా జాగ్రత్తలు తీసుకోరా?

### 24 గంటల్లో 500 హెచ్‌పీ సామర్థ్యంతో నీటి పంపింగ్ చేపట్టకుంటే ఆందోళనలు: పిఎసి చైర్మన్ పయ్యావుల



శుక్రవారం మీడియితో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, అక్టోబరు 20 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉదాశీనత, బాధ్యతారాహిత్యం మీ నిర్లక్ష్యానికి ప్రజలు తాగునీటి కష్టాలు ఎదుర్కొనే పరిస్థితులు వస్తుంటేచూస్తూ ఊరికేఉండే ప్రసక్తేలేదని ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ పయ్యావుల కేశవ్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులపై మండిపడ్డారు. శుక్రవారం ఆయన అనంతపురం జిల్లాలోని ఉరవకొండ మండల పరిధిలోని నింబగల్లు గ్రామంవద్దగల సిపిడబ్ల్యూ స్కీమ్‌కు చెందిన సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను, హెచ్ఎల్‌సీ నుండి నీటి పంపింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఇప్పటివరకు సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో నీరు సగం వరకు కూడా నింపకపోవడంతో ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారా అంటూ ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ సర్వీన్, ఎఇఇ ఫమీదాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నవంబర్ 10 నుండి హెచ్ఎల్‌సీ కాలువకు నీటి సరఫరా నిలిచిపోనుందని తెలిసినా ఇంత నిర్లక్ష్యంగా ఎలా ఉండగలుగుతున్నారని పనిచేయడం చేతకాకపోతే సెలవులు పెట్టి వెళ్లిపోవాలిగాని ఇలా ప్రజలను ఇబ్బంది పెట్టకూడదన్నారు.
ప్రస్తుతం నీటి పంపింగ్‌కు ఎంత సామర్థ్యంగల ఎన్ని మోటార్లతో చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశ్నించగా 25 హెచ్‌పీ మోటార్లతో పంపింగ్ చేస్తున్నామని అధికారులు చెప్పుకురాగా ఇలా అయితే ఎప్పటిలోగా ఎస్ఎస్ ట్యాంకులు నిండుతాయని నిలదీయగా అధికారులు సమాధానం దాటువేశారు. ఎస్ఎస్ ట్యాంకులను నింపుకోవడానికి మనవద్ద 20 రోజుల గడువు మాత్రమే ఉందని ఆ లెక్కన కనీసం 500 హెచ్‌పీ సామర్థ్యంగల మోటార్లతోనే పంపింగ్ చేసుకుంటే తప్ప గట్టెక్కలేమని ఈ మాత్రం కూడా మీకు తెలియదా, ఉన్నతాధికారులకు ఈ విషయాన్ని ఎందుకు చెప్పలేదని వాపోయారు. అక్కడి నుండే ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హేసాన్‌బాషాకు ఫోన్ చేసిన ఎమ్మెల్యే 24 గంటల్లో స్పందించి నీటి పంపింగ్ సామర్థ్యం పెంచి పకడ్బందీ ఏర్పాట్లు చేయకపోతే మీ కార్యాలయంలో ప్రజలతో బైటాయిస్తానని, కలెక్టర్‌ను కూడా కలుస్తామని అల్టిమేటం జారీ చేశారు.

**ఇది మనుషులు తాగడానికి పనికొచ్చే నీరేనా?**

ఇది మనుషులు తాగడానికి పనికివచ్చే నీరేనా అంటూ ఎమ్మెల్యే, పిఎసి చైర్మెన్ పయ్యావుల కేశవ్ అధికారులను నిలదీశారు. అక్కడి పాచిపట్టిన ఫిల్టర్ బెడ్లను పరిశీలించి అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఫిల్టర్ బెడ్లను ఎప్పుడు శుభ్రం చేశారని ఈ నీటిని ప్రజలు ఎలా తాగుతారని ప్రశ్నించారు. ఫిల్టర్ బెడ్లు ఎప్పుడు ఏ పద్ధతిన శుభ్రం చేయించారో వాటికి ≫2

## సిఎం జగన్‌తో ఆసియా గేమ్స్ పతక విజేతల భేటీ

2లో

## కనకదుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం

### ఇంద్రకీలాద్రికి లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు
### ఘనంగా సాగుతున్న నవరాత్రి వేడుకలు



అమ్మవారికి సమర్పించేందుకు పట్టు వస్త్రాలు తీసుకుని వెళ్తున్న సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** అమ్మలగన్నఅమ్మ శ్రీకనకదుర్గమ్మ మూలనక్షత్రం రోజున శ్రీసరస్వతి దేవిగా సాక్షాత్కరిస్తున్న సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున సిఎం జగన్ పట్టు వస్త్రాలను సమర్పించారు. విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం అందునా మూల నక్షత్రం కావడంతో భక్తులు దుర్గమ్మను దర్శించుకునేందుకు లక్షల సంఖ్యలో తరలివచ్చారు.వారి నడుమ సంప్రదాయక దుస్తులను ధరించిన సిఎం జగన్ శిరస్సుపై ప్రత్యేక పళ్లెరంలో అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించేందుకు తరలివచ్చారు. ఎపి ప్రభుత్వం తరపున అమ్మవారికి పటువస్త్రాలను అందించేందుకు వచ్చిన సిఎం జగన్‌కు వేదపఠనం చేస్తూ అర్చకస్వాములు, వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వారితో పాటు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ,హోం మంత్రి తానేటి వనిత, గృహ నిర్మాణశాఖా మంత్రి జోగి రమేష్, శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాస్, ఆలయపాలకమండలి అధ్యక్షులు కర్నాటి రాంబాబు, మల్లాది విష్ణు,జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు,ఆలయ ఇఒ కెఎస్‌రామారావు వారితో పాటు సిఎం జగన్‌కు స్వాగతం పలికారు.ఈ క్రమంలో వేదమంత్రోచ్చారణల నడుమ దుర్గమ్మ తల్లికి సమర్పించే నిమిత్తం పటువస్త్రాలతో పాటు,పసుపు కుంకుమలు అందజేసారు. అర్చకస్వాములు సిఎం జగన్‌కు వేదాశీర్వచనం అందించారు.అమ్మవారి చిత్రపటంతో పాటుగా తీర్థ ప్రసాదాలు అందజేసారు. సిఎం జగన్‌కు దుర్గగుడి స్థానాచార్యులు శివప్రసాద్, అర్చకస్వాములు పరివేష్టం కట్టారు. సిఎం జగన్ భక్తులకు ఇబ్బంది కలుగకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు అందించిన ≫2

## పట్టాలపైకి 'నమో భారత్'

### జెండాఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ



శుక్రవారం ఘజియాబాద్‌లో 'నమోభారత్'రైలుకు జెండా ఊపుతున్న ప్రధాని మోడీ

**ఘజియాబాద్, అక్టోబరు 20:** దేశీయ తొలి ప్రాంతీయ సెమీ హైస్పీడ్ రైలు 'నమో భారత్' పట్టాలపై పరుగులు పెట్టింది. ఉత్తరప్రదేశ్‌లోని సాహిబాబాద్ స్టేషన్‌లో ఢిల్లీ-గాజియాబాద్-మేరఠ్ రీజినల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ కారిడార్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం తొలి ర్యాపిడ్‌ఎక్స్ రైలుకు ప్రధాని జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో యుపి గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, కేంద్రమంత్రి హార్‌దీప్ సింగ్ పురి తదితరులు పాల్గొన్నారు. రైలును ప్రారంభించిన ≫2

## అర్చకుల వేతనాలు పెంపు

### దసరా కానుకగా కనీస జీతం
### రూ. 15,625కు పెంచిన సర్కార్

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని 1,777 మంది అర్చకస్వాములకు రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకను ప్రకటించింది. సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా వారికి కనీస నెల వేతనంగా రూ.15,625ను నిర్ణయించింది.తమకు సామాజిక పరిస్థితులకు అనుగుణంగా తమకు తగిన జీవన గ్రాస్యం ఉండే విధంగా కనీస వేతనాలుండాలని ఎండోమెంట్ పరిధిలోని ఆలయాల అర్చకులు ఎంతో కాలం నుంచి ప్రభుత్వాన్ని అభ్యర్దిస్తున్నారు.తమకు రోజు వారి వ్యయప్రయాసాలతో పొల్చుకుంటే వస్తున్న ఆదాయం తక్కువని వారు ఆవేదన వ్యక్తం చేసారు.వారి ఆందోళన గమనించిన సిఎం జగన్ సానుకూలరీతిలో స్పందించారు.అర్చకస్వాములకు కనీస వేతనం కల్పిస్తామని సిఎం జగన్ తన పాదయాత్ర సందర్భంలో ప్రకటించారు. అనేక సందర్భాలో అర్చకుల కనీస వేతనంపై తగిన నిర్ణయం తీసుకుంటామని,వారికిచ్చిన వాగ్దానం అమలు చేస్తామని సిఎం ప్రకటించారు.ఇందుకు సంబంధించి ఇటీవల కీలక నిర్ణయం తీసుకున్నారు.ఆ మేరకు ఎపి మంత్రి మండలి,అసెంబ్లీలో తీర్మానం చేసారు.ఇందుకు సంబంధించి ఇప్పుడు దసరా కానుక అన్నట్లుగా ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.సుదీర్గకాలం నుంచి కనీస వేతనాలులేక అర్చకస్వాములు ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు వారిలో సంతోషాన్ని నింపుతున్నాయి.

## క్లోన్ అకౌంట్‌తో కోట్లల్లో టోపీ!

### మాజీ డిజిపి అల్లుడు, అతని సోదరి పాత్ర!
### రేజర్‌పేలో వచ్చిన నగదు ఖాతాల్లో తరలింపు
### గుంటూరు రేంజ్ ఐజి పాలరాజు వెల్లడి

**అమరావతి, అక్టోబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** పోలీసులువిధించే ఇ-చలానా వసూళ్లలో రూ.36.53 కోట్లను పక్కదారి పట్టించి భారా మోసానికి పాల్పడిన ఘటనపైకేసులు నమోదుచేసి విచారణజరుపుతున్నామని గుంటూరు రేంజ్ ఐజి..పాలరాజు తెలిపారు. ఈ చలానా వసూలుకు సంబంధించి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే సంస్థ ఒక క్లోన్ అకౌంట్ ద్వారా ఈ మోసానికి పాల్పడినట్టు గుర్తించామన్నారు.. సంబంధిత వ్యక్తుల అన్ని ఖాతాలు సీజ్ చేసి వారిపై కేసులు నమోదుచేశామన్నారు.
ఇందులో గతంలో డిజిపిగా పనిచేసిన అధికారి అల్లుడు, అతని సోదరి మరికొందరి పాత్ర ఉన్నట్టు గుర్తించినట్టు తెలిపారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నామని, ప్రజల సొమ్ము ప్రభుత్వానికి రాకుండా చేసిన ఈ కేసులోఉన్న ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. రూపాయికే టెండర్ వేసి రూ.కోట్లు కొల్లగొట్టరన్నారు. మోటారు వాహనాలపై విధించే చలానాల వసూలుకు సంబంధించి 2015నుంచి కృష్ణా సొల్యూషన్స్ అనే సంస్థ కొన్ని జిల్లాల్లో సేవలు అందిస్తోందని ఐజి పాలరాజు తెలిపారు. ఇ-అప్లికేషన్ వాడుతున్నందుకు ప్రతి చెల్లింపుదారు నుంచి రూ.5 చొప్పున యూజర్ చార్జీగా ఆసంస్థ వసూలుచేస్తోందనానరు. 2017 జూన్‌లోఅప్పటి డిజిపి నండూరి సాంబశివరావు డేటా ఎవాన్ సొల్యూసన్స్ అనే సంస్థ ఆధునీకరించిన సాఫ్ట్‌వేర్ ఉందని దీన్ని కూడ ఉపయోగించమని సర్క్యులర్ ఇచ్చారని వివరించారు. దీంతో కృష్ణా సొల్యూషన్స్‌తోపాటు డేటా ఎవాన్ సొల్యూషన్స్ సేవలుకూడ వచ్చాయన్నారు. డేటా ఎవాన్ సొల్యూషన్‌తోపాటు రేజర్‌పేఇ అనే నకిలీ కంపెనీని సృష్టించి నగదు దారి మళ్లించినవారందరిపైనా కేసులు నమోదు చేశామని ఐజి తెలిపారు. త్వరలోనే ఈ కేసు విచారణ పూర్తిచేసి బాధ్యులందరినీ అరెస్టు చేస్తామన్నారు.



శుక్రవారం ఘజియాబాద్‌లో 'నమో భారత్' ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించిన అనంతరం రైలులో ప్రయాణించి విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రధాని మోదీ

# నాలుగున్నరేళ్ల దుర్మార్గపు పాలన

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, అక్టోబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రజలంతా ముక్తకంఠంతో 'ఏపీ హేట్స్ జగన్' అని నినదిస్తున్నారని, నాలుగున్నరేళ్ల దుర్మార్గపు పాలన, ప్రజల అంతరంగానికి అక్షర రూపమే 'ఏపీ హేట్స్ జగన్ పుస్తకం' అని ఏపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఏపి హేట్స్ జగన్ పుస్తకాన్ని అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు అన్ని ప్రాంతాలు, అన్నివర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఏపి హేట్స్ జగన్ అని నినదిస్తున్నారని అన్నారు. రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇలా అన్నివర్గాల వారు జగన్‌రెడ్డి బాధితులే అన్నారు.. 2019 ఎన్నికల సమయంలో ప్రజల్ని హామీలతో, మోసపు వాగ్దానాలతో నమ్మించటంతో జగన్‌రెడ్డి విజయం సాధించారన్నారు. సిఎం అయినప్పటి నుంచి ప్రజల్ని వేధిస్తూ రాష్ట్రాన్ని దోపిడీ చేసూనే ఉన్నారన్నారు.. తన దోపిడీ, అవినీతిని వాస్తవాలతోప్రజల ముందుకు ఉంచుతున్నారని, వారిలో చైతన్యం వస్తే తనకు, తన ప్రభుత్వానికి సమాధి కడతారని భావించే చేయని నేరానికి చంద్రబాబుని అన్యాయంగా జైలుకు పంపారన్నారు.. జైలులో ఉన్నా కూడ చంద్రబాబుపై ఆయన కుటుంబంపై టిడిపిపై నింద లేస్తూప్రజల్ని ఇంకా మోసగించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, జాబ్ కాలెండర్, మద్యపాన నిషేధం, సిపిఎస్ రద్దు, ప్రత్యేక హోదా, 25లక్షల ఇళ్లనిర్మాణం, పోలవరం నిర్మాణం, అమరావతి ఆకాంక్షలు, ఏమయ్యాయో జగన్‌రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సముద్రం పక్కన విలాసవంతంగా జీవించటానికే జగన్ విశాఖకు వెళ్తున్నారని అన్నారు.

# పూర్తయిన విద్యుదీకరణ

≫ ణాది రాష్ట్రాలతో అనుసంధానించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్యాసింజర్, సరుకు రవాణా రైళ్లలో స్థిరమైన పెరుగుదలతో ఈ మార్గం అత్యంత రద్దీగా మారింది. ఈ కీలకమైన సెక్షన్‌లో రద్దీని తగ్గించేందుకు విజయవాడ గూడూరు మూడవ లైన్ ప్రాజెక్ట్ 2015-16 సంవత్సరంలో 288 కి.మీ.ల దూరానికి సుమారు రూ.3,246 కోట్లతో మంజూరు చేయబడింది. ఈ ప్రాజెక్టును రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ ప్రారంభించింది. ఈ సందర్భంగా ద.మ.రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ చీరాల, బాపట్ల సెక్షన్ మధ్య ట్రిప్లింగ్ విద్యుదీకరణ పనులను పూర్తి చేసిన విజయవాడ డివిజన్‌లోని మొత్తం బృందాన్ని అభినందించారు. దేశంలోని ఉత్తర, తూర్పు, దక్షిణ ప్రాంతాల మధ్య రైళ్ల రాకపోకలకు విజయవాడ గూడూరు సెక్షన్ చాలా కీలకం కావడం వల్ల అన్ని విభాగాలలో ఏకకాలంలో పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఈ మార్గంలో రద్దీ తగ్గిస్తుందనీ, అంతేకాకుండా రైలు కార్యకలాపాల సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుందని ఈ సందర్భంగా జైన్ తెలిపారు.

# కొత్త సంస్కరణలు

≫ బహుళ ప్రయోజనకరంగా రూపొందాలన్నారు.రైతు భరోసా కేంద్రాలను బహుళ ప్రయోజనకర కేంద్రాలుగా రూపొందించే దిశలో కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన జరగాలన్నారు.పై అన్ని రకాల పనులన్నీ కూడా ఏక కాలంలో మందుకు సాగాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశించారు.అధికారులు క్షేత్రస్థాయిలో పనుల పురోగతి ప్రస్ఫుటంగా కన్పించాలన్నారు.గ్రామాల్లో ఫ్రీ ప్రాసెసింగ్ యూనిట్లు ముఖ్యమన్నారు.గిడ్డంగులతో సహా ఈ యూనిట్లు యుద్ధప్రాతిపదికన ఏర్పాటు కావాలన్నారు.ఇదే సందర్భంలో పేమెంటు గేటివే సెక్యూరిటీ అత్యంత ముఖ్యమన్నారు.బయ్యర్లు,రైతుల మధ్య చెల్లింపులు సక్రమంగా ఉండేందుకు అనువుగా ఒక పటిష్ట విధానం ఉండాలని సీఎం జగన్ అధికారులకు మార్గదర్శనం చేశారు.బయ్యరు ఆర్డర్ చేయగానే మూడు,నాలుగు రోజుల్లో పంటల డెలివరీ అయ్యే విధంగా వర్కులు ఉండాలన్నారు.లాజిస్టిక్ ఉండాలని ముఖ్యమంత్రి జగన్ స్పష్టం చేశారు. డెలవరీ చేయడానికి రైతులు ఇబ్బందులు పడకూడదన్నారు.అన్నింటికి మించి క్వాలిటీకి పెద్ద పీట వేయాలన్నారు.ధాన్యం ధరపై అధికార్లు చర్యలు పకడ్బందిగా తీసుకుంటుందన్నారు. గడచిన వ్యవసాయ తరుణాల్లో రూ.3000కోట్లు ధరల స్థిరీకరణ నిధులతో ప్రభుత్వమే గిట్టుబాటు ధరలకు పంటలను కొనుగోలు చేసిందన్నారు.ఈ ఏడాది ధరల స్థిరీకరణ నిధికి రూ.3500కోట్లు కేటాయించింది.వ్యవసాయ ఉత్పత్తులన్నింటికి కనీస గిట్టుబాటు ధర చెల్లింపు జరగాలన్నారు.రైతులు తమ పంటలు అమ్ముకోవడానికి ఇబ్బందులు పడే పరిస్థితులు ఇక మీదట ఉండవని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్పష్టంచేశారు. వరదలు,భారీ వానలకు తడిసిన పంటలను సైతం కొనుగోలు చేయించిందని ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.అవసరమైతే వ్యవసాయ ఉత్పత్తుల ఏ పరిస్థితుల్లో ఉన్నా సర్కారు ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని వెల్లడించారు.''రైతు భరోసా కేంద్రాలను బహుళ ప్రయోజన(మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లు) సెంటర్లుగా తీర్చిదిద్దాలన్నారు. ఇందు కోసం రూ.9093కోట్లు వ్యయం అవుతుందన్నారు.ఎక్కడ,ఎందుకు వ్యవసాయ ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర రావడం లేదో అధికారులు గమనించాలన్నారు.దీనిపై ఆయా జిల్లాల్లో ఉన్న సంబంధిత జాయింట్ కలెక్టర్లు పర్యవేక్షణ చేయాలన్నారు.రేట్లు తగ్గించి ఇన్పుడ్స వారిపై జేసీలు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రధానంగా ఆయా పరిధి రైతుభరోసా కేంద్రాలు(ఆర్బీకెలు)ల్లోని వ్యవసాయ సహాయకులు స్పందించి వ్యవసాయ ఉత్పత్తులు ఎందుకు గిట్టుబాటు ధర రావడం లేదనే విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.ఆయన నివేదికలు,సమాచారం ఆధారంగా ధరలను నియంత్రిస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కచ్చితంగా గిట్టుబాటు ధరలు చెల్లించాలన్నారు.ఎంఎస్పీల కన్నా తక్కువ ధరకు ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు రాకూడదన్నారు.సీఎం యాప్( కాంప్రెనెన్సివ్ మానిటరింగ్ అగ్రికల్చర్ ప్రైస్ అండ్ ప్రోక్యూరుమెంటు) పనితీరు పూర్తి స్థాయిలో ప్రయోజనకరంగా ఉండాలన్నారు.కనీస మద్దతు ధర కన్నా తక్కువ ధర ఉందని ఆలర్ట్ వస్తే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లల్లో 30శాతం స్థానికంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా చర్యలుచేపడుతున్నామన్నారు,



ఆసియా గేమ్స్ పతక విజేతలతో సీఎం జగన్

# సిఎం జగన్‌తో ఆసియా గేమ్స్ పతక విజేతల భేటీ

## నగదు ప్రోత్సాహకాలు ప్రకటించిన సిఎం

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** క్రీడారంగంలో ప్రతిభకనబర్చడానికి ముందుకు వచ్చే ఆటగాళ్లకు ఎంతటి సహకారాన్నయినా ప్రభుత్వం అందిస్తోందని సీఎం జగన్ తెలిపారు. వారికి అవసరమైన శిక్షణ అయ్యే ఖర్చును భరిస్తోందన్నారు. క్రీడల్లో రాష్ట్ర ప్రతిష్ఠను విశ్వ విఖ్యాతం చేసే క్రీడాకారులకు అన్ని సదుపాయాలు, ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు.ఆసియా క్రీడల్లో వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచి పతకాలు సాధించిన క్రీడాకారులు కోనేరు హంపీ,బి.అనూష, యర్రాజీ జ్యోతి తదితరులు మంత్రి ఆర్కే రోజాతో కలిసి సీఎం జగన్‌ను ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు.వారు సాధించిన పతకాలను సీఎం జగన్‌కు చూపించారు.జాతీయ,అంతర్జాతీయ క్రీడల్లో పతకాలు సాధించిన క్రీడాకారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని సీఎం జగన్‌వారికి చెప్పారు.ఆసియా క్రీడల్లో వారు సాధించిన విజయాలకు అభినందించారు. క్రీడా విధానాన్ని అనుసరించి టెన్నిస్ పతక విజేత మైనేని సాకేత్, రూ.20లక్షలు,విలు విద్యలో బంగారు పతకం సాధించిన వెన్నం జ్యోతికి రూ.90లక్షలు, బ్యాడ్మింటన్‌లో పతక విజేత కిదాంబి శ్రీకాంత్‌కు రూ.20లక్షలు,బ్యాడ్మింటన్‌లో రెండు పతకాలు సాధించిన ఆర్.సాత్విక్ సాయిరాజ్‌కు రూ.50 లక్షలు, అథ్లెటిక్స్‌లో పతక విజేత యర్రాజీ జ్యోతికి రూ.20లక్షలు,విలువిద్యలో పతకం సాధించిన బొమ్మదేవర ధీరజ్‌కు రూ.20లక్షలు, క్రికెట్ విజేత బి.అనూషకు రూ.30లక్షలు విడుదల చేస్తున్నట్లు సీఎం జగన్ తెలిపారు.క్రీడాకారులు నగదు పురస్కారంతో పాటు గతంలో పతకాలు సాధించి నందుకు ఇచ్చే ప్రోత్సాహక బకాయిలు మొత్తం కలిపి రూ.4.29కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది.శాప్ ఎండీ ధ్యాన్యచంద్ర,అధికారి రామకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సమర్పించిన సిఎం

≫ తరువాత సంప్రదాయకంగా జరిగే క్రతువుల్లో పాల్గొని తిరిగి నగరశివారుల్లోని తాడేపల్లిలోని తన ఇంటికి తరలివెళ్లారు. సిఎం జగన్ అమ్మవారిని దర్శించి వెళ్లిన తరువాత దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ భక్తులకు తన రాక అసౌకర్యం కలుగకూడదనే ఉద్దేశంతో అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన వెంటనే వెళ్లిపోయారని తెలిపారు.ఈ సందర్భంలో భక్తులకు ఇబ్బంది కలుగలేదన్నారు.గతంలో గంటల తరబడి దర్శనాలు నిలిపివేసేవారన్నారు.ఈ ఏడాది భక్తులు ఎవ్వరు ఇబ్బంది పడకుండా తనకు దర్శనం కల్పించాలని సిఎం జగన్ ఆదేశాలు ఇచ్చారన్నారు. ఈ ఏడాది మూలా నక్షత్రం సందర్భంగా మంత్రులు, ఉన్నతాధికారులు,ఇతర ప్రముఖులకు విఐపి దర్శనాలు నిలిపివేసామన్నారు

# తిరోగమనం

≫ సంబంధించిన ఎంబుక్ రికార్డులు చూపాలని కోరగా డీఈఈ, ఏఈఈలు వారు నేలచూపులు చూశారు. నీటి శుద్ధతను పరీక్షించే కిట్లు ఎక్కడున్నాయని ఎప్పుడెప్పుడు టెస్టులు చేస్తున్నారని అడగ్గా ఒకరి మోహాలు ఒకరు చూసుకోవడం వారి వంతైంది. మా ప్రభుత్వంలో ఒక పద్ధతి ప్రకారం అభివృద్ధి చేసిన స్కీమ్‌ను ఈరోజు భ్రష్టు పట్టించారని తత్ఫలితంగా ప్రజలు కష్టాలు అనుభవించాల్సి వస్తోందని వాపోయారు. స్కీమ్‌లో ఎంత మంది పనిచేస్తున్నారని ఒక్కొక్కరికి ఎంత జీతం ఇస్తున్నారని ఎమ్మెల్యే ప్రశ్నించగా ఒక కార్మికుడి 24వేలకుగాను 10వేల మాత్రమే ఇస్తున్నారని చెప్పగా కాంట్రాక్టర్ వారి శ్రమ దోచుకొంటుంటే మీరేం చేస్తున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు కోర్టుకెళితే మీరే సమాధానం చెప్పాలన్నారు.

**ప్రజల డబ్బులు రూ.4.5 కోట్లు ఎక్కడున్నాయో చెప్పండి:**

ప్రజల నుండి డిపాజిట్ల రూపంలో వసూళు చేసిన డబ్బులు 4.5 కోట్ల రూపాయలు ఎక్కడున్నాయో చెప్పాలని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అధికారులను ప్రశ్నించగా వారు సమాధానం దాటు వేశారు. స్కీమ్ నిర్వహణకు ఉపయోగపడాల్సిన డబ్బులను ఇతర స్కీమ్‌లకు మళ్లించి ఉరవకొండ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. ప్రజలకు సరఫరా చేస్తున్నది తాగునీరు కాదని విషపు నీళ్లని తప్పనిసరి పరిస్థితుల్లో వాటిని తాగుతున్నందునే ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు.

**నీరు డిసెంబర్ వరకే సరిపోతే ఆపై నీళ్లు ఎక్కడి నుండి తెస్తారు?**

సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో ఉన్న నీరు డిసె ంబర్ వరకు మాత్రమే సరిపోతే ఆపై ప్రజలకు నీటిని ఎక్కడి నుండి సరఫరా చేస్తారో ప్రభుత్వం, అధికార యంత్రాంగం చెప్పాలని ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు, ఫిల్టర్ బెడ్లు పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జన జీవనంతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఇక్కడి ఫిల్టర్ బెడ్లను చూస్తే స్పష్టమౌతోందన్నారు. ఫిల్టర్ బెడ్లు శుభ్రంచేసి సంవత్సరాలు గడిచిపోతుందని స్పష్టమౌతోందని ఇక్కడ ఎలాంటి రికార్డులు లేవని, నీటి టెస్టింగులు జరుగడంలేదని టెస్టింగ్ కిట్లు కూడా లేవన్నారు. మిగిలిన పక్షం రోజుల్లో పూర్తి సామర్థ్యంతో నీటిని సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో నింపకపోతే ఇప్పుడున్న నీరు డిసెంబర్ వరకు మాత్రమే సరిపోతుందని వేల జనాభావున్న ఉరవకొండ, చుట్టుప్రక్కల గ్రామాలకు ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పవన్నారు. టిడిపి హయాంలో రోజు విడిచి రోజు నీరిచ్చామని ఇప్పుడు 12 రోజులకు ఒకసారి ఎండాకాలంలో నీరివ్వగా ఇప్పటికీ సరఫరా మెరుగుపడలేదన్నారు. యంత్రాంగం నిర్లక్ష్యం, పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యం కొనసాగుతోందని గతంలో తాము పూర్తిగా అన్ని అంశాలపై పర్యవేక్షించేవారమని ఇప్పుడు ఎవరికీ పట్టడంలేదన్నారు. ఇప్పుడు మేల్కొనకపతే డిసెంబర్ నుండి కష్టాలు తప్పవని రాజకీయాలు పక్కనబెట్టి నీటి పంపింగ్ మెరుగుపర్చాలన్నారు.

గతంలో ఇలాంటి సమస్య వచ్చినపుడు తాము ఒక్కొక్కటి 25-30 హార్స్ పవర్‌గల 25 ట్రాక్టర్లు పెట్టి పైప్‌లైన్లువేసి 500 హెచ్‌పీతో సామర్థ్యంతో 12 రోజుల్లో ట్యాంకులను నీటితో నింపామన్నారు. యుద్ధప్రాతిపదికన స్పందించకుంటే ఉరవకొండతోపాటు విడపనకల్లు, వ జ్రకరూరు, కొనకొండ్ల ట్యాంకులు నింపలేర న్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నాయకులు రేగటి నాగరాజు, మోపిడి గోవిందు, నూతేటి వెంకటేష్, దేవినేని పురుషోత్తం, వి.సుంకరత్నమ్మ, పి.రాజేష్, నెట్టం రాంబాబు, ప్యారం కేశవానంద, యర్రగుంట్ల వెంకటేష్, సీతారాములు, బి.యం. శివకుమార్, కె.ఖలంధర్, యం.రామాంజినేయులు, శంకర సుదర్శన్, ఈడిగ వేణుగౌడ్, ప్యారం భరత్ తదితరులు పాల్గొన్నారు.

# 'నమో భారత్'

≫ అనంతరం ప్రధాని మోడీ అందులో ప్రయాణించారు. స్కూల్ విద్యార్థులు, ర్యాపిడ్‌ఎక్స్ రైలు సిబ్బందితో ముచ్చటించారు. గంటకు 180 కి.మీ గరిష్ట వేగంతో దూసుకెళ్లేలా తీర్చిదిద్దిన ఈ రైలులో అధునాతన సదుపాయాలు ఉంటాయి. ఢిల్లీ-గాజియాబాద్-మేరఠ్ మధ్య రూ.30వేల కోట్లతో చేపట్టిన 'ప్రాంతీయ శ్రీఘ్ర రవాణా వ్యవస్థ' (రీజనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్) కారిడార్‌లో సాహిబాబాద్-దుహై డిపో మధ్య ముందుగా 17 కి.మీ. దూరానికి ఈ రైలు రాకపోకలు సాగిస్తుంది. నమోభారత్ రైళ్లలో అన్నీ ఏసీ పెట్టెలే ఉంటాయి. ప్రతి రైలులో 2ప్లస్2 తరహాలో సీట్లు ఉంటాయి.

## వారం - వర్జ్యం

తేది : 21-10-2023, శనివారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్ల పక్షం
సప్తమి రా.9.53, పూర్వాషాఢ రా.7.54,
వ.శే.ఉ.7.31, వ.రా.3.30-5.02,
దు.ఉ.6.02-6.46
శుభసమయం ఉ.7.50-8.20, చిత్త కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆకస్మిక ధనలాభం పొందుతారు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**వృషభం :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. టెండర్లలో పాల్గొంటారు.

**మిథునం :** కొత్త పనులకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తి చేస్తారు. రెన్యువల్స్ లాభిస్తాయి.

**కర్కాటకం :** గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు. కాంట్రాక్టులు లభిస్తాయి.

**సింహం :** సూర్యనమస్కారాలు చేయండి. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కన్య :** అనుకోని అతిథులను కలిసి కీలక సమాచారం అందుకొంటారు.

**తుల :** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు.

**వృశ్చికం :** ఆర్థిక లావాదేవీలు నిరుత్సాహపరుస్తాయి. శ్రమకు తగిన ఫలితం కష్టమే.

**ధనుస్సు :** పనులు నెమ్మదిగా సాగుతాయి. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మకరం :** నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**కుంభం :** పాత బాకీలు వసూలవుతాయి. జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం.

**మీనం :** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. సోదరుల నుండి ధన, వస్తులాభం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తొలి టెస్టింగ్ ప్రయోగం నేడే

≫ రాకెట్ క్రూ మాడ్యూల్ అనే పరికరాన్ని అంతరిక్షంలోకి మోసుకెళ్లనుంది. ఈ క్రూ మాడ్యూల్‌లో ఎటువంటి ఉపగ్రహాలు ఉండవు. భవిష్యత్‌లో వ్యోమగాములు కూర్చునేందుకు ఉండే ఏర్పాట్లు అమర్చి ఉన్నారు. దీన్ని రాకెట్ అంతరిక్షంలోని 16.9 కిలోమీటర్ల దూరంలో విడిచిపెట్టాల్సి ఉంది. అక్కడి నుంచి ఈ క్రూ మాడ్యూల్‌కు అమర్చిన శక్తివంతమైన కవర్లు, అడాప్టర్లు వంటివి పనిచేసి పారాచూట్ల సహాయంతో క్షేమంగా దిగే సౌకర్యాలు అమర్చారు. శ్రీహరికోటకు కనీసం 10 కిలోమీటర్ల దూరంలో ఈ క్రూ మాడ్యూల్ పారాచూట్ల సహాయంతో భద్రంగా దిగితే దాన్ని నావిగేషన్ సిస్టం ద్వారా గుర్తించి ఓడలపై వెళ్లి తిరిగి భూమార్గాన్ని పట్టిస్తారు. వ్యోమగాములు తప్పించుకునేందుకు ఈ ఎస్కేప్ సిస్టం వంటి పరిశోధనలు మరో రెండు జరగాల్సి ఉంది. వీటితో పాటు కనీసం 20 పరీక్షలను మానవసహిత అంతరిక్ష యాత్రకు ముందు చేపడతారు. ఇవన్నీ పూర్తయిన తర్వాత ముగ్గురు వ్యోమగాములతో కూడిన మన బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం మార్క్3 ద్వారా అసలు సిసలు అంతరిక్ష యాత్ర చేపడతారు. బహుశా 2025కు సాధ్యమవుతుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. అంతరిక్షంలో కనీసం 400 కిలోమీటర్ల దూరం మనుషులు అంతరిక్షయానం చేసే గగన్‌యాన్ అది. మూడురోజుల పాటు వ్యోమగాములు అంతరిక్షంలో ఉండి తిరిగి క్షేమంగా రావాల్సి ఉంది. ఇటువంటి ప్రయోగాలు ఇతర దేశాలు, స్పేస్ ఎక్స్ వంటి ప్రైవేటు సంస్థలు ఇప్పటికే నిర్వహించి ఉన్నాయి. అయితే మనం మొట్టమొదటి గగన్‌యాన్‌కు ఎంతో జాగ్రత్తలు తీసుకొని పరిశోధనలు, పరీక్షలు పలుమార్లు జరిపి సిద్ధమవుతున్నారు.

**అంతరిక్షంలో స్పేస్ స్టేషన్**

అమెరికా, రష్యా, చైనాల తర్వాత అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేసే దిశగా భారత్ మరో అడుగు ముందుకు వేస్తోంది. గగన్‌యాన్ ప్రాజెక్టు తర్వాత స్పేస్ స్టేషన్ ఏర్పాటు పూర్తి చేసి అనంతరం మానవుడిని నేరుగా జాబిల్లిపైకి పంపే ఘనతను సాధించాలని ఇస్రో శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఇటీవల ఉన్నత స్థాయిలో సమావేశం నిర్వహించారు. చంద్రయాన్-3, ఆదిత్య ఎల్1 విజయం తర్వాత అలుపెరగకుండా శాస్త్రవేత్తలు ప్రతిష్టాత్మక ప్రయోగాలు ఒకవైపు చేపడుతూనే మరోవైపు అంతరిక్షంలో మానవ సహిత యాత్రలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నారు. వీటన్నింటికీ తొలి అడుగుగా శనివారం చేపట్టే గగన్‌యాన్ టివి-డి1 ప్రయోగ విజయం మనకు అవసరమై ఉంది. ఇందుకు సంబంధించి శ్రీహరికోటలో ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. గురువారం సాయంత్రం ఆయన నేరుగా మిషన్ రెడినెస్ రివ్యూ సమావేశంలో పాల్గొన్నట్లు తెలిసింది. శుక్రవారం సాయంత్రం రాత్రి 7.30 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించారు. పన్నెండున్నర గంటల కౌంట్‌డౌన్ తర్వాత శనివారం ఉదయం 8 గంటలకు శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి గగన్‌యాన్ టెస్టింగ్ రాకెట్ అంతరిక్షంలోకి దూసుకెళ్లనుంది. పూర్తిగా ద్రవ ఇంధనంతో రూపొందించిన ఒకే ఒక్క దశ కలిగిన ఈ రాకెట్ చిన్నదే అయినప్పటికీ భవిష్యత్‌లో పెద్ద ప్రయోజనాల కోసం ప్రయోగిస్తున్న కారణంగా శాస్త్రవేత్తలు పూర్తి దృష్టి కేంద్రీకరించారు. ఈ ప్రయోగం కేవలం 9 నిమిషాలలోపే పూర్తయ్యేలా శాస్త్రవేత్తలు ప్రణాళికలు సిద్ధం చేశారు. అందులో అంతరిక్షయానం చేయడంతో పాటు పారాచూట్ల సాయంతో క్రూమాడ్యూల్ పరికరం సముద్రంలోకి చేరే సమయం కూడా ఉంది. ఇంత తక్కువ వ్యవధిలో ప్రయోగం జరపడం ఒక విశేషం కాగా, సాధారణ రాకెట్లలాగా దూరప్రాంతాల వారికి ఇది కనిపించే అవకాశం తక్కువ. ఈ కారణంగా ఎక్కువమంది ప్రసార మాధ్యమాల ద్వారా వీక్షించే అవకాశం ఇస్రో కల్పిస్తోంది.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:20/10/23

DAY - SINGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 229968
2nd Prize Rs.7000/- 10262
3rd Prize Rs.3500/-
27541 27737 31480 49254 76586
81943 87111 90926 91905 95764
4th Prize Rs.200/-
1587 3351 3749 5723 6230 7876 7893
8953 8983 9645
5th Prize Rs.100/-
1633 2211 2266 2615 3693 5088 5362
7156 7649 7955
6th Prize Rs.50/-
0015 1313 3063 4171 5567 7019 9434
0063 1341 3094 4244 5604 7069 9461
0186 1387 3120 4473 5743 7354 9503
0276 1401 3153 4498 5827 7503 9562
0378 1467 3218 4789 5843 7572 9675
0441 1805 3223 4798 6050 7578 9680
0584 1934 3333 4854 6139 7622 9691
0729 2127 3458 4935 6254 7902 9706
0743 2128 3945 4969 6281 8236 9892
0755 2153 3980 5086 6391 8313 9950
0757 2420 4061 5192 6473 8469
0809 2566 4099 5414 6629 8555
0999 2697 4102 5456 6654 8670
1045 2741 4115 5475 6916 9167
1242 2896 4142 5517 6998 9251

DAY - KUIL SERIES Dr No:209
1st Prize Rs.100000/- 475130
2nd Prize Rs.7000/- 73032
3rd Prize Rs.3500/-
11088 36870 43598 46728 48533
56001 59088 65355 70606 90206
4th Prize Rs.200/-
0184 2993 3157 3637 4006 4401 6909
8677 9335 9429
5th Prize Rs.100/-
0685 2625 3371 3714 4772 6123 6830
7578 9511 9582
6th Prize Rs.50/-
0048 1685 3965 5197 6765 7933 9104
0084 2176 3970 5246 7083 7981 9164
0168 2385 3998 5303 7124 8036 9205
0534 2619 4095 5607 7137 8066 9323
0547 2922 4157 5636 7170 8090 9408
0725 2953 4247 5736 7186 8246 9450
0799 2979 4268 5776 7209 8351 9495
0854 3219 4537 5803 7214 8364 9797
0888 3239 4550 5863 7264 8438 9808
0982 3305 4630 6166 7479 8528 9960
1025 3317 4728 6263 7548 8562
1134 3388 4848 6319 7574 8748
1182 3459 4850 6349 7639 8930
1376 3468 4902 6539 7841 8931
1473 3776 4963 6624 7920 8957

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:20/10/23

DAY - ROSA SERIES Dr No:209
1st Prize Rs.100000/- 741295
2nd Prize Rs.7000/- 70716
3rd Prize Rs.3500/-
08679 09388 13311 25901 32725
33253 47954 68496 78526 80417
4th Prize Rs.200/-
1729 3771 4188 4363 5103 5577 5787
7665 7916 9842
5th Prize Rs.100/-
0734 1058 1581 2634 5019 5584 6243
7576 8563 9840
6th Prize Rs.50/-
0021 1792 3966 4840 6218 7482 9409
0068 1839 4056 5038 6291 7555 9464
0163 1917 4163 5185 6541 7629 9601
0164 2435 4174 5239 6543 7766 9614
0217 2471 4331 5288 6598 7915 9716
0254 2569 4334 5424 6612 7923 9826
0349 2570 4374 5538 6617 7934 9860
0689 2602 4403 5561 6736 8272 9930
0846 2872 4504 5564 6757 8273 9938
1064 3018 4534 5703 6765 8419 9974
1219 3315 4604 5805 6823 8581
1226 3404 4610 5875 6924 8900
1371 3431 4685 5979 6951 8926
1402 3736 4814 6133 7289 9247
1447 3896 4818 6189 7318 9343

DAY - DEAR SERIES Dr No:209
1st Prize Rs.100000/- 118342
2nd Prize Rs.7000/- 72458
3rd Prize Rs.3500/-
03899 23299 32314 41831 56416
63577 72052 72077 83202 84244
4th Prize Rs.200/-
1983 3012 3469 3556 4929 6324 6595
8145 9069 9545
5th Prize Rs.100/-
0515 0907 3258 4526 5373 6363 7689
8240 9055 9197
6th Prize Rs.50/-
0034 1510 3333 4940 6120 7987 9220
0037 1712 3752 4959 6198 8077 9226
0068 1841 3965 4979 6234 8197 9245
0144 2069 3968 5069 6275 8245 9409
0158 2622 4010 5108 6737 8293 9450
0184 2636 4038 5109 6763 8670 9520
0537 2738 4040 5173 7180 8683 9524
0568 2765 4069 5382 7221 8741 9744
0598 2804 4128 5432 7226 8860 9752
0730 2905 4159 5556 7286 8957 9965
0757 3074 4243 5885 7338 8972
0876 3112 4449 5958 7654 8994
1177 3143 4574 5975 7696 9022
1289 3160 4649 5976 7729 9103
1381 3267 4739 6045 7862 9143

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:20/10/23

DAY - THANGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 191823
2nd Prize Rs.7000/- 15877
3rd Prize Rs.3500/-
14807 36452 43725 54483 55992
57386 69938 84715 92085 95375
4th Prize Rs.200/-
0007 0071 1868 1887 2207 4393 5356
6897 8412 9940
5th Prize Rs.100/-
3133 5284 5495 5801 5811 6150 6988
7901 8228 9268
6th Prize Rs.50/-
0134 2090 3051 4553 6245 7678 9190
0419 2226 3073 4556 6268 7773 9193
0507 2266 3327 4664 6405 7830 9303
0535 2550 3343 4732 6667 7940 9319
0708 2580 3478 4754 6868 8014 9348
0733 2609 3879 4939 7071 8070 9368
0769 2690 3902 4953 7109 8206 9411
0883 2718 4007 5120 7158 8446 9422
0959 2721 4053 5160 7162 8505 9474
1251 2776 4252 5172 7217 8601 9872
1264 2928 4266 5377 7225 8713
1313 3007 4340 5421 7280 8737
1620 3008 4385 5921 7367 8792
2042 3036 4427 5936 7452 8838
2044 3050 4531 6023 7562 9186

DAY - VAIRAM SERIES Dr No:68
1st Prize Rs.50000/- 719417
2nd Prize Rs.7000/- 88664
3rd Prize Rs.3500/-
18131 27843 32019 58357 67050
74214 82983 89037 92300 94735
4th Prize Rs.200/-
0532 1561 4556 5508 5949 6385 6528
6637 7364 7629
5th Prize Rs.100/-
2647 3448 4594 5248 5524 6009 6500
8076 9041 9521
6th Prize Rs.50/-
0114 1259 3001 4367 6183 7991 9358
0125 1277 3123 4462 6218 8216 9378
0149 1292 3142 4549 6544 8262 9387
0162 1363 3204 4705 6670 8268 9408
0250 1403 3279 4729 6693 8275 9508
0398 1448 3288 4818 6805 8377 9723
0539 1463 3447 4853 6811 8451 9784
0563 1467 3550 4954 6846 8683 9830
0652 1478 3653 5029 6887 8685 9832
0690 1489 3923 5115 6895 8699 9875
0737 1712 4038 5253 7178 9068
0866 2319 4091 5436 7275 9126
1158 2422 4124 5594 7304 9183
1189 2623 4126 6026 7493 9225
1202 2980 4170 6164 7842 9244

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:20/10/23

DAY - NALLANERAM SERIES Dr No:209
1st Prize Rs.50000/- 712323
2nd Prize Rs.7000/- 85561
3rd Prize Rs.3500/-
04409 07220 13378 18133 19222
49490 54616 65332 87496 97957
4th Prize Rs.200/-
0425 0560 1582 1977 4083 4334 4590
7411 7874 9482
5th Prize Rs.100/-
1261 2199 4494 5662 6333 7131 7669
8165 8293 9760
6th Prize Rs.50/-
0064 1667 2976 4631 5996 7688 9055
0076 1749 3005 4884 6021 7738 9102
0144 1773 3073 4942 6451 7916 9117
0386 1819 3117 5014 6483 8213 9119
0419 1928 3195 5037 6491 8215 9156
0692 2008 3281 5074 6598 8218 9319
0753 2032 3456 5084 6797 8245 9511
0822 2234 3572 5098 6802 8297 9572
0877 2259 3660 5111 6905 8328 9732
0996 2326 3730 5464 6913 8464 9820
1108 2569 3852 5587 7075 8718
1171 2607 3855 5657 7413 8801
1262 2739 4142 5795 7487 8822
1264 2865 4351 5891 7638 8904
1365 2922 4423 5982 7658 9004

DAY - MANI SERIES Dr No:68
1st Prize Rs.50000/- 281315
2nd Prize Rs.7000/- 28232
3rd Prize Rs.3500/-
00757 00909 14744 21151 22815
45915 58881 60343 75641 78406
4th Prize Rs.200/-
3238 4068 5688 6352 6521 7098 8068
8499 9390 9986
5th Prize Rs.100/-
2565 2693 2710 3007 3163 4911 6143
8036 9045 9852
6th Prize Rs.50/-
0199 1466 3753 4928 6633 8556 9056
0229 1536 3859 4955 6689 8586 9062
0290 1549 3908 5060 6919 8604 9073
0294 1570 3991 5560 6945 8688 9146
0666 1614 4133 5565 7086 8726 9273
0789 1879 4180 5622 7376 8739 9300
0871 2062 4416 5869 7434 8784 9359
0991 2598 4425 5885 7499 8794 9453
1154 2677 4578 5906 7649 8816 9490
1185 2747 4638 6145 7713 8838 9832
1244 2887 4670 6154 7870 8859
1245 2970 4677 6158 7874 8888
1349 3279 4772 6220 7943 8894
1402 3476 4895 6312 8479 8920
1455 3559 4920 6401 8537 8989

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:20/10/23

DAY - KUMARAN SERIES Dr No:209
1st Prize Rs.50000/- 423924
2nd Prize Rs.7000/- 72326
3rd Prize Rs.3500/-
02371 17584 58064 68449 77077
83077 83728 85238 88893 99004
4th Prize Rs.200/-
2333 2626 4279 4628 4858 5740 8120
8285 8476 9723
5th Prize Rs.100/-
1576 1778 4080 4836 6829 7052 7749
8955 9423 9676
6th Prize Rs.50/-
0021 1540 3033 5038 6961 7952 9167
0022 1633 3067 5046 6962 7989 9305
0159 1704 3145 5094 7282 8061 9381
0234 1740 3203 5477 7319 8355 9514
0285 2050 3353 5854 7398 8420 9530
0313 2134 3363 5954 7433 8687 9688
0522 2236 3453 6155 7527 8709 9689
0674 2403 3555 6400 7541 8725 9810
0956 2425 3983 6540 7557 8839 9885
0968 2443 4166 6607 7610 8845 9991
1071 2600 4407 6656 7735 8983
1168 2648 4419 6679 7747 9074
1432 2761 4501 6761 7771 9078
1451 2830 4701 6772 7817 9153
1529 2919 4834 6807 7878 9162

DAY - VISHNU SERIES Dr No:209
1st Prize Rs.50000/- 734194
2nd Prize Rs.7000/- 46507
3rd Prize Rs.3500/-
06955 49774 71030 73246 77740
79378 85867 89836 96709 96717
4th Prize Rs.200/-
1238 2031 2921 3962 4574 5520 7307
7573 9559 9751
5th Prize Rs.100/-
1817 2127 2172 2838 4187 4276 4990
6443 7365 8576
6th Prize Rs.50/-
0011 1844 3097 4667 6594 7610 9096
0013 1937 3234 4870 6636 7676 9107
0254 2318 3370 4877 6705 7689 9119
0499 2344 3380 4952 6845 7767 9234
0583 2457 3488 4991 6866 7799 9503
0731 2514 3763 5020 6898 7849 9568
0800 2718 3833 5346 7041 7971 9584
0863 2720 3939 5362 7131 8118 9667
1052 2776 3983 5564 7137 8119 9912
1305 2853 4086 5707 7353 8141 9990
1486 2917 4148 6145 7383 8208
1572 2973 4168 6267 7464 8289
1595 3001 4198 6296 7483 8600
1615 3075 4398 6378 7516 8896
1658 3096 4614 6592 7606 8924

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:20/10/23

SWARNALAXMI SERIES Dr No:209
1st Prize Rs.50000/- 546330
2nd Prize Rs.7000/- 79278
3rd Prize Rs.3500/-
13712 24342 35657 35782 46804
57906 68635 79600 81487 92236
4th Prize Rs.200/-
0923 1607 2015 2386 5381 5726 7210
8171 9514 9576
5th Prize Rs.100/-
0176 0209 1843 1859 2427 2573 3433
3533 5935 7955
6th Prize Rs.50/-
0088 1637 3132 4586 6836 8897 9428
0181 1644 3156 4779 7434 8951 9463
0208 1692 3517 4875 7463 8956 9494
0231 1921 3569 5045 7578 8988 9587
0310 2098 3604 5101 7585 8999 9595
0363 2149 3605 5441 7680 9001 9597
0502 2400 3637 5525 7689 9053 9615
0547 2444 3836 5549 7874 9087 9689
0562 2454 3930 5640 7896 9100 9855
0610 2540 4000 5689 7903 9134 9945
0671 2595 4029 5738 8238 9146
0683 2825 4068 5774 8306 9233
0853 2938 4237 6387 8323 9239
1083 2947 4377 6400 8769 9372
1390 3119 4585 6630 8812 9393

DAY - LION SERIES Dr No:68
1st Prize Rs.50000/- 745971
2nd Prize Rs.7000/- 67571
3rd Prize Rs.3500/-
12354 23101 34570 45234 56696
67227 78273 89343 89715 91767
4th Prize Rs.200/-
0153 1889 2452 3037 3263 4370 4782
6881 8500 8979
5th Prize Rs.100/-
0884 1145 1892 2687 3261 3427 5470
8156 8370 9476
6th Prize Rs.50/-
0138 1481 2537 3749 5722 7728 9346
0260 1508 2580 3825 6022 7746 9368
0273 1574 2662 3999 6417 7799 9374
0285 1732 2737 4060 6538 7887 9378
0316 1752 2756 4074 6773 7928 9598
0570 1783 2803 4232 6837 8062 9631
0755 1819 3022 4422 6871 8093 9759
0782 1879 3320 4671 6963 8441 9795
0831 1945 3330 4766 7003 8480 9898
0886 1991 3376 4836 7050 8571 9983
1045 2144 3539 4997 7141 8773
1133 2189 3682 5284 7408 8919
1204 2389 3702 5290 7442 9095
1265 2416 3730 5574 7504 9147
1277 2536 3735 5686 7646 9297



## భువనేశ్వరికి సంఘీభావం తెలిపిన పలువురు నేతలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,అక్టోబర్ 20, ప్రభాతవార్త :** నారా భువనేశ్వరికి పలువురు టిడిపి నేతలు, వివిధ వర్గాల ప్రజలు సంఘీభావం తెలిపారు. శ్రీకాకుళం, నెల్లిమర్ల, విజయనగరం, గోపాలపురం, చిత్తూరు,నగరితో పాటు ఇతర ప్రాంతాల నుండి వచ్చి భువనేశ్వరికి తమ మద్దతు తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టుతో ప్రభుత్వాన్ని ప్రజలు తప్పుబడుతున్నారని, అరెస్టు చేసి ఆరు వారాలవుతున్నా ఆధారాలు చూపించడం లేదన్న చర్చ ప్రజల్లో ఉందన్న విషయాన్ని భువనేశ్వరి దృష్టికి తీసుకొచ్చారు. భువనేశ్వరిని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే ఎస్‌సివి నాయుడు, పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షులు వైవీబీ రాజేంద్రప్రసాద్, వివిధ జిల్లాల నుండి సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం రాజమండ్రిలోని ఉమా మార్కండేయ స్వామి, దేవీచౌక్‌లోని బాల త్రిపుర సుందరి దేవిని భువనేశ్వరి దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మకాయల చిన్న రాజప్ప, రాష్ట్ర కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్‌పాల్గొన్నారు.

## సామాజిక చైతన్యాన్ని కలిగించేందుకే సైకిల్ ర్యాలీ
### - ఆర్‌పిఎఫ్ డిఎస్‌సి టి.మురళీకృష్ణ

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 20 ప్రభాతవార్త** ఈ నెల 21న జరగనున్న పోలీసు సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకోవడంతోపాటు, సమాజంలో నెలకొన్న అపరిశుభ్రత, బాలలపై చిత్రహింసలు వంటి రుగ్మతలను, రూపు మార్చేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా రైల్వే రక్షక దళం సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగిందని రైల్వే ఆర్‌పిఎఫ్ డిఎస్‌సి టి.మురళీకృష్ణ వెల్లడించారు. పది మంది సభ్యులు గల తమ సైకిల్ ర్యాలీ బృందానికి, ఈ నెల 17న సికింద్రాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వే జోనల్ ఆర్‌పిఎఫ్ శిక్షణ కేంద్రంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఐజి/ప్రిన్సిపాల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ ఆరోమా సింగ్ ఠాకూర్ సైకిల్ ర్యాలీని జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించగా, ర్యాలీ మాత్రం ఈ నెల 18 బుధవారం నుంచి శుక్రవారం ఉదయం వరకు నిరవధికంగా కొనసాగింది. ఈ సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్‌ప్రాంగణం, స్మారక జాతీయ పతాకం వద్ద ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో అదనపు డిఆర్‌ఎం సుధాకర్, రైల్వే ఎస్పీ చౌడేశ్వరి, సీనియర్ డిఎస్‌టిటిఇ వై.పి.సింగ్, ఎస్‌సిబిపి మిశ్రా, డిఎస్‌ఆర్‌పి షేక్ అబ్దుల్ అజీజ్, ఎస్‌ఎంఆర్ జార్జ డానియల్, జిఆర్‌పిఆర్‌పి నాగేష్‌బాబు, ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి పోలీసులు, సైకిల్ ర్యాలీలో పాల్గొన్న వారివారి కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ర్యాలీకి నాయకత్వం వహించిన డిఎస్‌సి మురళీ కృష్ణ మాట్లాడుతూ.. తొలిరోజు అయిన ఈ నెల 18న 176 కిలోమీటర్లు, రెండవ రోజు 19న, 110 కిలోమీటర్లు, మూడవ రోజు అయిన 20న శుక్రవారం 74 కిలోమీటర్లు వెరసి మొత్తం 360 కిలోమీటర్ల మేర సైకిల్ ర్యాలీని తమ బృందం విజయవంతంగా పూర్తి చేయడం ఆనందదాయకమన్నారు. సైకిల్ ర్యాలీ స్ఫూర్తి దాయకమని పేర్కొంటూ, రానున్న రోజుల్లో జరిగే ర్యాలీలో తాము సైతం పాల్గొంటామని రైల్వే ఎస్పీ చౌడేశ్వరి, సీనియర్ డిఎస్‌టిఇ సింగ్‌లు తెలిపారు. టి.మురళీకృష్ణ (డిఎస్‌సి) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సైకిల్ ర్యాలీలో, వెంకటేశ్వరరావు (డీజిల్ షెడ్ డిఎంఎం), పట్టణ ప్రముఖ ఆర్థోసర్జన్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, ఐపిఎఫ్‌లు బెనయ్య, రమేష్ గౌడ్, ఎస్‌ఐపిఎఫ్‌సాయికిరణ్, ఎఎస్‌ఐపిఎఫ్‌లు డీజిపి కుమార్, అబ్రహం, డిఎస్‌సి కార్యాలయం ఆఫీస్ సూపరింటెండెంట్ ముజరఫర్, ఫిజికల్ డైరెక్టర్ గోపిలను రైల్వే ఎస్పీ చౌడేశ్వరి, అదనపు డిఆర్‌ఎం సుధాకర్‌లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎ స్‌ఐపిఎఫ్‌లు ఆనందప్ప, జయప్రకాష్‌రెడ్డి, లక్ష్మి తిరుమల,రహీం, యోగా మాస్టర్ మునిస్వామి, అధిక సంఖ్యలో పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వైఎస్సార్సీ ముఠా దోపిడీ రూ.3.20 లక్షల కోట్లు
### ప్రభుత్వానికి పావలా వస్తే .. తాడేపల్లి ప్యాలెస్‌కు ముప్పావలా ఆదాయం - ప్రభుత్వ సొమ్ము జీతంగా తీసుకునే సిఐడి అధికారులు చంద్రబాబుపై ఎలా విమర్శలు చేస్తారు - టిడిపి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆరోపణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,అక్టోబర్ 20, ప్రభాతవార్త :** నాలుగున్నరేళ్లలో వైసిపీ రూ.3.20 లక్షల కోట్లు రూపాయలు దోచుకుందని ఆ సొమ్మంతా తాడేపల్లి ప్యాలెస్‌కు చేరిందని టిడిపి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆరోపించారు. జగన్ అవినీతిపై టిడిపి వచ్చాక విచారణ చేయిస్తామని, తప్పుడు కేసులు కాకుండా వాస్తవాలు వెలికి తీస్తామని స్పష్టం చేశారు. రాజమహేంద్రవరంలోని విద్యానగర్‌లో లోకేష్ క్యాంప్ కార్యాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ ప్రభుత్వానిది సంక్షేమం కాదు.. సంక్షోభం .కేంద్రం నుండి వివిధ ప్రాజెక్టులకు వచ్చిన లక్షా పదివేల కోట్లను పక్కదారి పట్టించారు. గ్రామ పంచాయతీలకు చెందిన రూ. 8,600 కోట్లు, నరేగాలో రూ.32వేల కోట్లు ఏమయ్యాయో తెలియడం లేదన్నారు. రూ.42వేల కోట్లతో రెండు విడతల్లో పూర్తవ్వాల్సిన జల్ జీవన్ మిషన్ ఆగిపోయిందని ఆరోగ్య సురక్ష కేంద్ర పథకం దాన్ని జగనన్న సురక్ష అంటూ రబ్బన్లు కట్ చేయిస్తున్నారని, లిక్కర్‌లో యేడాదికి రూ.6వేల కోట్లు దోచుకున్నారన్నారు. రూ.3వేలు చొప్పున పెన్షన్ ఇస్తానని వాగ్దానం చేసి ఆఖరి విడత కూడా పెంచలేదని, 60 లక్షల మంది పెన్షన్ లబ్ధిదారులు రూ.22వేల కోట్లు నష్టపోయారని, ఇసుకకు రసీదు ఇవ్వకుండా దొంగ వే బిల్లులు ఇస్తున్నారని, ఇసుకలో రూ.25వేలు కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. రూ.54వేల కోట్లు విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపడమే కాకుండా.. విద్యుత్ కొనాలన్న నెపంతో రూ.25వేల కోటు దోచుకున్నారని, బొగ్గు, విద్యుత్ కొనుగోలుకు అధికంగా డబ్బులు చెల్లిస్తున్నారని ప్రభుత్వానికి పావలా ఆదాయం వస్తే.. తాడేపల్లి ప్యాలెస్‌కు ముప్పావలా వెళ్తొందన్నారు. విశాఖ కేంద్రంగా భూకబ్జాలు విచ్చల విడిగా జరుగుతున్నాయని, భూ రికార్డులు తారుమారు చేస్తున్నారని వైసిపి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డే స్వయంగా చెప్పారని, పది లక్షలు విలువ చేసే భూమిని రూ.50లక్షలు పెట్టి కొని ఇళ్ల పట్టాలంటూ దోచుకున్నారని ప్రజల్ని తప్పుదారి పట్టించడం కోసమే చంద్రబాబును జైల్లో పెట్టించారన్నారు. ఏ కాంట్రాక్టర్‌ను, కదిలించినా పనులు చేయడం లేదని .. పులివెందుల బ్యాచ్‌కు మాత్రమే పనుల బిల్లులు చెల్లిస్తున్నారని విద్యుత్ లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని నీటిపారుదల రంగం కుదేలై పంటలు ఎండిపోతున్నాయని, రైతులకు 9గంటలు విద్యుత్ ఇవ్వాలని నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.





## వేదాల్లో అనంతమైన విజ్ఞానం
### ఆచార్య దేవనాథన్

**తిరుమల,అక్టోబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** మనపూర్వీకులు అందించిన వేదాల్లో అనంతమైన విజ్ఞానం దాగి వుందని బెంగుళూరులోని సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కెవి దేవనాథన్ తెలిపారు. వేలసంవత్సరాల క్రితమే సూర్యమండలం, భూమ్యాకర్షణ,గణితం, ఖగోళశాస్త్ర సంబంధిత విషయాలు వేదాల్లో తెలియజేశారని తెలిపారు. ఆదునిక వైద్యశాస్త్రానికి అందని ఎన్నో చికిత్సలను వేదాల్లో పొందు పరిచారని చెప్పారు. వర్షాలు, గ్రహణాల రాక, పశుపక్ష్యాదులకున్న శక్తులను వీటిలో తెలిపారని వివరించారు. శుక్రవారం ఉదయం తిరుమల నాదనీరాజన వేదికపై శ్రీనివాస వేదవిద్వత్ సదస్సులో భాగంగా ఆయన మాట్లాడుతూ అమృతత్వాన్ని, ఆనందాన్ని, ధైర్యాన్ని అందించే ఎన్నో విషయాలు వేదాల్లో ఉన్నాయని వివరించారు. ముందుగా చతుర్వేద పండితులు వేదపారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఉన్నద వేద అధ్యాయనసంస్థ ప్రాజెక్టు అధికారి డాక్టర్ ఆకెళ్ళవిభీషణశర్మ పాల్గొన్నారు.

## శేషాద్రివాసునికి రేపు స్వర్ణరథోత్సవం

**తిరుమల,అక్టోబర్ 20 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లో సప్తగిరుల్లో కొలువైన శ్రీనివాసుడి నవరాత్రిబ్రహ్మోత్సవాల్లో మరో ముఖ్యమైన ఘట్టం స్వర్ణరథోత్సవం. ఎంతో పవిత్రమైన, ప్రాధాన్యత ఉన్న తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదవరోజు ఉదయం బంగారుదేవుడి బంగారురథోత్సవం జరుగుతుంది. సాక్షాత్తు శ్రీనివాసుడే స్వయంగా తిరుమలలో జరిగే కార్యక్రమాలను గమనిస్తారని పురాణాల్లో పేర్కొనబడింది. ఉభయదేవేరులతో మలయప్పస్వామి బంగారు రథంపై అధిష్టింపజేస్తారు. ఆలయ మాఢవీధులలో భక్తులే గుర్రాలుగా ఈ స్వర్ణరథాన్ని లాగి భక్తిపారవశ్యులవుతారు. శ్రీవారికి ఆలయం వద్ద నుండిఆలయతిరుమాఢవీధుల్లో భక్తులు అడుగడుగునా నీరాజనాలు సమర్పిస్తారు. నాలుగు బంగారుగుర్రాలు పూన్చిన బంగారురథంపై ఏడుకొండలదేవుడు విహరించనున్నాడు.

## సమష్టిగా పని చేద్దాం: జగనన్నను మళ్లీ సిఎం చేద్దాం :ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 20 ప్రభాతవార్త** వైకాపా నాయకులు, శ్రేణులు,కార్యకర్తలు సమిష్టిగా పని చేసి మళ్ళీ జగనన్నను సిఎం చేసుకుందామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం రాత్రి పార్టీ



మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలి సమీక్షలో ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి

కార్యాలయంలో ఏర్పాటు చేసిన మళ్ళీ జగనన్నే సిఎం ఎందుకు కావాలనే పిలుపు మేరకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎంఎల్‌సి డాక్టర్‌సిపాయి సుబ్రమణ్యం హాజరయ్యారు.ఈ సభలో మధుసూధనరెడ్డి మాట్లాడుతూ 175 నియోజకవర్గాల్లో రాబోవు ఎన్నికల్లో వైకాపా విజయదుంధుభిమోగించనున్నట్లు తెలిపారు.మరో సారి జగనన్న ముఖ్యమంత్రి కావటం తథ్యమన్నారు. ఇంటింటా అభివృద్ధి కార్యక్రమాలు ప్రచారం జరగాలి: గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని రీతిలో వైకాపా సారధ్యంలో అభివృద్ధి పరుగులు తీస్తుంది. పరిశ్రమలను తీసుకురావటంలో ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేయటంలో తిరుగులేకుండా నిర్వహిస్తున్నారు. అంతేకాక జగనన్న పథకాల ద్వారా ప్రతి ఒక్కరికి ఖాతాల్లో సరాసరి జమచేస్తున్న ఘనత జగనన్నదే అన్నారు. మరి మనం చేస్తున్న మంచి ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మనం మంచి చేయటమే కాదు. చేసిన మంచిని ప్రచారం చేసుకోవాల్సి ఉందన్నారు.విస్తృతంగా ప్రచారం చేయటంలో గ్రామ మండల,నియోజకవర్గ స్థాయిలో కార్యకర్తలు, నాయకులు భాగస్వాములు కావాలని ఎంఎల్‌ఏ మధుసూధనరెడ్డి పిలుపు నిచ్చారు. ప్రభుత్వం ప్రకటించిన ఇంటింటికి పథకాలు, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలు తాము అలుపు లేకుండా నిర్వహించామన్నారు. జగనన్న కుల మతాలు,పార్టీలు చూడకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందిస్తున్నారన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు.గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు పచ్చ చొక్కాల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడేదన్నారు.కానీ మన ప్రభుత్వం పథకాలు ప్రతి ఇంటికి చేరుతుందన్నారు. ప్రజలకు వారి మీద నమ్మకం కొల్పోయి గద్దె దించారన్నారు.2014-19లో చంద్రబాబునాయుడు ఇచ్చిన 600 హామీలు నెరవేర్చలేదన్నారు.కానీ జగనన్న ఇచ్చిన హామీలు నూరు శాతం అమలు చేసారన్నారు.జగనన్న నవరత్నాల హామీలను ప్రజలకు వివరించాలని పిలుపు నిచ్చారు.షెడ్యూల్ ప్రకారం గ్రామ సచివాలయ స్థాయిలో వైయస్‌ఆర్‌సిపి జెండా ఎగురవేసి పల్లె నిద్ర చేపట్టాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమాల్లో వైకాపా నాయకులు, ప్రజా ప్రతినిధులు,గృహసారధులు, మండల కన్వీనర్లు అనుబంధ విభాగాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో తల్లీకుమార్తె మృతి


**శ్రీకాకుళం, అక్టోబర్ 20 ప్రభాతవార్త** విద్యుదాఘాతంతో తల్లీకుమార్తె మృతి చెందిన ఘటన శ్రీకాకుళం రూరల్ ఆదిత్యనగర్ కాలనీలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాలు మేరకు స్థానిక ఆదిత్య కాలనీ 5వ లైన్‌లో కేశవశెట్టి పార్వతి (45) తన కుమార్తె దీప్తి (18)తో కలిసి నివాసం ఉంటుంది. పార్వతి ఖాజీపేట సచివాలయం పరిధిలో ఔట్‌సోర్సింగ్‌లో పారిశుధ్య కార్మికురాలిగా పని చేస్తుంది. దీప్తి నగరంలోని ఓ నర్సింగ్ కళాశాలలో చదువుతుంది. అయితే గురువారం రాత్రి 9.45 గంటల సమయంలో దుర్గాదేవి దర్శనానికి వెళ్లిన వీరిద్దరూ ఇంటికి వచ్చారు. అదే సమయంలో ఇంటి పెరటిలో ఐరెన్ తీగలపై ఆరేసిన బట్టలు తీయడానికి వెళ్లిన పార్వతి విద్యుత్ షాక్‌కు గురై కొట్టుకుంటుంది. ఇది చూసిన దీప్తి వెళ్లి తల్లిని పట్టుకోగానే తాను కూడా విద్యుత్ షాక్‌కు గురైంది. వారి కేకలు విన్న స్థానికులు అక్కడికి చేరుకుని ఐరెన్ తీగలు తప్పించి 108 వాహనానికి సమాచారం అందించారు. వాళ్లు వచ్చి చూసేసరికి వారిద్దరూ మృతి చెందారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను రిమ్స్ మార్చురీలో ఉంచి ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారం అందించారు. అయితే లైన్‌మెన్‌లు కమలహాసన్, లక్ష్మీనారాయణ మృతురాలి ఇంటికి వెళ్లి పరిశీలించగా ఇళ్లంతా కరెంట్ వ్యాపించినట్లు గుర్తించారు.

## అలంపూర్ జోగుళాంబ అమ్మవారికి పట్టువస్త్రాలు
### సమర్పించిన కర్నూలు కలెక్టర్ డా.సృజన

**కర్నూలు, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** అలంపూర్ శ్రీ జోగుళాంబ అమ్మవారికి కర్నూలు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పట్టువస్త్రాలు సమర్పించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మూలా నక్షత్రంలో అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున కర్నూలు జిల్లా కలెక్టర్ పట్టు వస్త్రాలను సమర్పించారు.. ప్రతి ఏటా పట్టు వస్త్రాలు సమర్పించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కలెక్టర్ తల్లిదండ్రులు రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బలరామయ్య, సుగుణ, అత్త మామలు శంకర్ రెడ్డి, సుహాసిని, భర్త రవితేజ, కుమారుడు విహాన్, ఇతర బంధు మిత్రులతో కలిసి కలెక్టర్ పూజలు చేశారు. తొలుత శ్రీ జోగుళాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ చిన్ని కృష్ణ, దేవస్థానం కార్యనిర్వహణాధికారి పురేందర్ కుమార్, కర్నూలు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామాంజనేయులు కలెక్టర్ దంపతులు, కుటుంబ సభ్యులకు ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తొలుత శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామికి పూజలు, అభిషేకం చేశారు. అనంతరం శ్రీ జోగుళాంబ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.. అర్చకులు ఆశీర్వచనం అందచేసిన అనంతరం శ్రీ జోగుళాంబ బ్రహ్మేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో కలెక్టర్ దంపతులు పాల్గొన్నారు..

## అంతర్జాతీయ ప్రమాణాలతో ఎస్వీమ్యూజియం: అధికారి కృష్ణారెడ్డి

**తిరుమల,అక్టోబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దేశవిదేశాల్లోని భక్తులు దర్శించుకుని పరవశం చెందినంత మాదిరిగా తిరుమలలోని ఎస్వీమ్యూజియం సందర్శన కూడా



సంతృప్తికలిగించేలా తీర్చిదిద్దడం జరుగుతోందని ఎస్వీమ్యూజియం అధికారి కృష్ణారెడ్డి తెలిపారు. స్టేట్ ఆఫ్ ఆర్ట్‌టెక్నాలజీని వినియోగించి 3డి,7డి హంగులతో టిసిఎస్ 14, మ్యాప్ సిస్టమ్స్ 5 మొత్తం కలిపి 19 గ్యాలరీలతో ఎస్వీమ్యూజియం ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో తిరువీధులు,తిరుమల ఆలయ అనుభూతి, వాహనసేవలు, స్వామివారిసేవలు,సప్తగిరుల గ్యాలరీలు ఉన్నాయని, వీటిని బెంగుళూరుకు చెందిన మ్యాప్ సిస్టమ్స్ సంస్థ అభివృద్ధి చేస్తున్నారని వివరించారు. నవరాత్రిబ్రహ్మోత్సవాల్లో భాగంగా వివిధ విభాగాల అభివృద్ధిపై మీడియాకు వెల్లడించడంలో శుక్రవారం ఉదయం తిరుమల ఎస్వీమ్యూజియం ఆధునీకరణ, అభివృద్ధి గురించి కృష్ణారెడ్డి వెల్లడించారు. టిటిడి పిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి, ఏపిఆర్‌ఒ నీలిమ, మ్యూజియం క్యూరేటర్ శివకుమార్‌తో కలసి ఆయన మాట్లాడుతూ మ్యూజియం గ్రౌండ్ ఫ్లోర్‌లో శ్రీవేంకటేశ్వరుడు, రాతివిగ్రహాలు, కాంస్యవిగ్రహాలు, దారువిగ్రహాలు, అన్నమయ్యరాగిరేకులు, పూరాతన నాణేల గ్యాలరీలు ఉన్నాయన్నారు. మొదటిఫ్లోర్‌లో ఆలయ శిల్పకళావైభవం, భక్తాగ్రేసరులు, వారి సేవలు, యుద్ధపరికరాలు, సంగీత వాయిద్యాలు, పూజాసామాగ్రి గ్యాలరీలు అద్భుతంగా అబ్బురపరిచేలా ఉన్నాయన్నారు. రెండవఫ్లోర్‌లో విరాట్ పురుషుడు బ్రహ్మ,మహేశ్వరులు, రుగ్వేదం, గ్యాలరీలు ఉన్నాయి. మూడవఫ్లోర్‌లో బ్రహ్మాండ గ్యాలరీ కొలువై ఉంది. మ్యూజియం పైభాగంలో 17పెద్ద గోపురాలు ఉన్నాయన్నారు. తాళ్ళపాకఅన్నమయ్య, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ,పురందరదాస, రామానుజాచార్యులు, శంకరాచార్యులు, మద్వాచార్యులుతోబాటు రామాయణ,మహాభారతం,భగవద్గీత వంటి మహాగ్రంధాలకు సంబంధించిన ఆసక్తికరమైన అంశాలను ప్రదర్శించినట్లు చెప్పారు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకుంటున్న ఈ మ్యూజియం అభివృద్ధి పనులు ఈ ఏడాది డిసెంబర్‌నాటికి పూర్తవుతాయన్నారు.

# నవరాత్రి బ్రహ్మోత్సవాలు



## అలరించిన సాంస్కృతిక వైభవం

**తిరుమల,అక్టోబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల్లో అంగరంగవైభవంగా జరుగుతున్న శ్రీనివాసుడి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఆరవరోజు ఉదయం వివిధ రాష్ట్రాల కళాకారులు చేపట్టిన సాంస్కృతిక వైభవం భక్తులను కళ్ళకు కట్టిపడేసింది. టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 12కళాబృందాల్లో 305మంది కళాకారులు పాల్గొని సంగీత, నృత్య ప్రదర్శనలతో భక్తులను పరవశింపజేశారు. మహారాష్ట్ర థానే ప్రాంతానికి చెందిన సెల్వరాజ్ బృందం ప్రదర్శించిన గోందల్ నాట్యవిన్యాసం భక్తులను సంభ్రమాశ్చర్యంలో ముంచెత్తింది. 20 సంవత్సరాల లోపు యువతీయువకులు మెరుపు వేగంతో అనేక గతులలో నృత్యాన్ని ప్రదర్శించి ఔరా అనిపించారు. ఎస్వీసంగీత నృత్యకళాశాల విద్యార్థులు ప్రదర్శించిన శ్రీరామపట్టాభిషేకం కనువిందు చేసింది. తణుకుకు చెందిన ఎన్.రాధిక ఆధ్వర్యంలో నృత్యప్రదర్శన, తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన ఎన్.సరస్వతి బృందం డ్రమ్ముల నృత్యం, కర్నాటకకు చెందిన జ్యోతి ఎన్.హెగ్డే దాససంకీర్తన నృత్యం అలరించాయి. విశాఖపట్నంకు చెందిన డివిఎల్ శిరీష బృందం కోలాటం,రాజమండ్రికి చెందిన డి.గాయత్రి బృందం ప్రదర్శించిన గోపికాకృష్ణుల నృత్యప్రదర్శన, విశాఖకు చెందిన బి.సాయిరోజాకుమారి కోలాటం, విజయవాడకు చెందిన వై,వనజ బృందం కోలాటం, తిరుమల బాలాజీనగర్‌కు చెందిన కె.శ్రీనివాసులు బృందం కోలాటం ఆకట్టుకున్నాయి.

## పుష్పపల్లకిలో దేవేరులతో పురుషోత్తముడు

**తిరుమల,అక్టోబర్ 20 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం సప్తగిరుల్లో కన్నుల పండువగా జరుగుతున్న నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఆరవరోజు సాయంత్రం పుష్పప్రియుడు శ్రీవేంకటేశ్వరుడు శ్రీకృష్ణుడి అలంకారంలో ఉభయదేవేరులతో కలసి పుష్పపల్లకిపై ఊరేగాడు. తిరుమలగిరుల్లో పుష్పాలు అన్నీ శ్రీవారిపసేవకే. అందుకే ఇక్కడ ఆలయం లోనికి వెళ్ళేసమయంలో మహిళా భక్తులు ఎవరూ పుష్పాలు ధరించరు. శుక్రవారం సాయంత్రం మలయప్ప స్వామి శ్రీదేవి భూ దేవులతో కలిసి సువాసనలు వెదజల్లే పుష్ప



పల్లకిని వాహనంగా చేసుకుని భక్తులను ముగ్ధమనోహరుల్నిచేశాడు. వాహనమండపం నుండి సాయంత్రం 4గంటలకు బయలుదేరిన పుష్పపల్లకి ఆలయ నాలుగు మాడవీధుల్లో వివహరించి భక్తులకు దర్శనమిచ్చారు. దాతలు ఇచ్చిన సహకారంతో తమిళనాడుచెన్నై,బెంగుళూరు ప్రాంతాల నుండి వచ్చిన పలురకాల సువాసనల పుష్పాలతో పుష్పపల్లకిని అందంగా తయారుచేశారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## హనుమంతునిపై కోదండరాముడు అభయం



**తిరుమల,అక్టోబర్ 20 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించి భక్తకోటిని కటాక్షిస్తున్న ఏడుకొండలవాడు నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఆరవరోజు శుక్రవారం ఉదయం కోదండరాముని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చాడు. శ్రీరాముడికి హనుమంతుడు అత్యంత విశ్వాసపాత్రుడు. ప్రియదాసభక్తుడైన ఆంజనేయుడిపై కోదండరాముడుగా మలయప్ప ఊరేగి భక్తులకు దర్శనమిచ్చాడు. బ్రహ్మోత్సవాలలో ఉదయం నిత్య కైంకార్యలు పూర్తిచేసుకు న్న తరువాత మలయప్ప స్వామిని వాహనమండపం వద్దకు వేంచేపుచేశారు. ఇక్కడ వేదమంత్రోచ్చరణల నడుమ స్వామివారిని హనుమంతవాహనంపై అధిరోహింపజేశారు. కర్పూరహారతులిచ్చి ఉదయం 8గంటలకు వాహనం ఆలయ మాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. స్వామివారి వాహనముందు భక్తులు ఆదప మొక్కులవాడా....గోవిందా...వేంకటరమణ గోవిందా అంటూ నామస్మరణలతో తన్మయత్వం పొందారు. ఆంజనేయుడు కోదండరాముని మూపునవహించి తిరువీధులలో దర్శనమివ్వడం భక్తకోటికి ఆనందంకలిగించింది.ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు, ఢిల్లీ స్థానిక సలహామండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్‌ఒ నరసింహకిశోర్, సిఇ, డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

## గజవాహనంపై శ్రీనివాసుడు

**తిరుమల,అక్టోబర్ 20 ప్రభాతవార్తప్రతినిధి:** గజరాజరక్షకుడు గోవిందునికి తిరుమలలో జరుగుతున్న నవరాత్రిబ్రహ్మోత్సవాలలో ఆరవరోజు శుక్రవారం రాత్రి గజవాహనంపై గజేంద్రమోక్షకుడు భక్తులకు దర్శనమిచ్చాడు. ఆలయం నుండి మలయప్పస్వామిని వాహనమండపం వద్దకు వేంచేపుచేశారు. ఇక్కడ వేదమంత్రోచ్చరణల నడుమ స్వామివారిని గజవాహనంపై అధిరోహింపజేశారు.

కర్పూరహారతులిచ్చి రాత్రి వాహనం ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. గజవాహనంపై శ్రీనివాసప్రభువు భక్తులను కటాక్షించాడు.

## ఊంజల్‌సేవలో భక్తి గీతాల ఆలాపనకు దరఖాస్తులు



**తిరుమల,అక్టోబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుమల శ్రీవారి ఆలయం,తిరుపతి గోవిందరాజస్వామి ఆలయాల్లో నిర్వహించే ఊంజల్‌సేవలో భక్తిగీతాలు ఆలపించడానికి ఔత్సాహికులైన గాయనీగాయకులను ఎంపిక చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టిటిడి తెలిపింది. స్వామివారి సేవలో తరించాలనుకునే భక్తులకు అద్భుతమైన అవకాశం కల్పిస్తోంది. టిటిడి దాససాహిత్యప్రాజెక్టు ఈ దరఖాస్తులు ఆహ్వానిస్తుంది. టిటిడి అధికారిక వెబ్‌సైట్ యాప్స్.తిరుమల.ఓఆర్‌జి/డిఎస్‌పి/ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. ఆఫ్‌లైన్, ఇతర మాధ్యమాల ద్వారా పంపే దరఖాస్తులుఅంగీకరించబడవు. కళాకారులు అక్టోబర్ 21వతేదీ నుండి నవంబర్ 14వతేదీ లోపు ఆన్‌లైన్‌ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసుకున్న నవంబర్ 24వతేదీ నుండి 28 వరకు తిరుపతిలోని మహతి ఆడిటోరియం లో 9గంటల నుండి రాత్రి 10గంటల వరకు ఎంపిక పరీక్షలు నిర్వహిస్తారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
నెం: 10/టి.ఓ/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 17.10.2023
కార్యనిర్వాహక ఇంజనీరు, అమలాపురం డివిజను (ర.భ), డా.బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో స్లాబ్ కల్వర్ట్ పున: నిర్మాణం పనికి బిడ్లను కోరబడుచున్నవి. పని విలువ : రూ.22.20 లక్షలు. టెండర్లు స్వీకరణకు చివరి తేది: 03.11.2023, మ.3గం. వరకు. వివరాలు www.apeprocurement.gov.in. ఫోన్: 9440818052.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజన్, అమలాపురం.
DIPR.No. 11325/CL/Advt/1/1/2022-23 తేది: 20.10.2023


వార్త

రాజకీయాలను, నీతిని విడివిడిగా పరిగణించేవారు ఆ రెండింటిలో దేనినీ, ఎన్నటికీ అర్థం చేసుకోలేరు.
-రూసో

# ఆరాటమే కానీ పోరాటమేది?


మాదకద్రవ్యాల వ్యసనం వినాశానికి దారి తీస్తున్నదని దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని దశాబ్దాల కాలం నుండి పాలకులు పదేపదే చెబుతున్నా అంతకు రెట్టింపు స్థాయిలో విస్తరించిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఇటీవల కాలంలో ఈ వ్యసనం ఇరవైఏళ్ల లోపు పిల్లలపై తీవ్రప్రభావం చూపుతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ అవి కప్పిపుచ్చుకునేందుకు హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. ఇక్కడా, అక్కడా అనికాదు. ఇటు తెలంగాణలో, అటు ఆంధ్రప్రదేశ్‌లో కాకుండా దేశ వ్యాప్తంగా ఆమాటకొస్తే ప్రపంచస్థాయిలో మాదకద్రవ్యాల ముఠాలు ప్రమాదకరంగా విస్తరిస్తున్నాయి. విదేశాల నుండి భారత్‌లోకి భారీఎత్తున మాదకద్రవ్యాలు దిగుమతి అవుతున్నాయని వాటిని నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పాలకులు పదేపదే చెబుతున్నారు. ముంబయిలో మొన్న ఆ మధ్య వెయ్యి కోట్ల రూపాయల విలువైన మాదకద్రవ్యాలను అధికారులు పట్టుకున్నారు. కొందరు వ్యక్తులను అరెస్టుచేశారు. హైదరాబాద్‌లో ఏకంగా వందకోట్ల రూపాయలకుపైగా విలువ చేసే మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. నగరశివారులోని ఒక పారిశ్రామికప్రాంతంలో ఒక ల్యాబ్‌లో మాదకద్రవ్యాలను తయారు చేస్తున్న ముఠాను డైరెక్టరేట్ ఆఫ్‌రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్‌ఐ) పట్టుకున్నారు. ఒక ప్రయోగశాలను అద్దెకు తీసుకొని నిందితుడు మాదకద్రవ్యాలను తయారు చేసి సరఫరా చేస్తున్నట్లు బయటపడింది. వాస్తవంగా 2017లోనే ఈ మాదకద్రవ్యాల కేసులోనే పట్టుబడి జైలుకు వెళ్లిన నిందితుడు శిక్ష అనుభవించిన తర్వాత అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. మనదేశంలో పట్టుబడుతున్న ముఠాలకు విదేశాల్లోని బల్క్‌మాఫియాలతో సంబంధాలు ఉన్నట్లు అనేకసార్లు అధికారుల దర్యాప్తులో వెలుగుచూసింది. దేశవ్యాప్తంగానేకాదు ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాపారం విస్తరిస్తూనే ఉంది. అంతకంతకు పెరిగి సమాజాన్ని పట్టిపీడిస్తున్న మత్తుపదార్థాల వాడకం, వినియోగం ఆందోళన కలిగిస్తున్నది. మెక్సికో కేంద్రంగా రకరకాల మార్గాల్లో అన్ని దేశాల్లోకి ప్రవేశిస్తున్నది. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ లాంటి మాదకద్రవ్యాలు దాదాపు పది, పదిహేనువందల టన్నుల వరకు ప్రపంచవ్యాప్తంగా సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనాలను బట్టి తెలుస్తున్నది. గత పదేళ్లుగా ఎన్నోసార్లు కోట్లాది రూపాయల విలువైన మాదకద్రవ్యాలు పోలీసులకు పట్టుబడ్డాయి. ఇందులో కొందరి పెద్దల పేర్లు ప్రధానంగా సినీ ప్రముఖుల పేర్లు కూడా వెలుగుచూశాయి. ఇక మాదకద్రవ్యాల వ్యాపారంలో నైజీరియన్‌లు కీలకపాత్ర వహిస్తున్నట్లు పట్టుబడుతున్న కేసులే స్పష్టం చేస్తున్నాయి. జైలు శిక్ష అనుభవించి తిరిగి వచ్చిన వారు తిరిగి అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. చట్టాల్లో ఉన్న లోపాలను ఉపయోగించుకొని కేసుల నుంచి బయటపడుతున్నారు. అంతేకాదు అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. మరెన్నో కేసులు దర్యాప్తుల పేరుతో ఏళ్లతరబడి ఫైళ్లల్లో నిద్రపోతున్నాయి. మానవజాతిని ప్రధానంగా యువత భవిష్యత్‌ను అంధకారంలోకి నెడుతున్న ఈ రక్కసి విషయంలో నిర్లక్ష్యం వహించడం ఏమాత్రం సమంజసంకాదు. మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా లాంటి రాష్ట్రాలనుంచి కూడా పెద్దఎత్తున మాదకద్రవ్యాలు నగరానికి చేరుకుంటున్నాయి. ఇనుప స్తంభాల్లో గంజాయి నింపి బయటకు కన్పించకుండా నట్లు ,బోల్టులతో బిగించి ఆపైన వెల్డింగ్ చేసి ఒడిశానుంచి పాతబస్తీకి కోటి రూపాయలకుపైగా విలువైన 430కిలోల గంజాయిని రాచకొండ పోలీసులు తాజాగా గురువారం నాడు పట్టుకున్నారు. మొత్తం మీద ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ముఖ్యంగా ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న బాలబాలికలను ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి ఈ మత్తులోకి దించుతున్నారంటే ఎంతవరకు వచ్చిందో ఊహించుకోవచ్చు. ఈ మత్తుకు అలవాటుపడిన పిల్లలను మాన్పించేందుకు ఆ తల్లిదండ్రులు పడుతున్న వ్యయప్రయసలు అన్నీఇన్నీకావు. అలా మాన్పించే ప్రయత్నంలో వారు పిల్లలను డాక్టరు దగ్గరకు తీసుకుపోకుండా ఉండలేరు. ఆ విషయం కాస్త పోలీసుల కంటపడితే ఎలాంటి కేసులు ఎదుర్కోవల్సివస్తుందనే భయంతో ఎంతటి మానసిక వేదనకు గురవుతున్నారో మాటల్లో చెప్పలేం. ఇక గంజాయి సాగు గూర్చి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదేమో. ఉత్తరాంధ్ర జిల్లాల్లో అటవీ ప్రాంతంలో గంజాయిసాగు విస్తరించిపోతున్నది. ఎకరాల కొద్దీ గంజాయి సాగుచేసి ఒక వ్యూహం ప్రకారం రవాణా చేసి నగరాలకు చేరుస్తున్నారు. నిన్నగాక మొన్న తెలంగాణలో దాదాపు వెయ్యి కిలోలకుపైగా గంజాయి పట్టుబడింది. ఇలా ప్రతిరోజూ ఏదోఒకచోట తెలుగు రాష్ట్రాల్లో ఈ గంజాయి పట్టుబడుతూనే ఉంది. ముఖ్యంగా మొన్న కరోనా సమయంలో మాదకద్రవ్యాల వ్యాపారం ఊహ కందకుండా పెరిగిపోయింది. మాదకద్రవ్యాల మత్తు కారణంగా నేరాలు పెరిగిపోతున్నాయి. ప్రమాదాలు చోటు చేసుకోవడానికి కూడా ఇదొక కారణం. మానవజీవనంతో ఆటలాడుకుంటున్న ఈ మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలోచూపాల్సిన తరుణమిది. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా ఈ జాడ్యం యువతపై తీవ్ర ప్రభావం చూపి నేరప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉందనే విషయం కేంద్ర, రాష్ట్రాల పాలకులు ఎంత తొందరగా గ్రహిస్తే సమాజానికి అంత మేలు. అంతేకాదు వీటిని నిరోధించే విషయంలో బాధ్యతంతా పాలకులపై వదిలివేయకుండా స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజాస్వామ్యవాదులు కలిసికట్టుగా కృషి చేయాల్సిన తరుణమిది.

ఒక కంటితో నిద్రపోతూ మరో కంటితో శత్రువులను కనిపెట్టి ఉండే ఎలుగుబంటిలా రాజు శత్రువులపట్ల ఎప్పుడూ జాగ్రత్తగా ఉండాలి.



శ్రీకృష్ణదేవరాయలు

ఏ విషయాన్నయినా అంకెలతో సమర్థించవచ్చు అంటాడు చతురతగల రాజనీతిజ్ఞుడు.



థామస్ కార్లైల్

## ప్రజావాక్కు

### పెరుగుతున్న ఫిర్యాదులు

తెలంగాణ రాష్ట్రంలో అక్టోబరు 9వ తేదీ నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. అప్పటి నుంచి పోలీసు అధికారులందరూ తనిఖీల్లో నిమగ్నమయ్యారు. అక్రమంగా నగదు, బంగారం మొదలైన వాటి తరలింపును అడ్డుకునేందుకు రాత్రిపగలు అనే తేడా లేకుండా ప్రతిరోజూ మూడు లేదా నాలుగు షిఫ్టుల్లో డ్యూటీలో ఉండి తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటుచేసి విస్తృతంగా తనిఖీలుచేపడుతున్నారు. కానిస్టేబుల్ అధికారి స్థాయి నుంచి మొదలు ఎస్సై, సీఐ, డిసిపి మొదలైన అధికారులందరూ చెకింగ్ పనుల్లో ఉండడం వల్ల పోలీసు స్టేషన్‌లలోఅధికారులెవ్వరూ అందుబాటులో ఉండడంలేదు. అందువల్ల ఫిర్యాదుల కోసం స్టేషన్‌కి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కేవలం టైప్ రైటర్‌లు తప్ప మిగితా సిబ్బంది ఎవరూ ఉండకపోవడంతో పోలీసు స్టేషన్లన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. అందువల్ల బాధితుల ఫిర్యాదులను స్వీకరించి వాటిని నమోదుచేసివిచారణ జరిపే అధికారులే కరవయ్యారు. కావునతగినసిబ్బంది స్టేషన్‌లో ఉండేవిధంగాచర్యలు చేపట్టాలి.

-శ్రావన్ కూరపాటి, హైదరాబాద్

### పాతపెన్షన్ విధానానికే ఓటు

మెరుగైన పెన్షన్ విధానం కోసం సిపిఎస్ వద్దని ఒపిఎస్ అమలు చేయాలని దేశంలోనూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోరాటాన్నికొనసాగిస్తున్నారు. ఉద్యోగ విరమణ అనంతరం గౌరవప్రదమైన జీవితం కోసం పాతపెన్షన్ విధానంకావాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులుడిమాండ్ చేస్తుండగాఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం మాత్రం పాతపెన్షన్ విధానం అమలు చేయడం వీలుకాదని చెబుతోంది. ఎన్నికల ముందు సిపిఎస్ రద్దుచేస్తామని ఇచ్చిన హామీని పక్కనపెట్టారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఒపిఎస్ అమలు చేస్తామన్న పార్టీకే రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయసంఘాలు పిలుపునిస్తున్నాయి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### ఆరోగ్య స్కీమ్ అమలు చేయండి

ఎపి ఆదర్శ పాఠశాలల సిబ్బందికి ఆరోగ్యస్కీమ్ వర్తింపచేయాలి. అత్యవసర పరిస్థితుల్లో హెల్త్‌కార్డులు అవసరం ఏర్పడుతుంది. హెల్త్‌కార్డులజారీపైప్రీమియం చెల్లింపు ప్రక్రియ ప్రారంభించాలి. ప్రభుత్వ ఉద్యోగులందరికీ వర్తింప చేసే ఇతర స్కీములుగే ఆదర్శ పాఠశాలల సిబ్బందికి కూడా అన్ని స్కీములు వర్తింప చేయాలి.

-పి.రాజు, శ్రీకాకుళం జిల్లా

### ఆహార భద్రత తనిఖీ చేపట్టాలి

నిత్యవసర సరుకులు, వస్తు సామాగ్రిని జనం, ప్రతి ఒక్కరూ వారి అవసరాలకు తగ్గట్టు కొనగోలు చేస్తారు. అది సాధారణ రోజుల్లో కంటే పండుగలు, పర్వదినాల్లో ఎక్కువగా కొంటారు. వాటికోసం చిన్నకిరాణా దుకాణాలు, పెద్ద సూపర్ మార్కెట్లలోకి వెళ్తారు. అయితే దసరా సమీపిస్తున్న వేళ వీటి వినియోగం పెరుగుతుంది. అది దృష్టిలో ఉంచుకొని వాటి వినియోగ తేదీ చూసుకోవాలి. ఎందుకంటే కొన్ని కిరాణాలు, సూపర్ మార్కెట్లలో కాలం చెల్లిన వస్తువు, సామాగ్రి అమ్మే అవకాశం ఉంటుంది. అదేవిధంగారాష్ట్రం జిహెచ్ఎంసిలో ఆహార భద్రత అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టాలి. వినియోగదారుల నాణ్యతగల వస్తు సామాగ్రి అందేలా చూడాలి.

-తలారి గణేష్, యదాద్రి జిల్లా

### అయోమయంలో గ్రూప్-1 అభ్యర్థులు

ఒకవైపు టీయస్‌పియస్సి నిర్వాకంమరోవైపు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గ్రూప్-1 అభ్యర్థులు అయోమయంలో పడ్డారు. గత యేడాది అక్టోబర్ 16న, జూన్ నెల 11న నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షలు వరుసగా రద్దు కావడంతో భవిష్యత్తు ప్రణాళిక తెలియక గ్రూప్ 1 అభ్యర్థులు గందరగోళానికి గురవుతున్నారు. రెండవసారి నిర్వహించిన పరీక్షని సైతం హైకోర్టు రద్దుచేసి నెలరోజులైనప్పటికీ బోర్డుఇప్పటివరకు ఎలాంటి అప్పీలుకి వెళ్లలేకపోయింది. నిబంధనల ప్రకారం హైకోర్టు తీర్పు నచ్చకపోతే బోర్డు సుప్రీంకోర్టులో అప్పీల్ చేయాలి లేదా కోర్టు తీర్పు శిరసావహించాల్సి ఉంటుంది. బోర్డు నిర్వాకానికి తోడుగా ప్రభుత్వ నిర్లక్ష్యం కూడా అభ్యర్థుల పాలిట శాపంగా మారింది. తాజాగా రాష్ట్రంలో ప్రవళిక ఆత్మహత్య ఘటన నిరుద్యోగ వర్గాల్లో ఆవేదనతోపాటు ఆందోళన సృష్టించింది. పైగా ప్రవళిక మృతిని ప్రభుత్వం పక్కదారి పట్టించే ప్రయత్నం చేయడం శోచనీయం. ఇప్పటికైనా బోర్డు ప్రక్షాళన లేదా రద్దుపై ప్రభుత్వం ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### ఎన్నికల్లో కొత్త నిబంధనలు తేవాలి

రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో మద్యం, డబ్బు, పంపిణీ జరగకుండా ఎలక్షన్ కమిషన్ కఠిన చర్యలు తీసుకోవాలి. ఎలక్షన్‌కోడ్ అమలులో ఉన్నన్నిరోజులు మద్యం, అమ్మకాలు జరగకుండా రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాలు బంద్ చేయాలి. గతంలో ఎన్నికల సమయంలో నకిలీమద్యం తాగి అనేకమంది పేదప్రజలు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే మద్యం, డబ్బు, పంపిణీ జరగకుండాకొత్త నిబంధనలు అమలులోకి తేవాలి.

-రంగు శశిగౌడ్, సిద్ధిపేట జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వినండి భక్తుల గోడు.. కనండి దేవుళ్ల బాధ

దామెర్ల సాయిబాబ

భారతీయ సంస్కృతికి మారుపేరుగా భక్తివిశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదరణ పొంది ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాలు నేడు దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీవున్నా అల్లుడినోట్లో శని అన్నట్లు వేలాది కోట్ల రూపాయల ఆస్తిపాస్తులున్నా నిత్యపూజలకు కూడా నోచుకోలేక, కనీసం దీపం పెట్టే దిక్కులేక కళావిహీనంగా ఎన్నో దేవాలయాలు మిగిలిపోతున్నాయి. దీనావస్థకు చేరుకుంటున్నాయి. రాజకీయాల అవసరాల కోసం దేవుడిని, దేవాలయాలను, దైవభక్తిని దుర్వినియోగం చేసే దుష్టసంప్రదాయం ఆరంభమైనప్పటి నుంచి దేవాలయ వ్యవస్థ పతనం ప్రారంభమైందనే చెప్పొచ్చు. పవిత్రమైన హిందూదేవాలయ వ్యవస్థలో రాజకీయ జోక్యం పెరిగిపోతున్నకొద్దీ దేవుళ్లకు, భక్తులకు కష్టాలు పెరిగిపోతున్నాయి. ఎన్నోసార్లు ఈవిషయంలో హిందూ ధర్మాచార్యుల సభ ఆందోళన వ్యక్తం చేసింది. దేవాలయాలకు వచ్చే ఆదాయం దైవప్రచారానికి, ధార్మిక కార్యక్రమాలకు మాత్రమే ఉపయోగించాలని పలువురు పీఠాధిపతులు, మఠాధిపతులు ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారు. దేవాలయ ఆస్తులను కాపాడేందుకు ఒక ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందని కూడా గతంలో పెద్దలు పిలుపునిచ్చారు. కానీ ఎవరు ఎంత అరిచి గీపెట్టినా, ఎన్ని హెచ్చరికలు చేసినా దేవాలయాల ఆస్తుల ఆక్రమణలు, దుర్వినియోగాన్ని నివారించలేకపోతున్నాయి. మరొక పక్క విఐపి సంస్కృతి పెరిగిపోతుండడంతో భక్తులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. 'ఒర్లి ఒర్లి వారుపోతారు వండుక తిని మనంపోదాం అన్నట్లుగా ఉంది పరిస్థితి. గతంలో ఎన్నో విదేశీ దాడులను ఎదుర్కొని, మరెన్నో ఆటుపోట్లను తట్టుకున్న దేవుళ్లు ఇప్పుడు స్వజనుల దోపిడీలను, దుర్మార్గాలను నివారించలేకపోతున్నారేమోననిపిస్తున్నది. రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ముప్పైఆరువేలకుపైగా దేవాలయాలు ఉంటే అందులో పది శాతం దేవుళ్లు కూడా నిత్య పూజలు అందుకోలేకపోతున్నారని చెప్పొచ్చు. ఆస్తులు స్వాహా చేయడంతోపాటు వందలాది సంవత్సరాల చరిత్ర కలిగిన అపూర్వ శిల్పకళాఖండాలు ఉన్నదేవాలయ ప్రాంగణాల్లోని విగ్రహాలను పెకిలించుకుపోతున్నారు. గుప్తనిధుల కోసం మరొక పక్క తవ్వకాలు జరిగిపోతున్నాయి. ఈ ముఠాలు అప్పుడప్పుడు పోలీసులకు పట్టుబడుతున్నా అంతంత మాత్రంగానే చర్యలు తీసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా దేవుళ్లను, దేవుళ్ల ఆస్తులను పరిరక్షించాల్సిన అధికారగణం అంతగా పట్టించుకోకపోవడం బాధాకరం. ఇప్పటికీ దేవాలయాల భూములెన్ని? ఎవరి ఆధీనంలో ఉన్నాయి? వాటిపై రావాల్సిన ఆదాయం ఎంత? ఎంత వస్తున్నది? తదితరవివరాలు దేవాదాయశాఖ వద్ద స్పష్టంగా లేవని చెప్పొచ్చు. తెలిసినా బయట పెట్టరు. తెప్పిస్తున్నాం, పరిశీలిస్తున్నాం, తయారు చేస్తున్నామంటూ నెలలు కాదు సంవత్సరాల కొద్దీ కాలం గడుపుతున్నారు. గతంలో ఈ భూముల రికార్డులు ఎంతో పకడ్బందీగా నిర్వహించేవారు. వాటిపై వస్తున్న ఆదాయమెంత? ఎంత ఖర్చుపెడుతున్నారు? తదితర వివరాలు రికార్డు చేయడమే కాక జమాబందీ రూపంలో తనిఖీలు చేసేవారు. ఇప్పుడు రికార్డులు రాస్తున్నారేమోకానీ అవి ఏమేరకు వాస్తవమనేది ప్రశ్నార్థకమే. వందలాది ఎకరాల భూములున్న దేవాలయాల్లోని దేవుళ్లకు నిత్యపూజలు జరగడం లేదంటే ఏమనుకోవాలి? అంతేకాదు పట్టణాలు, నగరాల్లో లక్షలాది విలువ కలిగిన ఆస్తులు ఉన్న దేవుళ్లకు వస్తున్న ఆదాయాన్ని పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగుచూస్తాయి. ఎకరాకు బస్తా, రెండు బస్తాలు కౌలు ఇచ్చే సంప్రదాయం, అలాగే నగరాల్లోని భవనాలకు వందల్లోనే కిరాయిలు చెల్లిస్తున్న సంప్రదాయం నేటికీ కొనసాగుతున్నదంటే పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. వాస్తవంగా గత దశాబ్దంగా భూముల విలువలు విపరీతంగా పెరిగిపోయాయి. వాటి ఆదాయం కూడా అంతకు రెట్టింపులో ఉంది. వాస్తవంగా భూముల రికార్డులకు సంబంధించి నిజాం కాలంలోనే ఒక నిర్దిష్టపద్ధతిలో నమోదు చేసేవారు. తెలంగాణాకు సంబంధించి హైదరాబాద్ రెగ్యులేషన్ కింద 1349 ఫస్లీ నుంచి తెలంగాణలోని మొత్తం దేవాలయాల భూముల రికార్డులు, వాటిపై వస్తున్న ఆదాయం తదితర వివరాలన్నీ నమోదు చేసేవారు. ఆదాయం, ఖర్చులకు సంబంధించి

ఒక్క మాట

కూడా ఆర్డీఓ స్థాయి అధికారితో జమాబందీ పేరుతో పరిశీలించేవారు. ఏమాత్రం దేవుని సొమ్ము భోంచేసినట్లు తేలినా శిక్షలు తీవ్రంగా ఉండేవి. అప్పుడు అటు ఆంధ్రప్రదేశ్‌లో మద్రాస్ యాక్ట్ అమలులో ఉండేది. ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం పాత చట్టాన్నే అమలుచేశారు. 1966లో పి.వి నరసింహారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 17/66చట్టం ద్వారా తెలంగాణ, ఆంధ్ర దేవాదాయ శాఖలను కలిపివేశారు. మొత్తం ఆ దేవాలయాల భూములకు సంబంధించి ఆనాటి ప్రభుత్వం వద్ద స్పష్టమైన రికార్డులు ఉండేవి. కానీ రానురాను భూములు అన్యాక్రాంతంకావడం, ఆక్రమణలు పెరిగిపోవడం, దీనికితోడు సంక్షేమం పేరుతో వివిధ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇష్టానుసారంగా దేవుళ్ల భూములను కేటాయించడంతో పరిస్థితి అదుపుతప్పింది. ఇకపోతే భక్తులు సమర్పించుకునే కోట్లాది రూపాయల కానుకలు కొన్నిచోట్ల పక్కదారి పడుతున్నాయి. దేవుళ్ల హుండీలకు కూడా కన్నం పెడుతున్నారు. ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న తిరుమల తిరుపతి వెంకన్న కూడా ఈ అవినీతిపరుల నుంచి తప్పించుకోలేకపోతున్నారు. పేరుకే అది స్వతంత్ర సంస్థ. వాస్తవంగా అధికారంలో ఉన్న నాయకులు ఏది ఆదేశిస్తే అది జరగాల్సిందే. అధికారులతో, రాజకీయ నేతలతో ఇలాంటి ప్రమాదం ఉంటుందని దేవుళ్లను, దేవుళ్ల ఆస్తులను కాపాడేందుకు అలాగే భక్తులు సమర్పించుకునే ప్రతిపైసా సద్వినియోగం చేసేందుకు ఎంతో ముందుచూపుతో పెద్దలు ధర్మకర్తల వ్యవస్థను ఏనాడో ఏర్పాటు చేశారు. ఎలాంటి జీతభత్యాలు, లాభాపేక్ష లేకుండా దేవుని సేవలో తరించిపోవాలని ఆశయాలు ఉన్నవారిని, భూవిరాళం సమర్పించుకున్నవారిని ధర్మకర్తలుగా నియమించేవారు. వారెంతో నీతినియమాలతో, నియమ నిష్ఠలతో, భక్తి విశ్వాసాలతో, సత్ప్రవర్తనతో ప్రజలకు ఎంతో ఆదర్శంగా, అనుకరణీయంగా ఉండేవారు. కానీ పంచాయతీరాజ్ వ్యవస్థ వచ్చిన తర్వాత గ్రామ రాజకీయాలు చోటుచేసుకోవడంతో ఆ ప్రభావం దేవాదాయ వ్యవస్థపైకూడా పడింది. ధర్మకర్తల మండళ్లు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిపోయాయి. వ్యక్తిగత గుణాలు, దైవ చింతన వంటి ఉత్తమ గుణాలను పరిగణ నలోకి తీసుకోకుండా తమ అనుయాయులను, పార్టీ కార్యకర్తలను, ఎన్నికల్లో నిలబడి ప్రజలచే తిరస్కరించబడినవారిని ధర్మకర్తల మండలిలో నింపడమే పనిగా నిర్ణయాలు తీసుకోవడం ప్రారంభించినప్పటి నుండిఆలయ వ్యవస్థ భ్రష్టుపట్టిందని చెప్పకతప్పదు. పేర్లురాసి ఇబ్బంది పెట్టడం ఎందుకుకానీ క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నవారిని, జైలుకు పోయివచ్చినవారిని ధర్మకర్తల మండలిలో నియమిస్తున్నారంటే అర్థంచేసుకోవచ్చు. ఉత్తరాంధ్రలో ప్రసిద్ధిగాంచిన సింహాచలఅప్పన్న దేవాలయానికి చెందిన వేలాది ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి. భద్రాచలం రామయ్యకు కూడా ఈ బాధలు తప్పలేదు. వందలాది ఎకరాలున్నా, వాటిద్వారా వస్తున్న ఆదాయం మాత్రం అంతంత మాత్రమే. ఇక్కడా అక్కడా అనికాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూవేలాది ఎకరాల దేవుళ్ల భూములు అన్యాక్రాంతమయ్యాయి. తెలంగాణలో 87వేల230 ఎకరాల దేవాలయ ఆస్తులుంటే 13వేల ఎకరాలకు పైగా అన్యాక్రాంతమైనట్లు రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఈ భూములను స్వాధీనం చేసుకోవాలని ట్రిబ్యునళ్ల తీర్పు ఇచ్చినాఅమలుకు నోచుకోవడం లేదు. ఈ ఆక్రమణలకు అడ్డుకట్టవేసి దేవాలయాలకు ఆ భూములు అప్పగించి, విఐపిలపై చూపే శ్రద్ధలో పదోవంతు సాధారణ భక్తు లపై చూపితే అటుదేవుళ్లకు ఇటు భక్తులకు ఎంతో సేవ చేసినవార వుతారు. అంతేకాదు ధర్మకర్తలను నియమించేటప్పుడు వ్యక్తిగత ప్రవర్తన, సేవ ధర్మనిరతిని పరిగణనలోకి తీసుకోవాలి. దేవాలయాల ఆస్తులను పరిరక్షించే ఉద్యోగంలో భాగస్వాములవుదామనుకున్న విశ్వాసం ఉన్నవారిని ధర్మకర్తలుగా నియమిస్తే కొంతవరకైనా ఆస్తులకు రక్షణ ఏర్పడుతుంది. భక్తులకూ విశ్వాసం పెరుగుతుంది. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ నిర్వాకం చూసి తాము భక్తితో సమర్పించుకుంటున్న కానుకలు సద్వినియోగం కావడంలేదని ప్రజలు విశ్వసిస్తే పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో పాలకపెద్దలు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలి. ●

# పెద్ద పార్టీలకు చోటులేని చిన్న రాష్ట్రం

డాక్టర్ తిరునవారి శేషు

సెవెన్ సిస్టర్స్ ఆఫ్ ఈస్టర్న్ ఇండియాలో భారతీయ జనతాపార్టీ అధికారంలోలేని ఏకైక రాష్ట్రం మిజోరం. కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న మిజో నేషనల్‌ఫ్రంట్ మాత్రం ఎన్డీయే భాగస్వామ్య పక్షంగానే కొనసాగుతుంది. 11లక్షల జనాభాతో ఎనిమిది లక్షల ఓటర్లు ఉన్న మిజోరం శాసన సభకు నవంబర్ 7న ఎన్నికలు జరగబోతున్నాయి. 94.4 శాతం షెడ్యూల్డ్ తెగలు ఉన్న ఈరాష్ట్రంలో 90 శాతానికి మించి అక్షరాస్యత ఉంటుంది. క్రిస్టియన్ ఓట్లే పార్టీల గెలుపు ఓటమిలో కీలకంగా ఉంటాయి. అలాగే మయన్మార్ శరణార్థుల సమస్య మాదకద్రవ్యాల సరఫరా మణిపూర్ అల్లర్లు ఎన్నికలలో ప్రధాన అంశాలుగా నిలవబోతున్నాయి. 40శాసనసభ స్థానాలు ఉన్న మిజోరం రాష్ట్ర శాసనసభకు జరిగే ఎన్నికలలో అధికార మిజో నేషనల్ ఫ్రంట్ ప్రతిపక్ష జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్‌కాంగ్రెస్, బిజెపిలు పోటీపడుతున్నాయి. కానీ ప్రధాన పోటీమాత్రం స్థానిక పార్టీలైన మిజోనేషనల్ ఫ్రంట్ జెడిపిఎమ్ మధ్యనే ఉండబోతుంది. జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు చిన్న రాష్ట్రమైన మిజోరంలో నామమాత్రంగానే మిగిలే అవకాశాలు కనిపిస్తున్నాయి. పాలక ఎంఎన్ఎఫ్, ఎన్డీయే భాగస్వామ్య పక్షమైనప్పటికీ నాలుగు పార్టీలు విడివిడిగా అన్ని స్థానాలకు పోటీ చేస్తుండడం విశేషం. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత 1989 నుండి ప్రతి రెండు పర్యాయాలకు ఒకసారి మిజోరంలో ప్రభుత్వం మారిపోతుంది. మిజోరంతోపాటు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లాంటి మరొక నాలుగు రాష్ట్రా లకు ఎన్నికలు జరగబోతున్న జాతీయ పార్టీలైన కాంగ్రెస్‌కి బిజెపికి మిజోరంపై పెద్దగా ఆశలు లేవు. జోరామ్ తంగా నాయకత్వంలోని మిజో నేషనల్ ఫ్రంట్ 1998లో మొదటిసారి మిజోరంలో అధికారంలోకివచ్చినతర్వాత బలమైన పార్టీగా ఎదగటమేకాదు. ఇప్పటికే మూడు పర్యాయాలు అధికారాన్ని చేజిక్కించుకొని నాలుగోసారి కూడా అధికారంలోకి రావడానికి ప్రయత్నాలు చేస్తుంది. 2018 శాసనసభ ఎన్నికలలో 38 శాతం ఓట్లతో 26శాసనసభ స్థానాలలో గెలిచి అధికారంలోకి వచ్చిన మిజో నేషనల్ ఫ్రంట్ మరొకసారి అధికారాన్ని చేజిక్కించుకునే సూచనలే కనిపిస్తున్నాయి. మిజోరం శాసనసభ ఎన్నికలలో జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిల ప్రభావం నామమాత్రంగానే కనపడుతుంది. కాంగ్రెస్ నాయకుడైన లాల్ తన్హావాల మిజోరంకి 22సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వ్యవహరించినా 2018శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ 5 శాసన సభస్థానాలలో గెలిచిఘోరమైన ఓటమిపాలైన దరిమిలారాబోయే శాసనసభ ఎన్నికలలో కూడా పుంజుకునే అవకాశం కనిపించడం లేదు. ఇటీవల రాష్ట్రంలో పర్యటించిన రాహుల్‌గాంధీ పర్యటనకి మంచి స్పందన వచ్చినా అది ఎంతవరకు కాంగ్రెస్ గెలుపుకి సహకరిస్తుందనేది సందేహమే. ఇక మిజోరంలో బిజెపి ఒకే శాసనసభ స్థానాన్ని కలిగి ఉంది. మణిపూర్ అల్లర్ల నేపథ్యంలో బిజెపి ఈసారి కూడా మిజోరంలో పెద్దగాప్రభావం చూపించలేకపోవచ్చు. కానీ స్థానిక పార్టీలైన ఎంఎన్ఎఫ్, జెడిపిఎం ఎవరు గెలిచినా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలుగానే కొనసాగే అవకాశం ఉండటం కొంతమేరకు బిజెపికి రాజకీయంగా కలిసి వచ్చే అంశమే. మిజోరం శాసనసభ ఎన్నికలలో స్థానిక పార్టీలైన పాలక ఎంఎన్ఎఫ్ ప్రతిపక్ష జెడిపిఎమ్‌ల మధ్యనే ప్రధాన పోటీ జరగబోతుంది. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిలు శాసన సభ ఎన్నికలలో నామమాత్రంగా మిగలబోతున్నాయి. ●

# ఆనాడే అమర పోలీసులకు నివాళులు



రావులపాటి సీతారాంరావు

పంతొమ్మిది వందల యాభై తొమ్మిది సంవత్సరం అక్టోబరు 21 నాడు అక్సాయ్‌చిన్ దగ్గర (లడక్ ప్రాంతం) చైనీయుల కాల్పులకు బలైన పదిమంది సిఆర్‌పియఫ్ కానిస్టేబుళ్ల స్మృతి చిహ్నంగా అమర పోలీసుల సంస్మరణ దినోత్సవాన్ని పాటిస్తున్నాం. ప్రతి రాష్ట్రంలో, కేంద్ర పాలిత ప్రాంతాలలో అక్టోబరు 21 పోలీసుల త్యాగాలకు నివాళులర్పించే దినంగా అప్పటి నుంచి గుర్తింపబడుతున్నది. కేవలం ఆనవాయితీ కార్యక్రమంగా కాకుండా నిజమైన నివాళులు ప్రజలందరూ అర్పించాలని పోలీసులు కోరుకోవడంలో తప్పులేదు. అయితే ప్రజలు పోలీసుల సేవలను అరకొరగా లెక్కిస్తూ వారి త్యాగాలను సరైన రీతిలో గుర్తించకపోవడం దురదృష్టకరం. పోలీసులు విధినిర్వహణలో తాము ఒక కార్యక్రమంగా ఈ సంస్మరణ దినాన్ని పాటిస్తున్నారు గాని ప్రజలను భాగస్వాములుగా చేయలేకపోతున్నారు. దానికి కారణాలున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా పోలీసులు మనలోంచి వచ్చిన వారేగా మరి మన పోలీసులుగా మనసా వాచా ఎందుకు సొంతం చేసుకోలేకపోతున్నాం? ఈ విషయాన్ని ఆలోచించినప్పుడల్లా అటు రాజకీయనాయకులూ, ఇటు ప్రజలూ నిత్యం కారణంగానో, అకారణంగానో విమర్శించడం స్వతంత్ర భారతదేశంలోని పోలీసుల నైతికతను దెబ్బతీసింది. వల్లభాయ్ పటేల్ లాంటి గొప్ప హోంమినిస్టర్ కొన్నేళ్లు ఉన్నట్లయితే మన పోలీసులకు దేశంలో సముచిత స్థానంతోపాటు దిశాదశా ఏర్పడి ఉండేది. రక్షణ-వ్యక్తికీ, సమాజానికి అవసరం. అందుకే పోలీసులను రక్షకభటులుగా పిలుస్తున్నారు. నేరపరిశోధన, నిరోధన పోలీసులవిధి. శాంతి భద్రతల పరిరక్షణ వృత్తిలో మరో ముఖ్యవిధి. బందోబస్తు, వి.ఐ.పి డ్యూటీలతోపాటు అనేక రకాల పనులు పోలీసులకు ఒప్ప చెప్పడంవల్ల అసలు విధులను వారు నెరవేర్చలేని పరిస్థితి క్రమంగాఏర్పడింది. సెక్యూరిటీ పేరుతో పోలీసులు గన్‌మాన్‌ల రూపంలో రాజకీయ నాయకులతోపాటు ఇతర ముఖ్య నాయకులకు అంతరంగిక సేవకులుగా మారిపోయారు. గౌరవప్రదమైన బాధ్యత నుంచి దాదాపు ప్రైవేట్ సేవకులుగా ప్రజలు పన్నుల రూపంలో ఇచ్చిన డబ్బుల్లోంచి ప్రభుత్వపరంగా జీతాలు పొందుతూ స్వరూప స్వభావాలనే మార్చేసుకున్నారు. ఈ తరహా డ్యూటీల్లోంచి పాలకులు, పోలీసులకు విముక్తి కల్పించినప్పుడే పోలీసుల యూనిఫాంకు రంగూ దర్పం అబ్బుతుంది. సమాజ రక్షణకే పోలీసులను వాడుకోవాలి. వ్యక్తిగత రక్షణలకు స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ లాంటి ప్రత్యేక దళాలను ప్రభుత్వాలు ఏర్పరుచుకోక తప్పదు. ఆర్మీ బార్డర్ అవతల దేశ భద్రతకు వినియోగించబడుతుంది. పోలీసులు దేశంలో ప్రజల ఆస్తులను, ప్రాణాలను, రక్షించడానికి నియమించబడిన వ్యవస్థ. ఆర్మీకి శత్రువులు ఎవరో తెలుసు! పోలీసులకు ప్రజలే అప్పుడప్పుడు తాత్కాలికంగా శత్రుస్థానాన్ని ఆక్రమిస్తారు. అందుకనే పోలీసు వృత్తి సున్నితం కఠినం కూడా!. ఈ మధ్యకాలంలో ఆర్మీలో కంటే పోలీసుల్లోనే ప్రాణనష్టం ఎక్కువగా ఉండటానికి కారణం మతకల్లోలాలు, తీవ్రవాదం, ప్రాంతీయ వాదం, ఉగ్రవాదం లాంటి సమస్యలు ఏర్పడుతుండడం వల్లనే! డ్యూటీలో ప్రాణాలు కోల్పోతున్న పోలీసుల త్యాగనిరతని గుర్తించడానికే ఈ సంస్మరణ దినోత్సవం చేసుకోవడం జరుగుతున్నది. అయితే పోలీసులు చట్టానికి బద్దులుగాఉండి వృత్తిని నిర్వర్తించాలి. అంతేగాదు రాజ్యాంగానికి జవాబుదారీగా ఉండాలి. అనేక కారణాల వల్ల పోలీసులు ఆవిధంగా ప్రస్తుతం ఉండలేకపోవడం కలవరపర్చే సమస్యగా భావించకతప్పదు. అనేక సంస్కరణలు, ప్రభుత్వాలు పోలీసులలో తెచ్చేందుకు కమిటీలు వేశాయి. కానీ




నేడు అమర పోలీసు సంస్మరణ దినోత్సవం

వారిచ్చిన మార్గదర్శకాలు చాలా తక్కువగా కార్యరూపం దాల్చాయి. పోలీసులకు కావల్సింది నైతికస్థైర్యం, చట్టానికి బాధ్యులుగా వ్యవహరిస్తున్నప్పుడు ప్రోత్సహించే పాలకులు, గౌరవ ప్రదమైన జీతభత్యాలు, మార్పుకు అనుగుణంగా శిక్షణ, మానవత్వం కోల్పోని పనితీరు, వ్యవహారశైలీ, వారి కుటుంబాల కనీస సౌకర్యాల పట్ల శ్రద్ధ, ఆరోగ్య రక్షణ లాంటివి చాలు. కానీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పోలీసు వ్యవస్థకు ఇవి అరకొరస్థాయిలోనే లభ్యపడ్డాయి. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు వారి పార్టీకి సంబంధించిన పెద్దనాయకుడి కొడుకు ఒక చిన్న ట్రాఫిక్ సమస్యలో ఇరుక్కున్నప్పుడు ప్రధాన మంత్రి జోక్యాన్ని ఈ విషయంలో అభ్యర్థించినప్పుడు 'అది హోంమినిస్టర్ పరిధిలోనిది- ఆయనకు నేను చెప్పను- నువ్వు కూడా అడగొద్దు అని సలహా ఇచ్చి పోలీసులు చట్టానికి బాధ్యులు, చట్టపరిధిలో పనిచేయకపోతే మూల్యం చెల్లించక తప్పదు అని చెప్పారట! అలాంటి పాలకులు ఈ రోజుల్లో ఉంటారనుకోవడం యుగధర్మం కాదని కలలు కనటమే. కొన్ని సంవత్సరాల క్రితం ఒక మంత్రిగారిని కలిసిన తర్వాత పోలీసు అధికారి ఇంటికి అదే మంత్రి రావడం ఆ అధికారికి ఆశ్చర్యం కలిగించింది. వచ్చిన పని తెలుసుకున్న తర్వాత ఆశ్చర్యం లోంచి తేరుకోలేని పరిస్థితి. ఇంతకూ ఆ మినిస్టరుగారు చెప్పిందేమిటంటే 'మీరు పోలీసు అధికారిగా నన్ను చూడటానికి వసతి గృహానికి వచ్చారు- అది నా హోదాకు సంబంధించినది. నేనిప్పుడు నా వ్యక్తిగత పనికోసం పిటిషన్ ఇవ్వడానికి మీ నివాసానికి వచ్చాను. న్యాయమనిపిస్తే చేయమని అర్థిస్తున్నాను అని! ఆ రోజులు వేరు. ఈరోజులు వేరు అని అనుకోవడం తప్పు! ఆ మనుషులు వేరు ఈ మనుషులు వేరు అనిఅనుకోవాలి. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా సంస్కరణలను గురించి విశ్లేషించుకోక తప్పదు. పోలీసు వృత్తి 'హైరార్కీ' మీద ఆధారపడి ఉంది. పోలీసుశాఖ అధినేతను మాత్రమే అన్నిటికీ బాధ్యుడిగా ప్రభుత్వాలు చేయాలి. అంతేగాని కింద ర్యాంకుల వారిని దగ్గరకు తీసి ఆటబొమ్మలుగా చేసి స్వలాభం కోసం పోలీసువృత్తిని భ్రష్టుపట్టించకూడదు! పాతరోజుల్లో ఒక ముఖ్యమంత్రి ఒకసారి అర్జెంటు పనిఉందని అప్పటి డి.జి.పిని పిలిచి ఆ సంగతి మర్చిపోయి వేరే పనిలో నిమగ్నమై ఉన్నతరుణంలో చాలాసేపు వెయిట్ చేసిన ఆ అధికారి ముఖ్యమంత్రి గారికి చెప్పండి వారు అర్జెంట్ అని పిలిచారు. బహుశా ఆపని అర్జెంట్ దశను దాటినట్లుంది. నా అవసరం లేనట్లుంది. కానీ మరింత అర్జెంటు పని నా కోసం వెయిట్ చేస్తున్నది. ఆ పని చూసుకొని వస్తాను'అని జారుకున్నారట! ఆ రోజుల్లో మర్యాదనూ, తెగువనూ అధికారులు సమపాళ్లలో మేళవించే చతురతను ప్రదర్శించేవారు. పోలీసుల పని పాలకులు చేయకూడదు. అప్పుడే పోలీసులను నిలదీసే హక్కు పాలకులకు ఉంటుంది. ప్రజలకు పోలీసు వృత్తిపరంగా అప్పుడే దగ్గరయి 'ప్రజాపోలీసు'గా మారుతాడు. పోలీసు యూనిఫాం దర్పాన్ని ఇవ్వాలి కానీ అహాన్ని ఇవ్వకూడదు. ప్రజలను శిక్షించడం కాదు చట్టానికి అప్పచెప్పటం వరకే తమ బాధ్యత అనుకున్న నాడు పోలీసులు వృత్తిపరంగా గౌరవించబడుతారు. కొందరు పోలీసులు సమర్థించలేని, చట్టాన్ని ఉల్లంఘించే పనులుచేసి ప్రజల ఆగ్రహానికి గురవుతారు. ఆధారాలు లేకుండానే అరెస్టులు చేయడం, అరెస్టు అత్యవసరమైనప్పుడు అలసత్వం ప్రదర్శించడం, ప్రజలు సహించరు. నేరం, చట్టం, అరెస్టు ముడిపడి ఉన్నబంధం. ఆ ముడిని సున్నితంగా విప్పిచట్టప్రకారం నేరం చేసినవాడిని అరెస్టు చేసినప్పుడే పోలీసులను ఎవరూ విమర్శించలేరు. లాఠీ-పోలీసులకు ఇచ్చింది. ప్రజలు చట్టాన్ని గౌరవించే రీతిలో లాఠీనిచూసి వ్యవహరించడానికే!లాఠీని స్వప్రయోజనాలకు వాడుకుంటే ప్రజలే లాఠీలుగా మారుతారు. పోలీసువృత్తి సున్నితమైనదీ-అందర్నీ సంతృప్తి పర్చలేనిదీ! కఠినమైనదీ! తమ్ముడు తనవాడైనా ధర్మం తప్పకూడదన్న సామెత ఊరికే రాలేదు. అనుభవం రంగరించి వాడుకలోపెట్టిన సామెత!ఎన్నికబుర్లు చెప్పినా పోలీసులంతా తతిమ్మా ఉద్యోగుల మాదిరి ఒక్కరోజు సమ్మెపేరుతోపనికి దూరమైతే జనజీవనం అస్తవ్యస్తం కాకతప్పదు. అందుకే పోలీసులు క్రమశిక్షణ తప్పకూడదు. ప్రజలు పోలీసులను గౌరవప్రదంగా చూడక తప్పదు. పోలీసుల త్యాగాలను ప్రజలు హృదయపూర్తిగాసంస్మరించుకొనే స్థితిని పోలీసులే తమనుతాము సంస్కరించుకొని తేక తప్పదు. అప్పుడే పోలీసుల త్యాగం వృధా పోదు. అమరులకు నిజమే నివాళి అక్టోబరు 21నాడే కాదు ప్రతిరోజూ లభిస్తుంది. ●



## నిఠారీ హత్య కేసు.. మొనీందర్ పంథేర్ నిర్దోషిగా విడుదల

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** సంచలనం సృష్టించిన నిఠారీ హత్య కేసులో నిందితుడైన మొనీందర్ సింగ్ పంథేర్ శుక్రవారం గ్రేటర్ నొయిడాలోని లుక్సర్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ కేసులో ఆయనను అలహాబాద్ హైకోర్టు గత వారంలో నిర్దోషిగా తీర్పు చెప్పింది. 65 యేళ్ల వ్యాపారి మొనీందర్ పంథేర్ జైలు నుంచి విడుదలైన వెంటనే ఎవరితోనూ మాట్లాడకుండా నేరుగా తన కారులో కూర్చుని వెళ్లిపోయారు. సంచలనం సృష్టించిన 2006 సంవత్సరంనాటి కేసులో అలహాబాద్ హైకోర్టు గత సోమవారం మొనీందర్ పంథేర్‌ను నిర్దోషిగా ప్రకటించింది. ప్రాసిక్యూషన్ ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయిందని కోర్టు స్పష్టం చేసింది. పంథేర్‌ను విడుదల చేయాల్సిందిగా కోర్టు ఆదేశాలు అందాయని, విడుదలకు అవసరమైన లాంఛనాలు పూర్తిచేసి ఆయనను విడుదల చేస్తున్నామని లుక్సర్ జైలు సూపరింటెండెంట్ అరుణ్ ప్రతాప్‌సింగ్ తెలిపారు.

## 'ఒకేదేశం ఒకే ఎన్నిక' పై 25న కమిటీ సమావేశం

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** ఒక దేశం ఒకే ఎన్నికల్ల నిర్వహణపై విధివిధానాలను ఏర్పాటు చేసిన కమిటీ తదుపరి సమావేశం ఈ నెల 25న జరుగనుంది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన తొలి అధికారిక సమావేశం ఈ ఏడాది ప్రారంభంలో ఢిల్లీలోని ఆయన నివాసంలో జరిగింది. హోం మంత్రి అమితాషా న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ కూడా పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2014 నుంచి ఏక కాలంలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలను సమర్థిస్తూ వస్తున్నారు. ఏక కాలంలో అటు పార్లమెంటు, ఇటు రాష్ట్ర అసెంబ్లీలకుఎన్నికలు జరగడం వల్ల ఆర్థిక భారం తగ్గుతుందని, పథకాల అమలు సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలవుతుందని చెబుతున్నారు. ఒకదేశం ఒకే ఎన్నికల విధానంపై అధ్యయానానికి కమిటీ ఏర్పాటు చేసినట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారా మంత్రి ప్రహ్లాద్ జోషి గత సెప్టెంబర్1న ప్రకటించారు. కమిటీ అధ్యక్షుడిగా రామ్‌నాథ్ కోవింద్ నియమితులయ్యారు. హోం మంత్రి అమిత్‌షా, కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌదరి రాజ్యసభ మాజీ ఎంపీ గులాం నబీ ఆడాద్, మాజీ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ ఎన్‌కె సింగ్, లోక్ సభ మాజీ సెక్రటరీ జనరల్ సుభాష్ సి.కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషన్ సంజయ్ కొఠారీ ఈ కమిటీ సభ్యులుగా ఉన్నారు.

## ఒత్తిడి చేసి, సంతకం చేయించారు: ట్విట్టర్‌లో మహువా ఆరోపణ



**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రా రాజకీయంగా తీవ్రస్థాయి విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఆమెపై వస్తోన్న ఆరోపణలు దుమారం రేపుతున్నాయి. దీనిపై మహువా ట్విట్టర్ వేదికగా సంచలన ప్రకటనచేశారు. ప్రధానమంత్రి కార్యాలయం హీరానందానిపై ఒత్తిడి తెచ్చి, తెల్లకాగితంపై సంతకం చేయించిందని అందులో పేర్కొన్నారు. ఆ కాగితంలోని సమాచారమే తర్వాత మీడియాకు లీక్ అయిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టను దెబ్బతీసేందుకు గౌతం అదానీని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా లక్ష్యంగా చేసుకున్నారని హీరానందాని గ్రూప్ సిఇఒ దర్శన్ హీరానందాని పేర్కొన్నారు. అదానీ సంస్థపై లోక్‌సభలో ప్రశ్నలు సంధించడానికి మొయిత్రాకు హీరానందాని నగదు చెల్లించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అదానీ లక్ష్యంగా పార్లమెంటులో ప్రశ్నలడగటానికి మొయిత్రా పార్లమెంటరీ లాగిన్‌ను ఉపయోగించుకున్నట్లు ఓ అఫిడవిట్‌లో హీరానందాని అంగీకరించినట్లు తెలిపింది. దాంతో అఫిడవిట్ విశ్వసనీయతను మహువా ప్రశ్నించారు. అలాగే పలు ప్రశ్నలు సంధించారు.' హీరానందానికి సిబిఐ, ఎథిక్స్ కమిటీ, ఇతర ఏ దర్యాప్తు సంస్థ ఇంతవరకు సమన్లు పంపలేదు. అలాంటప్పుడు అతడు ఆ అఫిడవిట్ ఎవరికి ఇచ్చినట్లు, ఆ అఫిడవిట్ ఎందుకు అధికారిక లెటర్‌హెడ్ రూపంలో లేదు, దానిని హీరానందాని సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయలేదు. కానీ కొన్ని ప్రత్యేకించిన మీడియా సంస్థలకు మాత్రమే ఆ సమాచారం లీక్ అయింది. అదానీని ప్రశ్నించే ధైర్యం చేసే ప్రతి నేతను అణచివేసే చర్యల్లో ఇది భాగం' అని తనపై వస్తోన్న ఆరోపణలను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదిలా ఉండగా, హీరానందాని లేఖ ఇంకా తమకు అందలేదని పార్లమెంట్ ఎథిక్స్ కమిటీ చైర్మన్ వినోద్ సోంకార్ చెప్పినట్లు కూడా కథనాలు వెలువడ్డాయి.

## భారత్‌లోని ఆ నగరాల్లో జాగ్రత్త.. మరోసారి కెనడా కవ్వింపు

**న్యూఢిల్లీ, అక్టోబరు ,20:** భారత్‌లోని తమ దేశ పౌరులు అప్రమత్తంగా ఉండాలని కెనడా అడ్వైజరీ జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, దౌత్య సిబ్బందిని తగ్గించిన నేపథ్యంలో ముంబయి,చండీగఢ్, బెంగళూరులో కాన్సులర్ సేవలను నిలిపివేసినట్లు ప్రకటించింది. భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తలు మరింత ముదిరేలా కన్పిస్తున్నాయి. భారత్‌లో తమ దౌత్య సిబ్బందిని



తగ్గించుకున్నట్లు అధికారికంగా ప్రకటించిన కెనడా.. ఆ కాసేపటికే భారత్‌లో తమ పౌరులు అప్రమత్తంగా ఉండాలంటూ అడ్వైజరీ జారీ చేసి చండీగఢ్‌లో అన్నిరకాల ఇన్-పర్సన్ సేవలను నిలిపివేసినట్లు ప్రకటించింది. ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో .. భారత్‌లో మీడియా,సామాజిక మాద్యమాల్లో కెనడాపై వ్యతిరేక వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే కెనడా- వ్యతిరేక ఆందోళనలు, ప్రదర్శనలు జరిగే అవకాశాలున్నాయి. కెనడియన్లపై బెదిరింపులు, వేదింపులు జరగొచ్చు. అందువల్ల ఢిల్లీ , ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో కొత్త వ్యక్తులతో మీరు (కెనడియన్లు) జాగ్రత్తగా ఉండండి. వారికి ఎలాంటి వ్యక్తిగత వివరాలు చెప్పొద్దు. బెంగళూరు, చండీగడ్, ముంబయిల్లోనూ అత్యంతం జాగ్రత్తగా ఉండండి. ఇక సాధారణంగా పెద్ద నగరాల్లో విదేశీయులు, పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని కొందరు చోరీలకు పాల్పడుతుంటారు. అందుకే, రద్దీ ప్రదేశాలకు వెళ్లినప్పుడు అప్రమత్తంగా ఉండండ్షి అని కెనడా తమ అడ్వైజరీలో పేర్కొంది. ఆ నగరాల్లో సిబ్బందిని ఉపసంహరించుకున్న దృష్ట్యా,. బెంగళూరు, ముంబయి. చండీగఢ్ నగరాల్లో అన్ని రకాల ఇన్-పర్సన్ సేవలను నిలిపివేస్తున్నట్లు కెనడా తన అడ్వైజరీలో వెల్లడించింది. దీంతో ఈ నగరాలోలన వ్యక్తిగత కాన్సులర్ సేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయని తెలిపింద. ఈ ప్రాంత్లోని కెనిడియన్లు ఏదైనా అమసరమైతే ఢిల్లీలోని కెనడా హై కమిషన్‌ను సంప్రదించాలని సూచింది.

## మాన్యువల్ స్కావెంజర్స్ మరణిస్తే రూ.30లక్షల పరిహారం ఇవ్వాలి: సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 20:** మురుగు కాలువలను శుభ్రం చేసే క్రమంలో అనేక మంది మాన్యువల్ స్కావెంజర్స్ ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.చేతులతో మురుగును శుభ్రం చేసే కార్మికులు (మాన్యువలన స్కావెంజర్స్) మృతి చెందితే వారి కుటుంబాలకు ప్రభుత్వం భారతీ పరిహారం అందజేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. చేతులతో మురుగు కాల్వలను శుభ్రం చేస్తూ అనేకమంది చనిపోతున్నారని, పలువురు వైకల్యానికి గురయ్యారంటూ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ పిల్‌ను జస్టిస్ రవీంద్రభట్, జస్టిస్ అర్వింద్ కుమార్ బెంచ్ విచారించింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాన్యువల్ స్కావేంజింగ్‌ను సమూలంగా నిర్మూలించేలా చర్యలు తీసుకోవాల్షి అని ఈ సందర్భంగా ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. చేతులతో మురుగు కాలువలను శుభ్రం చేస్తూ మృత్యువాత పడిన వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం రూ.30లక్షల పరిహారం చెల్లించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. మాన్యువల్‌గా పనిచేస్తూ శాశ్వతంగా వైకల్యానికి గురైనవారికిరూ.20లక్షల చొప్పున రకరకాల వైకల్యానికి 10లక్షల చొప్పున ఇవ్వాలని తెలిపింది.

## యుద్ధంలో హీరోలు ఉండరు.. కేవలం బాధితులే
## సౌదీ అరేబియా ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టర్కీ అల్ ఫైసల్


**రియాద్, అక్టోబరు 20:** యుద్ధాల్లో హీరోలు ఉండరని కేవలం బాధితులు మాత్రమే మిగులుతారని సౌదీ అరేబియా ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టర్కీ అల్‌ఫైసల్ అన్నారు. ప్రజాపోరాటాలు, శాసనోల్లంఘన ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన తెలిపారు. శాసనోల్లంఘన ఉద్యమం భారతదేశంలో బ్రిటిష్, తూర్పు యూరప్‌లో సోవియట్ రాజ్యాధికారాలను కూలదోశాయని ఆయన గుర్తు చేశారు. దురాక్రమణ ప్రాంతాల్లో ప్రజలకు సహాయ నిరాకణ చేసే హక్కు ఉంటుందని తెలిపారు. పాలస్తీనాలో ఇజ్రాయెల్ దురాక్రమణను ఖండిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇజ్రాయెల్ సైన్యం



దురంహకారం గాజాలో విధ్వంసం సృష్టిస్తోందని అన్నారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై భిన్నాభిప్రాయాలు వెలువడుతున్న నేపథ్యంలో ఫైసల్ అభిప్రాయం విలువైనదిగా పేర్కొంటూ ఆయన మాట్లాడిన విడియోను కాంగ్రెస్ నాయకుడు మనీష్ తివారీ ఎక్స్ (ట్విట్టర్)లో షేర్ చేశారు. ఇస్లామిక్ ప్రతినిధిగా పేర్కొంటూ పిల్లలు, మహిళలపై క్రూరంగా దాడులకు పాల్పడుతున్న హమాస్ చర్యలను ఖండిస్తున్నట్లు ఫైసల్ అన్నారు. అమాయక పిల్లలు, మహిళలు, వృద్ధులను హతమార్చడం ఇస్లామిక్ సాంప్రదాయానికి విరుద్ధమని పేర్కొన్న ఆయన.. పవిత్ర స్థలాలను అపవిత్రం చేయడాన్ని కూడా ఇస్లాం అంగీకరించబోదని స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ ప్రభుత్వంపై నైతికతను ప్రదర్శించడం పట్ల ఆయన హమాస్‌ను విమర్శించారు. ఇజ్రాయెల్‌లాగే హమాస్ కూడా పాలస్తీనా అధికార వర్గాలను తక్కువగా అంచనా వేయడంపై ఆయన మండిపడ్డారు. పాలస్తీనా ప్రజలు దుస్థితికి శాంతియుత పరిష్కారం కోసం సౌదీ అరేబియా చేస్తున్న ప్రయత్నాన్ని విధ్వంసం చేసి హమాస్ తీరును ఫైసల్ తప్పుపట్టారు. పాలస్తీనా ప్రజలపై విచణారహితంగా బాంబుల వర్షం కురిపిస్తున్న ఇజ్రాయెల్ తీరుపై ఫైసల్ మండిపడ్డారు. పాలస్తీనా వెస్ట్‌బ్యాంకులో పిల్లలు, మహిళల పట్ల ఇజ్రాయెల్ సైన్యం చేస్తున్న మారణకాండపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఈ దారుణాలకు అమెరికా సైతం వంత పాడటాన్ని తప్పుపట్టారు. దాదాపు 75 యేళ్లుగా ఈ దారుణాన్ని పాలస్తీనా ప్రజలు భరిస్తున్నట్లు చెప్పారు. 1948 నాటి పాలస్తీనా దురంతం పేరుతో వెలుగులోకి వచ్చిన 2014నాటి ఓ పత్రికా కథనంలో ఇజ్రాయెల్ సేనల పాత్రను ఆయన ఎండగట్టారు. ఈ యేడాది కూడా మే నుంచి జులై మధ్య 67 మంది పిల్లలతో సహా దాదాపు 450 మంది పాలస్తీనియన్లను పొట్టన బెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రక్తపాతాన్ని తక్షణమే నిలిపివేయాలని కోరారు. పాలస్తీనా భూభాగాలను ఇజ్రాయెల్ ఆక్రమించడాన్ని ఖండిస్తున్నానని ఫైసల్ తెలిపారు. అల్-అక్సా మసీదులోని ప్రార్థనా స్థలాలను ఇజ్రాయెల్ ఆక్రమించడాన్ని తీవ్రంగా విమర్శించారు. పాలస్తీనా స్త్రీలు, పిల్లలు పురుషులను నిర్బంధించారని మండిపడ్డారు. పాలస్తీనియన్ల చేతిలో చనిపోతున్న ఇజ్రాయెలీల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ.. పాలస్తీనియన్ల హత్యలపై కనీసం విచారం వ్యక్తం చేయని పాశ్చాత్య మీడియా తీరును ఆయన తీవ్రంగా ఖండించారు.

### హమాస్ అధికార ప్రతినిధి అరెస్ట్!

హమాస్ మిలిటెంట్ సంస్థకు చెందిన అధికార ప్రతినిధి హమాస్ యూసఫ్‌ను ఇజ్రాయెల్ దళాలు అరెస్టు చేశాయి. గురువారం వెస్ట్‌బ్యాంక్‌లో నిర్వహించిన దాడుల్లో అతడిని అదుపులోకి తీసుకొన్నాయి. హమాస్ కోసం పలు కార్యకలాపాలకుపాల్పడుతున్నాడన్న ఆరోపణలపై అదుపులోకి తీసుకొన్నట్లు ఇజ్రాయెల్ అంతర్గత భద్రతా సంస్థ షిన్‌బెట్ ప్రకటించింది. పాలస్తానాలో ప్రభావవంతమైన నేతల్లో యూసఫ్ ఒకరు. ప్రస్తుతం హమాస్ అధికార ప్రతినికధిగా వ్యవహరిస్తున్నాడు. వెస్ట్‌బ్యాంక్‌లో హమాస్‌కు చెందిన కీలకమైన 60మంది సభ్యులను ఇజ్రాయెల్ బంధించింది. గతంలో యూసఫ్ దాదాపు 24ఏళ్లు జైల్లోనే గడిపాడు. అంతర్జాతీయ మీడియాలో కూడా హమాస్ ప్రతినిధిగా ఇతడు తరచూ కనిపిస్తుంటాడు. ఇజ్రాయెల్ వాయుసేన దాడులు



ఆపితే హమాస్ 200 మంది బందీలను విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తుందని ఇటీవల కెనడాకు చెంది దిగ్లోబ్ అండ్ మెయిల్‌కు ఇతడే వెల్లడించారు. మరోవైపు గాజాను దిగ్బంధించడం అక్కడే తీవ్రమైన ఇంధన, నీటి,విద్యుత్తు కొరత ఏర్పడింది. అక్కడ చాలా వైద్యశాలలు మూతపడుతున్నాయి. ఈ విషయాన్ని ఐరాసాకు చెందినది కోఆర్డినేషన్ ఆఫ్ హ్యూమానిటేరియన్ అఫైర్స్ వెల్లడించింది. గాజా కార్యకలాపాలు నిర్వహించే కేర్ సంస్థకు చెందిన 60 కార్యాలయాలు, ఆసుపత్రులు మూతపడ్డాయని పేర్కొంది. మరోవైపు కేర్ సంస్థ గాజా డైరెక్టర్ హిబా టిబి ఓ ఆంగ్ల వార్త సంస్థతో మాట్లాడుతూ మాకు చమురు, ప్రజలకు పరిశుభ్రమైన నీరు అవసరం.ప్రస్తుతం ఇవి లభించడం గాజాకు కష్టమైపోయింది. దీంతోపాటు వైద్యశాలలకు, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లకు ఇంధన అవసరం చాలా ఉంది. ఇక్కడ నీరు, ఇంధన, విద్యుత్తు లభిస్తే.. పరిస్థితి కొంత మెరుగుపడుతుంది. పలువురి ప్రాణాలు కాపాడం సాధ్యపడుతుంది. అని అన్నారు. మరోవైపు గాజాకు మానవతా సాయం తరలించే అంశంపై చర్చిందేందుకు ఐరాస డైరెక్టర్ జనరల్ ఆంటోనియా గెటెరస్ సినాయ్ చేరుకున్నారు. దాదాపు రెండు వారాల నుంచి గాజాకు నీరు, ఇంధనం, విద్యుత్, ఆహారం అందడం లేదని ఐరాస అధికార ప్రతినిధి ట్వీట్ చేశారు.

## కొంపముంచిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలు.. విడిపోతున్న ఇటలీ ప్రధాని జంట



**రోమ్, అక్టోబర్ 20:** ఇటలీ ప్రధాని జార్జియా మెలోని తన భాగస్వామితో విడిపోతున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు సోషల్ మడియలో పోస్టు పెట్టారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోని తన భాగస్వామి ఆండ్రియా గియాంబ్రునోతో విడిపోతున్నారు. పదేళ్ల తమ బంధం ముగిసిపోయిందని సామాజిక మాధ్యమాల వేదికగా ఆమె ప్రకటన చేశారు. గియాంబ్రునో చేసిన వ్యాఖ్యలే ఈ బంధం బీటలు వారడానికి కారణమైందని తెలుస్తోంది.ు ఆండ్రియా గియాంబ్రూనోతో పదేండ్ల నా అనుబంధం ఇప్పటితో ముగిసిపోయింది. కొంతకాలంగా మేం ప్రయాణించే దారులు మారాయి. ఆ విషయాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంద్షి అంటూ ఆమె తన పోస్టులో పేర్కొన్నారు. వీరిద్దరికి ఒక కుమార్తె ఉంది. దేశంలో వెలుగుచూసిన సామూహిక అత్యాచార ఘటనల గురించి కొద్దినెలల క్రితం ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్రదుమారం రేపాయి.వాటిపై గియాంబ్రునో ఓ మీడియా ఛానల్‌తో మాట్లాడుతూ.' మీరు సరదా గడిపేందుకు వెళ్లినప్పుడు తాగుతారు అయితే అప్పుడు అతిగా మద్యం సేవించకుండా ఉంటే.. మీరు ఇబ్బందుల్లో పడ్డారు. అత్యాచారాన్ని నివారించాలంటే. మీరు స్పృహ కోల్పోకుండా ఉండాల్షి అంటూ వ్యాఖ్యలు చేశారు. అవి కాస్త తీవ్ర విమర్శలకు దారితీయడంతో..ుమద్యం సేవించేందుకు, డ్రగ్స్‌కోసం యువత బయటకు వెళ్లొద్దని చెప్పడమే నా ఉద్దేశం. బయట చెడు వ్యక్తుల నుంచి తప్పించుకునేందుకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.అని సమర్థించుకునే ప్రయత్నం చేశారు. ఇటీవల కాలంలో మహిళా ఉద్యోగులను ఉద్దేశించి ఆయన అసభ్యకరమైన భాష వాడిన రికార్డింగ్‌లు వెలుగులోకి వచ్చాయి. అయితే తన భాగస్వామి ప్రవర్తనతో తాను ఎలాంటి సమాధానం ఇవ్వనని ఇదివరకు జార్జియా స్పష్టం చేశారు.

## వడ్డీరేట్ల పెంపు తప్పదు: ఫెడ్ ఛైర్మన్

**వాషింగ్టన్, అక్టోబరు 20:** ప్రస్తుతం నెలకొన్న అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో పకడ్బందీ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు వడ్డీరేట్లు పెంచాల్సిందేనని యుఎస్ ఫెడ్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ అన్నారు. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని తెలిపారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం కావాల్సి ఉందని పావెల్ సంకేతాలిచ్చారు. ఇందుకు రానున్న రోజుల్లో వడ్డీరేట్లు పెంచక తప్పదని ప్రకటించారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినా ఇంకా ఆందోళనకర స్థాయిలోనే కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం రెండు శాతానికి పడిపోయేంత వరకు వడ్డీరేట్లు పెంచే అవకాశం ఉందన్నారు. ఫెడరల్ రిజర్వ్ గతంలో లాగా వడ్డీ రేట్లను పెంచకపోవచ్చనే అభిప్రాయాలు ఉండేవి. కానీ పావెల్ తెలిపిన వివరాలతో గ్లోబల్ మార్కెట్లు, ఇండియన్ మార్కెట్లు నష్టాల్లో ట్రేడయ్యాయి. ఫెడరల్ రిజర్వ్ బెంచ్ మార్క్ రుణ రేటు 22 సంవత్సరాల గరిష్ట



స్థాయికి చేరుకుంది. అమెరికా ఆర్థిక వ్యవస్థను మాంద్యంలోకి నెట్టకుండా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడమే ఇప్పుడున్న లక్ష్యంగా తెలుస్తుంది. గత సంవత్సరం జూన్‌లో గరిష్టస్థాయికి చేరిన ప్రధాన ద్రవ్యోల్బణం, ప్రస్తుతం సగానికిపైగా తగ్గినప్పటికీ, వడ్డీరేటు పెంపు ప్రక్రియ దీర్ఘకాలికంగా కొనసాగవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అమెరికాలో టెక్ షేర్లలో వచ్చిన అమ్మకాల వెల్లువ అక్కడి మార్కెట్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. యుఎస్‌లోబాండ్ల రాబడులు మరింతపెరగడం కూడా ప్రతికూలంగా మారింది.

## మస్క్ సంపద రూ.1.30 లక్షల కోట్లు ఆవిరి

**వాషింగ్టన్, అక్టోబరు 20:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సంపద భారీగా క్షీణించింది. టెస్లా షేర్ల పతనమే అందుకు కారణం. జులై-సెప్టెంబరు త్రైమాసికంలో టెస్లా ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశపర్చాయి. దీంతో కంపెనీ షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తాయి. టెస్లా షేర్ల పతనంతో మస్క్ సంపదలో 16.1 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.1.30 లక్షల కోట్లు ఆవిరయ్యాయి. అయినప్పటికీ బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం 210 బిలియన్ డాలర్లతో ప్రపంచంలో అత్యంత ధనవంతుడిగా కొనసాగుతున్నారు. ఈ యేడాది మస్క్ సంపద ఇప్పటి వరకు 70 బిలియన్ డాలర్లు పెరిగింది. టెస్లా షేర్లు ఏకంగా 9.3 శాతం క్షీణించి 220.11 డాలర్ల వద్ద స్థిరపడింది. మస్క్‌కు ఈ కంపెనీలో 13శాతం వాటాలున్నాయి. ఆయన సంపదలో అత్యధిక భాగం టెస్లా షేర్లదే. ఇతర కంపెనీల నుంచి వస్తున్న పోటీని తట్టుకొని నిలబడేందుకు టెస్లా గత కొన్ని నెలల్లో కార్ల ధరలను భారీగా తగ్గించింది. దీంతో జులై-సెప్టెం బర్ త్రైమాసికంలో కంపెనీ నికర లాభం లో ఏకంగా 44 శాతం క్షీణత నమోదైంది. ఆదాయం కూడా విశ్లేషకుల అంచనాలను అందుకోలేక పోయింది. ఈ నేపథ్యంలో టెస్లా షేర్లలో పతనం నమోదైంది. టెస్లా ఆర్థిక ఒడుదుడుకుల ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కోగలదంటూ ఇప్పటి వరకు చెప్పిన మస్క్ ఫలితాల ప్రకటన సమయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. వడ్డీరేట్ల పెంపు వల్ల ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చాలా తీవ్రంగా ఉందని వ్యాఖ్యానించారు. దీని వల్లే గిరాకీ నెమ్మదించిందని తెలిపారు. ఎలాంటి సవాళ్లు ఎదురైనప్పటికీ, కస్టమర్లకు అందించాల్సిన 1.8 మిలియన్ల కార్లను డెలివరీ చేసి తీరతామని టెస్లా తెలిపింది.



## నష్టాలను వీడని స్టాక్ సూచీలు

**ముంబై, అక్టోబరు 20:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం నష్టాలతో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లకు ఏ దశలోలనూ కొనుగోళ్ల మద్దతు లభించలేదు. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు సూచీలపై ప్రభావం చూపాయి. మరోవైపు అమెరికా లో బాండ్ల రాబడులు పెరగడం, అధిక ముడి చమురు ధరలు సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. మరోవైపు ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ఇంకా కొనసాగుతుండడం కూడా మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపింది.



చివరికి సెన్సెక్స్ కోటక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, టిసిఎస్, ఎన్‌టిపిసి, హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐటిసి, టాటా స్టీల్, హిందుస్థాన్ యూనిలీర్, ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టి, యాక్సిస్ బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, విప్రో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ లిమిటెడ్‌కు రూ.350 కోట్ల ఆర్డర్ లభించింది. కంపెనీషేరు విలువ 5.85 శాతం క్షీణించి రూ.841.75 వద్ద నిలిచింది. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో సిఎస్‌బి బ్యాంకు నికర లాభం 10శాతం పెరిగి 133 కోట్ల రూపాయలకు చేరింది. కంపెనీ షేరు 1.46 శాతం క్షీణించి రూ.360 వద్ద నిలిచింది. ఈ యేడాది రెండో త్రైమాసికంలో సెంచరీ టెక్స్‌టైల్స్ ఆదాయం 10.5శాతం తగ్గి 1,103 కోట్ల రూపాయలకు చేరింది. కంపెనీ షేరు 6.80 శాతం పడిపోయి 1,079 రూపాయల వద్ద నిలిచింది.

# వాణిజ్యం

## అధిక వడ్డీరేట్లు ఎంతకాలమో చెప్పలేం: శక్తికాంత దాస్

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** ద్రవ్యోల్బణం కట్టడికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తీసుకున్న కఠిన మానిటరీ పాలసీ నిర్ణయాల మూలంగా వడ్డీరేట్లు గరిష్టస్థాయికి చేరాయి. అయితే ఇవి ఎంత కాలం ఉంటాయనే దానిపై ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతానికైతే వడ్డీ రేట్లు ఇదే స్థాయిలో ఉంటాయని, ఇంకెంతకాలం అదే స్థాయిలో కొనసాగుతాయన్న దానికి కాలమే సమాధానం చెప్పాలని ఆర్‌బిఐ గవర్నర్ అన్నారు. ఢిల్లీలో జరిగిన ఓ సదస్సులో శుక్రవారం ఆయన మాట్లాడారు. ద్రవోల్బణం కట్టడికి కేంద్ర బ్యాంకులన్నీ వడ్డీరేట్లు పెంచాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చిత పరిస్థితులు తోడవ్వడంతో మరింత దూకుడుగా ముందుకెళ్లాయి. ఈ క్రమంలో ఆర్‌బిఐ కూడా 2022 మే నుంచి దాదాపు 250 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటును పెంచింది. ఈ యేడాది ఫిబ్రవరి నుంచి మాత్రం వడ్డీరేట్లలో ఎలాంటి మార్పు చేయనప్పటికీ, ఇప్పటికే రెపోరేటు 6.50శాతానికి చేరింది. అయితే ఈ రేట్లు ఎంతకాలం స్థిరంగా ఉంటాయో అప్పుడే చెప్పలేమని, కాలమే దానికి సమాధానం చెప్పాల్సి ఉంటుందని శక్తికాంత దాస్ ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ద్రవ్యోల్బణం, వృద్ధి



నెమ్మదించడం, ఆర్థిక అస్థిరత వంటి పలు సవాళ్లను ఎదుర్కొంటోందని ఈ సందర్భంగా శక్తికాంత దాస్ పేర్కొన్నారు. క్రూడాయిల్ ధర పెరుగుదల, బాండ్ల రాబడి పెరగడం వంటి తాజా సవాళ్లు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కలవరపెడుతున్నాయని చెప్పారు. ఎటువంటి విపత్కర పరిస్థితుల్లో అయినా బ్యాంకులు కనీస మూలధన అవసరాలను తీర్చగలవన్నారు. పూర్తి ఆర్థిక సంవత్సరానికిగాను జిడిపి వృద్ధి రేటు 6.5శాతంగా నమోదు కావొచ్చని అంచనా వేశారు. ఇక రూ.2 వేల నోట్లకు సంబంధించి మాట్లాడుతూ ఇంకా రూ.10వేల కోట్ల విలువైన నోట్లు వెనక్కి రావాల్సి ఉందని చెప్పారు. ప్రస్తుతం 19 ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రమే ఈ నోట్లను స్వీకరిస్తున్న విషయం విదితమే.

## అదానీ సిమెంట్ లోన్ రీఫైనాన్స్

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత సడలిన ఇన్వెస్టర్ల విశ్వాసాన్ని చూరగొనడం కోసం అదానీగ్రూప్ అనేకచర్యలు చేపడుతోంది. తాజాగా ఆ దిశగా మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. దాదాపు 3.5 బిలియన్ డాలర్లు విలువ చేసే రుణాన్ని రీఫైనాన్స్ చేయడానికి అంతర్జాతీయ బ్యాంకులు అంగీకరించినట్లు కంపెనీ శుక్రవారం ప్రకటించింది. రీఫైనాన్స్ అంటే రుణగ్రహీతకు మరిన్ని అను కూలమైన షరతులతో పాత రుణ స్థానంలో కొత్త రుణాన్ని ఇవ్వడం. ఏసిసి, అంబుజా సిమెంట్‌ను కొనుగోలు చేయడం కోసం అదానీ గ్రూప్ వివిధ సంస్థల నుంచి రుణం తీసుకుంది. 3.5 బిలియన్ డాలర్ల ఆ రుణాన్ని రీఫైనాన్స్ చేయడానికి 10 అంతర్జాతీయ బ్యాంకులు ముందుకు వచ్చినట్లు అదానీ సిమెంట్ తెలిపింది. వీటి కాలపరిమితి మూడేళ్లని వెల్లడించింది. ఈ పరిణామంతో ఇన్వెస్టర్లలో విశ్వాసం బలపడడంతో పాటు తమ గ్రూప్ కంపెనీలకు మూలధన మద్దతు ఉన్నట్లు నిరూపితమైందని పేర్కొంది. కంపెనీలషేర్ల ధరలను పెంచడం కోసం అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడిందంటూ ఈ యేడాది ఫిబ్రవరిలో అమెరికాకు చెందిన షార్ట్‌సెల్లర్ ఆరోపించిన విషయం విదితమే. దీంతో గ్రూప్‌లోని నమోదిత సంస్థల మార్కెట్ విలువ భారీగా కుంగింది. అప్పటి నుంచి ఇన్వెస్టర్ల విశ్వాసం చూరగొనడానికి కంపెనీ అనేక చర్యలు చేపట్టింది.

## ఇన్ఫోసిస్ 'గ్లోబల్ జనరేటివ్ ఏఐ ల్యాబ్'!

**ముంబై, అక్టోబరు 20:** ప్రస్తుతం వ్యాపారంలో అస్థిరతలు కొనసాగుతున్నప్పటికీ దేశీయ ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ తన భవిష్యత్తుకు బాటలు కొనసాగిస్తోంది. మారుతున్న వ్యాపార వాతావరణంలో కొత్త అవకాశాలను అంది పుచ్చుకునేందుకు సిద్ధమవుతోంది. తాజాగా ఇన్ఫోసిస్ గూగుల్ క్లౌడ్‌తో తన అనుబంధాన్ని విస్తరిస్తోంది. పరిశ్రమకు అవసరమైన ఏఐ పరిష్కారాలను, ప్లాట్‌ఫామ్‌లను అభివృద్ధి చేయడానికి ఇన్ఫోసిస్ కొత్త గ్లోబల్ జనరేటివ్ ఏఐ ల్యాబ్‌లను సృష్టిస్తోంది. దీని కోసం 20వేల మంది ఉద్యోగులకు ఇన్ఫోసిస్ శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. గూగుల్‌వర్క్ స్పేస్ ద్వారా వెర్టెక్స్ ఏఐ, డ్యూట్ ఏఐలపై వారికి శిక్షణ అందిస్తోంది. తాజా శిక్షణ కార్యక్రమం ద్వారా అన్ని రకాల జనరేటివ్ ఏఐ ప్రాజెక్టు డెవలప్‌మెంట్, ఇంప్లిమెంటేషన్, మేనేజ్ చేసే నైపుణ్యాలు కలిగిన టెక్కీలను ఇన్ఫోసిస్ దీని ద్వారా సిద్ధం చేసుకుంటోంది. గూగుల్ క్లౌడ్, ఇన్ఫోసిస్ మధ్య కూటమి కొనసాగుతోంది. వీటి ద్వారా యాంటి మనీలాండరింగ్, మార్కెటింగ్, సప్లై చైన్ వంటి రంగాల్లో సేవలను మెరుగుపరిచేందుకు ఏఐ సూట్స్ తీసుకురావాలని చూస్తోంది. ఇన్ఫోసిస్ చాలా కాలంగా ఏఐ స్పేస్‌లో పెట్టుబడులు పెడుతోందని సిఇఒ సలీల్ పరేఖ్ పేర్కొన్నారు. ట్రాన్స్‌ఫార్మేటివ్ బిజినెస్ సొల్యూషన్స్ అందించడంలో ఏఐ తోడ్పడుతుందని అన్నారు. ఉత్పాదకతను వేగవంతం చేయడానికి మా అనేక ఆఫర్లలో దీనిని ఇంట్రిగ్రేట్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇన్ఫోసిస్ టోపాజ్, ఇన్ఫోసిస్ కోబాల్ట్ బలం, నైపుణ్యాన్ని ఉపయోగించుకుని ఎంటర్‌ప్రైజెస్ కోసం వ్యాపార పరివర్తనను ప్రారంభించడంలో జెన్ ఏఐ ప్లాట్‌ఫామ్‌ల సూట్‌ను అభివృద్ధి చేయడానికి గూగుల్ క్లౌడ్‌తో కలిసి పని చేస్తుందని ఇన్ఫోసిస్ తెలిపింది.

## రూ.వెయ్యి నోటుపై ఆర్‌బిఐ కీలక ప్రకటన

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** రూ.వెయ్యి కరెన్సీ నోట్లు తిరిగి మళ్లీ తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చాలా రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. పెద్ద నోట్లను రద్దు చేసి వాటి స్థానంలో తీసుకొచ్చిన రూ.2వేల నోటును కూడా చలామణిలోంచి ఉపసంహరించుకున్న క్రమంలో రూ.వెయ్యి నోటు తీసుకొస్తారన్న వానదలు మరింత పెరిగాయి. ఈ క్రమంలో తాజాగా ఈ విషయంపై క్లారిటీ ఇచ్చింది ఆర్‌బిఐ. ప్రస్తుతం రూ.వెయ్యి నోట్లను మళ్లీ ప్రవేశపెట్టే ఆలోచన ఏదీ తాము చేయడం లేదని స్పష్టం చేసింది. రూ.వెయ్యి నోట్లను మళ్లీ రీఇంట్రడ్యూస్ చేస్తారనే వార్తలు పూర్తిగా ఊహాజనితం అని కొట్టి పారేసింది. రూ.2వేల నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించిన తర్వాత తెరపైకి రూ.1000 నోట్ల రీఎంట్రీ వార్తలు వచ్చాయి. ఈ అంశంపై అప్పుడే క్లారిటీ ఇచ్చారు రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్. 'ఆ వార్తలు పూర్తిగా ఊహాజనితం. ప్రస్తుతం అలాంటి ప్రతిపాదనలు ఏమీ లేవు' అని స్పష్టం చేశారు గవర్నర్ శక్తికాంత దాస్.




తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 శనివారం, అక్టోబర్ 2023
5


# శ్రీ విజయ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో మూల నక్షత్రం పూజలు

## : చిన్నారులచే సరస్వతి ప్రార్ధనలు

**కాకినాడ రూరల్, అక్టోబర్ 20(ప్రభాతవార్త)**



సర్పవరం గ్రామంలో కొలువుతీరిన శ్రీ విజయ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితులు కొండబాబు శర్మ చే మూల నక్షత్రం పూజలు ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, చిన్నారులు పాల్గొని సరస్వతి దేవి కటాక్షం కోసం ప్రార్థనలు చేశారు. పుల్ల చందర్రావు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, వైసిపి నాయకులు పుల్ల చందు, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రభాకర్ రావు కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేసారపు రంగారావు, వీరం రెడ్డి సత్య అభయ్, పుల్ల వీరభద్రరావు, బస్సా కొండబాబు, సత్తిబాబు,పుల్ల నాగేంద్ర పుస్తకాలు, పెన్నులను సమకుర్చగా చందు, ఉప సర్పంచ్ ప్రభాకర్ రావు చేతుల మీదుగా చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పుల్ల స్వాములు, అడపా పెద్దకాపు, కొమార్తి సత్తిబాబు ,రాము, శ్రీను, మానేపల్లి కామేశ్వరరావు, శశి, మాధవరపు సత్యనారాయణ,పుల్ల సుబ్రహ్మణ్యం, చంద్రరావు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల సృష్టికర్త జగన్...

## ఇతర రాష్ట్రాల్లో జగన్ సంక్షేమ పథకాలు-మంత్రి విశ్వరూప్...

**అమలాపురం రూరల్, అక్టోబర్ 20, (ప్రభాతవార్త):**

రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల సృష్టికర్తగా పేరొందుతున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ స్పష్టం చేశారు. ఈ సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాల్లో కూడా అమలు చేసేందుకు ఆయా రాష్ట్రాల పాలకులు చొరవ చూపుతున్నారంటే జగన్ సుపరి పాలన స్పష్టంగా అర్థమవు తుందన్నారు. అందువల్ల సీఎం జగన్ ఈ రాష్ట్రానికి ఎంతో అవసరమన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలంటూ పార్టీ శ్రేణులకు విశ్వరూప్ పిలుపునిచ్చారు. వై ఏపీ నీడ్స్ జగన్ ప్రచార కార్యక్రమంపై అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లి ఏ-1 కన్వెన్షన్ హాల్లో శుక్రవారం జరిగిన పార్టీ శ్రేణుల సమావేశానికి మంత్రి విశ్వరూప్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 2019లో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ ప్రభుత్వంలో సీఎం జగన్ చేసిన ప్రతీ హామీని నెరవేర్చారని మంత్రి విశ్వరూప్ గుర్తు చేశారు. ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఇతర రాష్ట్రాల్లో కూడా ఆదరణ లభిస్తుందన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా పెద్ద మొత్తంలో పింఛన్లు అందిస్తున్న ఘనత సీఎం జగన్ కే దక్కుతుందని మంత్రి విశ్వరూప్ కొనియాడారు. 2014 నుండి 2019 వరకు అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం చేసిన ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయలేదని మంత్రి విశ్వరూప్ ఎద్దేవా చేశారు. కానీ ఆ తరువాత 2019 నుండి అధికారం చేపట్టిన వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీని తూచా తప్పకుండా అమలు చేస్తూ వస్తుందన్నారు. ఈ రెండింటికి మధ్య ఉన్న తేడాలను ప్రజలు గమనించారని, అందువల్లే మరోసారి ఈ రాష్ట్రానికి జగన్ కావాలంటూ ప్రజల కోరుకుంటున్నారని మంత్రి విశ్వరూప్ చెప్పుకొచ్చారు. వై ఏపీ జగన్ పేరిట పార్టీ శ్రేణులంతా ప్రజల్లోకి వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. ప్రతీ ఇంటింటికి వెళ్లి ఈ రాష్ట్రానికి జగన్ ఎంతో అవసరమన్న విషయాన్ని వివరించాలన్నారు. ఈ విషయంపై గ్రామ వాలంటీర్లు, గృహసారథులు, పార్టీ శ్రేణులకు ఆయన దిశ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు కుడిపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎస్ కె ఖాదర్, మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి నాగేంద్రమణి, ఏఎంసీ చైర్మన్ దంగేటి డోలమణి రుద్ర, జడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్ గోపాల్, ఎంపీపీ కుడిపూడి భాగ్యలక్ష్మి, వైకాపా రూరల్ అధ్యక్షులు బొంతు గోవింద్ శెట్టి, నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, మంగళంపల్లి అంజిబాబు, చొల్లంగి శుబ్రామ్, రాజులపూడి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి..

**అంబాజీపేట,అక్టోబర్ 20, ప్రభాతవార్త..**

దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకుని స్థానిక బస్ స్టేషన్ సమీపంలో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద దసరా వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. ఆలయ ప్రధాన అర్చకులు చంద్రమౌళి ధనుష్ శర్మ ఆధ్వర్యంలో అలంకార బ్రహ్మ విశ్వనాథ శర్మ శ్రీ వాసవి మాతను సరస్వతీ దేవిగా అలంకరించారు. సరస్వతీ దేవిగా శ్రీ వాసవి మాత భక్తులకు శుక్రవారం దర్శనమిచ్చారు. అలాగే మూలా నక్షత్రం సందర్భంగా స్థానిక పశువుల మార్కెట్ ఆవరణలో ఉన్న శ్రీ విజయ కనకదుర్గ, భక్తాంజనేయ స్వామి వార్ల ఆలయ వద్ద ఆలయ ప్రధాన అర్చకులు చంద్రమౌళి శ్రీ కామేశ్వర శర్మ ఆధ్వర్యంలో సామూహిక లక్ష కుంకుమార్చన, సరస్వతి పూజ అనంతరం విద్యార్థులకు పెన్నులను పంపిణీ చేశారు. శిష్ఠా శివ సాయిరాం బ్రహ్మత్వంలో అమ్మవారికి ప్రీతికరమైన 'చండీ హెూమము' వైభవంగా నిర్వహించారు. మాచవరం గ్రామదేవతలైన శ్రీ ఇటికాలమ్మ, మహాలక్ష్మిఅమ్మ వార్ల ఆలయం వద్ద వైభవంగా సరస్వతి దేవి పూజలు నిర్వహించారు. స్థానిక పెద్ద వీధి శివారులో ఉన్న శ్రీ వీణాశ్యామలాంబ సమేత చంద్రశేఖర్ స్వామి వారి ఆలయ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై అమ్మవారికి గ్రామోత్సవం నిర్వహించారు. మాచవరం పక్షులు రావి చెట్టు సమీపంలో ఉన్న దుర్గామాతకు, శ్రీరాంనగర్ లో ఉన్న శ్రీ విజయ బేతాళ స్వామి వారి ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# జగన్ ది సంక్షేమం కాదు..సంక్షోభం

-రాష్ట్రంలో వైసీపీ ముఠా దోపిడీ రూ.3.20 లక్షల కోట్లు

-ప్రభుత్వానికి పావలా వస్తే..తాడేపల్లి ప్యాలెస్ కు ముప్పావలా ఆదాయం..

-టీడీపీ వచ్చాక జగన్ అవినీతిపై విచారణ

-ప్రభుత్వ సొమ్ము జీతంగా తీసుకునే సీఐడీ అధికారులు చంద్రబాబుపై ఎలా విమర్శలు చేస్తారు.

-టిడిపి ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి ఆరోపణ

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో**

**అక్టోబర్ 20(ప్రభాతవార్త):**



నాలుగున్నరేళ్లలో వైసీపీ రూ 3.20 లక్షల కోట్లు రూపాయలు దోచుకుందని ఆ సొమ్మంతా తాడేపల్లి ప్యాలెస్ కు చేరిందని టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆరోపించారు. జగన్ అవినీతిపై టీడీపీ వచ్చాక విచారణ చేయిస్తామని, తప్పుడుకేసులు కాకుండా వాస్తవాలు వెలికి తీస్తామని స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం లోని విద్యానగర్ లో లోకేష్ క్యాంప్ కార్యాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు.జగన్ ప్రభుత్వానిది సంక్షేమం కాదు.సంక్షోభం.కేంద్రం నుండి వివిధ ప్రాజెక్టులకు వచ్చిన లక్షా పదివేల కోట్లను పక్కదారి పట్టించారు. గ్రామ పంచా యతీలకు చెందిన రూ.8,600 కోట్లు,నరేగాలో రూ.32వేల కోట్లు ఏమయ్యాయో తెలియడం లేదన్నారు. రూ.42 వేల కోట్లతో రెండు విడతల్లో పూర్తవ్వాల్సిన జల్ జీవన్ మిషన్ ఆగిపోయిందని ఆరోగ్య సురక్ష కేంద్ర పథకం దాన్ని జగనన్న ఆరోగ్య సురక్ష అంటూ రిబ్బన్లు కట్ చేస్తున్నారని. లిక్కర్ లో యేడాదికి రూ.6 వేల కోట్లు దోచుకున్నారన్నారు. రూ.3 వేల చొప్పున పెన్షన్ ఇస్తానని వాగ్దానం చేసి ఆఖరి విడత కూడా పెంచలేదనీ. 60 లక్షల మంది పెన్షన్ లబ్ధిదారులు రూ.22 వేల కోట్లు నష్టపోయారని. ఇసుకకు రసీదు ఇవ్వకుండా దొంగ వే బిల్లులు ఇస్తున్నారని. ఇసుకలో రూ.25 వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. రూ.54 వేల కోట్లు విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపడమే కాకుండా... విద్యుత్ కొనాలన్న నెపంతో రూ.25 వేల కోట్లు దోచుకున్నారని. బొగ్గు, విద్యుత్ కొనుగోలుకు అధికంగా డబ్బులు చెల్లిస్తున్నారని ప్రభుత్వానికి పావలా ఆదాయం వస్తే..తాడేపల్లి ప్యాలెస్ కు ముప్పావలా వెళ్తోందన్నారు. విశాఖ కేంద్రంగా భూకబ్జాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని. భూ రికార్డులు తారుమారు చేస్తున్నారని వైసీపీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డే స్వయంగా చెప్పారని. పది లక్షల విలువ చేసే భూమిని రూ.50 లక్షలు పెట్టి కొని ఇళ్ల పట్టాలంటూ దోచుకున్నారని ప్రజల్ని తప్పుదారి పట్టించడం కోసమే చంద్రబాబును జైల్లో పెట్టించారన్నారు. ఏ కాంట్రాక్టర్ ను కదిలించినా పనులు చేయడం లేదని..పులివెందుల బ్యాచ్ కు మాత్రమే పనుల బిల్లులు చెల్లిస్తున్నారని విద్యుత్ లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని నీటి పారుదల రంగం కుదేలై పంటలు ఎండిపోతున్నాయని. రైతులకు 9 గంటలు విద్యుత్ ఇవ్వాలని పంట నష్టపోయిన రైతులుకు పరిహారం ఇవ్వాలని బుచ్చయ్య చౌదరి డిమాండ్ చేశారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికుల అభ్యున్నతికి

## -కర్నూలు ఎంపి సంజీవ్ కుమార్

**కాకినాడ అక్టోబర్ 20 (ప్రభాతవార్త)**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేతరంగం విశిష్టతను గుర్తించి చేనేత కార్మికుల అభ్యున్నతికి కృషి చేస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పరికరాలు చేనేత కళాకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ ఎస్. సంజీవ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో అపర్ణ దేవి గుడి దగ్గర బత్తుల మురళి కళావేదిక వద్ద జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో కర్నూలు పార్లమెంటు సభ్యులు ఎస్.సంజీవ్ కుమార్, కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత, కాకినాడ జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా, పిఠాపురం శాసనసభ్యులు పెండెం దొరబాబు, కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, స్థానిక ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై గొల్లప్రోలు క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద కేంద్ర ప్రభుత్వం నిధులతో మంజూరైన చేనేత పరికరములు, సోలార్ లైటింగ్ యూనిట్స్ ను చేనేత కార్మికులకు అందజేశారు. చేనేత కళాకారులకు వైఎస్సార్ చేనేత పింఛన్ పత్రాలతో పాటు సమర్థ శిక్షణ పొందిన వీవర్స్ కు గుర్తింపు పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో కర్నూలు పార్లమెంట్ సభ్యులు డా.ఎస్. సంజీవ్ కుమార్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలోని గొల్లప్రోలు చేనేత క్లస్టర్ కు సంబంధించి తాటిపర్తి గ్రామంలో సుమారు 400 మంది చేనేత కుటుంబాలతో మమేకమైన గొప్ప అవకాశం కలిగినందుకు సంతోషంగా ఉందన్నారు. చేనేత కార్మికులు గతంలో చాలా దుర్భరమైన జీవితాన్ని గడిపే వారిని ఆయన అన్నారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులు పడుతున్న ఇబ్బందును గుర్తించి వారి అభివృద్ధికి కృషి చేస్తునాయన్నారు. రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి నేతన్నలకు ఆత్మగౌరవాన్ని తీసుకొచ్చే విధంగా వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం కింద ప్రతి ఏటా రూ. 24 వేలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు. అదేవిధంగా 16 చేనేత కులాలకు సంబంధించిన నాలుగు ప్రత్యేక కార్పొరేషన్లు కూడా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు ఎంపీ తెలిపారు. నవరత్నాల వంటి ప్రతిష్టాత్మకమైన పథకాల రూపకల్పన కమిటీలో సభ్యునిగా భాగస్వామ్యం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా ధన్యవాదాలుతెలియజేస్తున్నానని ఎంపీ అన్నారు. గొల్లప్రోలు క్లస్టర్ కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన పరికరాలతో చేనేత కార్మికుల మరిన్ని నూతన ఉత్పత్తులు తయారు చేసేందుకు ఉపయోగపడుతుందని ఎంపీ సంజీవ్ కుమార్ తెలిపారు.

కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత మాట్లాడుతూ తాటిపర్తి ప్రజలందరికీ దసరా పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కాకినాడ జిల్లాలో వ్యవసాయం తర్వాత ఎక్కువ సంఖ్యలో కుటుంబాలు చేనేత రంగంపై ఆధారపడి జీవనాన్ని సాగిస్తున్నా యన్నారు. చేనేత కార్మికులు పడుతున్న ఇబ్బందులను అధిగమించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీ వంగా గీత తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరు చేసిన పరికరాలు చేనేత కార్మికుల వ్యాపారంలో నూతన ఉత్సాహాన్ని తీసుకొస్తోందన్నారు. ఒక జిల్లా - ఒక ఉత్పత్తి అనే పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమంలో చేనేత ఉత్పత్తులకు గుర్తింపు పొందడం మనందరికీ గర్వకారణం అన్నారు. అదేవిధంగా మన చేనేత రంగం పేటెంట్ హక్కుతో పాటు జీయో ట్యాగ్ గుర్తింపు పొందాయని జీఎస్టీ భారం నుంచి



చేనేత కార్మికులకు ఉపశమనం కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నట్లు ఎంపీ వంగా గీత తెలిపారు.జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ గొల్లప్రోలు చేనేత క్లస్టర్ అభివృద్ధి నిమిత్తం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 101 లక్షలకు సంబంధించి తొలి దశగా రూ. 30లక్షల విలువైన చేనేత పరికరాలు ఈరోజు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ నూతన పరికరాలతో మంచి నాణ్యమైన ఉత్పత్తులను, వేగంగా అందించేందుకు నేతన్నలకు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. ఇందులో 38 మగ్గం ఉపకరణాలు, 259 సోలార్ లైటింగ్ యూనిట్స్ ను 90 శాతం సబ్సిడీపై చేనేత కార్మికులకు అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. దేశ సరిహద్దుల్లో పనిచేస్తున్న జవాన్, వ్యవసాయం చేస్తున్న రైతులు చాలా శ్రమ పడుతున్నారని అదే రకంగా చేనేత రంగంలో నేతన్నలు చేస్తున్న కృషి చాలా విలువైనదని కలెక్టర్ తెలిపారు. ఒక చీర నేయడంలో నేతన్నలు ప్రత్యేక దృష్టి పెట్టి అంకితభావంతో ఎంతో సమయాన్ని వెచ్చిస్తారని ఆమె తెలిపారు. గొల్లప్రోలు చేనేత క్లస్టర్ కు సంబంధించి గత మూడు నాలుగు సంవత్సరాలుగా తాటిపర్తి గ్రామంలోని చేనేత వస్త్రాలకు చాలా డిమాండ్ ఏర్పడిందన్నారు. ఈ నాలుగేళ్లలో సుమారుగా నాలుగు కోట్ల వ్యాపారం ఇక్కడ జరగడం చాలా గొప్ప విషయం అన్నారు. 400 కుటుంబాలు ఉన్న తాటిపర్తి గ్రామంలో చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నేతన్న నేస్తం పథకం కింద రూ.24 వేలు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ ఆర్.డీ.డీ బీ.ధనుంజయ్ రావు ఏడీ కె.పెద్దిరాజు, ఏడీఓ డి.రాంబాబు, గొల్లప్రోలు మండలం ఎంపీపీ రామన్న దొర, జెడ్పీటీసీ సభ్యులు వి. నాగలోవరాజు, ఏఎంసీ చైర్మన్ బాబ్జి, ఇతర అధికార ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పుల్లేటికుర్రులో చోరీ..

## రూ. 80వేలు విలువైన బంగారం, వెండి వస్తువుల అపహరణ..

**అంబాజీపేట, అక్టోబరు 20, ప్రభాతవార్త..**

ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో తాళం వేసిన ఇంటి తలుపులను పగులగొట్టి ఇంట్లోకి చొరబడి బంగారం, వెండి వస్తువులు అపహ రించుకు పోయారని పోలీసులు తెలిపారు. అంబాజీ పేట మండలం పుల్లేటికుర్రుకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కొత్తపల్లి నాగేశ్వరరావు గత కొంత కాలం క్రితం హైదరాబాద్ లో ఉంటున్న తన కుమార్తె వద్దకు వెళ్లారు వెళ్ళారు. ఇరవై రోజుల అనంతరం శుక్రవారం మధ్యాహ్న సమయం లో ఇంటికి వచ్చే సరికి ఇళ్ళు చిందర వందరగా ఉండటాన్ని గమనించారు. ఇంట్లోకి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి బీరువాలో ఉన్న 25 గ్రాముల బంగార ఆభరణాలు, నాలుగు వెండి గ్లాసులు, రెండు వెండి పట్టీలు అపహరించుకు పోయినట్లు గుర్తిం చారు. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. సీఐ డి.ప్రశాంత్ కుమార్, ఎస్ఐ ఏ.చైతన్యకుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీంతో వేలిముద్రలు సేకరించారు. నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ చైతన్యకుమార్ తెలిపారు.



## నా దేశం నా మట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం అక్టోబర్ 20, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం నా దేశం నా మట్టి కార్యక్రమంలో భాగంగా అమృత కలశ యాత్రని స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ జెండా ఊపి ప్రారంభించారు.భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల క్రీడా మంత్రుత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర యానం ఆధ్వర్యంలో నా మట్టి నా దేశం కార్యక్రమంలో భాగంగా అమృత కళాశ యాత్ర స్థానిక ప్రాంతీయ పరిపాలన అధికారి కార్యాలయం నుండి వివిధ గ్రామాల నుండి సేకరించిన మట్టిని కలశం లో వేసి విద్యార్థులు, యువత ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి, మునిసిపల్ కమిషనర్ అరుణ్ ప్రకాశం, ప్రాంతీయ విద్యాశాఖ అధికారి పి లక్ష్మణ ప్రవీణ్, జిల్లా యువజన అధికారి తిర్రి గోపి, ఎన్ఎస్ఎస్ రీజినల్ కోఆర్డినేటర్ చింతపల్లి కృష్ణ సుధాకర్ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు జవహర్ నవోదయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం చిల్డ్రన్స్ ఆడిటోరియంలో మాజీ దేశ సైనికులు జి. వి. ఎస్ . సాయిబాబు, కె.మాణిక్యాలరావు ఎన్. వెంకటరమణ లను ఘనంగా సత్కరించారు.




## ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం..

## కలెక్టర్ హిమాన్ను శుక్లా...

**అంబాజీపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త..**


ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్హిమాన్ను శుక్లా తెలిపారు. మండలంలోని పుల్లేటికురు-2లో డిప్యూటీ తహసీల్దార్ పి.నాగపద్మలక్ష్మిపర్యవేక్షణలో సర్పంచ్ జల్లి బాలరాజు అధ్యక్షతన జరుగుతున్న జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాన్ని కలెక్టర్ హిమాన్ను శుక్లా శుక్రవారం సందర్శించి ప్రజలకు అందిస్తున్నవైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులుసూచించిన ఆకుకూరలు వంటి పోషకాహార పదార్థాలను తప్పనిసరిగా వాడాలనిఫాస్ట్ ఫుడ్ కు అలవాటు పడి ఆరోగ్యంను పాడు చేసుకోవద్దన్నారు. అన్ని డిస్ప్లే డైట్చార్టులను పరిశీలించి ఆరోగ్య సూత్రాలు, జీవనశైలి పట్ల ప్రజలకు పూర్తి అవగాహనపెంపొందించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు,గైనిక్ వైద్య నిపుణులు పలువురు రోగులను పరీక్షించి, తగు ఆరోగ్య సలహాలు,తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవగాహన పెంపొందించి అవసరమైన మందులు ఉచితంగా అందించాలని సూచించారు. అందరూ ఆరోగ్యంగా ఉంటేనే జిల్లా అన్నిరకాలుగా అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్నిప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. ఎవరైతే దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారో వారు సంపూర్ణ ఆరోగ్య వంతులయ్యే వరకూ వైద్యులు ప్రత్యేక శ్రద్ధతీసుకొని ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా గురించి కూడా పూర్తి స్థాయిలోఅవగాహ కల్పించాలన్నారు. ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతీ పేదవానికి ఉచిత వైద్యం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. సత్యనారాయణ, సీహెచ్వో రవికుమార్, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఏఎంసి చైర్మన్ వేటుకూరి వెంకటరాజు, సొసైటీ అధ్యక్షులు నందుల ఆదినారాయణ, ఎంపిటిసిలు కుసుమ వెంకటేష్, వడలి కృష్ణమూర్తి, వైసిపి మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు తదితరులు పాల్గొన్నారు.



## విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంక్షేమ సంఘ అధ్యక్షులుగా భరణి

**అమలాపురం టౌన్, అక్టోబర్ 20 ప్రభాతవార్త.**

విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంక్షేమ సంఘం ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం సంఘ భవనంలో జరిగినది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా భరణి కాని బాబు, కార్యదర్శి గా ఓదూరి ఫణి కుమార్, కొశాధికారీగా చింతా నాని ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో బొల్లోజు శ్రీను, భరణి కాని శ్రీరంగనాధ్, వీరమళ్ళ రాము, తాళాబత్తుల సుబ్రహ్మణ్యం, డోంకాడ సాయిబాబా, అనుపోజు శ్రీనివాస్, తాళాబత్తుల కొండ, లక్ష్మణరావు, కట్టొజు సన్నాయి దాసు, తాళాబత్తుల చినబాబు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సిఎం చంద్రబాబు విడుదల కోరుతూ టీడీపీ నేతల పూజలు

**రావులపాలెం, అక్టోబరు 20 (ప్రభాతవార్త) :**

రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్న టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు త్వరగా విడుదల కావాలని ఆకాంక్షిస్తూ రావులపాలెంలో శుక్రవారం టీడీపీ నాయకులు ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనయుడు సంజీవ్, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద నుంచి పాదయాత్రగా అంకాలమ్మ ఆలయానికి చేరుకుని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ కక్ష సాధింపే తప్ప కేసులో ఎటువంటి ఆధారాలు లేవని, రాళ్ళ గుట్టలను సైతం సైబరాబాద్ నగరంగా నిర్మించిన దార్శనీకుడు చంద్రబాబును నాలుగు గోడల మధ్య బంధించారని వాపోయారు. ఆధారాలు లేకపోయినా చంద్రబాబుపై అవినీతి మరక వేయడానికి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ చేసే ప్రయత్నాలన్ని ప్రజలు గమనిస్తున్నాన్నారన్నారు. జగన్ ఎన్ని కుయుక్తులు పన్నినా చంద్రబాబుఏ విధమైన అవినీతి మరక లేకుండా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు, జక్కంపూడి వెంకటస్వామి, పడాల బులి కొండారెడ్డి, కాసా విజయసాగర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పి.కె.రావు కు అభినందనలు వెల్లువ..

**అంబాజీపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త..**

రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన పి.కె.రావును పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటిచిట్టిబాబు, వైసీపీ శ్రేణులు శుక్రవారం ఆయన స్వగృహం వద్ద అభినందించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ పి.కె. రావుకు అపారమైన రాజకీయ అనుభవంఉందని, అయితే ఏనాడు పదవుల కోసం ఆరాటపడలేదని, ప్రభుత్వం ఆయనసేవలను గుర్తించి సరైన పదవిని కట్టబెట్టిం దన్నారు. అనంతరం పి.కె.రావు దంపతులను దుశ్శాలువా, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ప్రతిగా ఎమ్మెల్యే చిట్టిబాబును ఘనంగా పి.కె.రావు సన్మానించారు. అలాగే పీకే రావుకు బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పదవి లభించడంతో పార్టీలకు అతీతంగా పలువురు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు,మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ వేటుకూరి వెంకట్రాజు, నాగవరపు నాగరాజు, ఎంపిటిసిల సమైక్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి సత్య మోహన్, వాసంశెట్టి రాంబాబు, మట్టపర్తి చంద్రశేఖర్, ఏఎంసీ మాజీ చైర్ పర్సన్ వాసంశెట్టి వరలక్ష్మి,పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు, మైలా ఆనందరావు, విత్తనాల శేఖర్, ఉందుర్తి నాగబాబు, మద్దింశెట్టి మల్లిబాబు, వెన్నపు రాంబాబు, గంటి శ్రీరామ్మూర్తి, మట్టపర్తి యజ్ఞశ్రీ, కుడుపూడి సత్తిబాబు, పేరాబత్తుల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

**బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి శ్రీనివాస్ రాజీనామా :**

రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి పేరి శ్రీనివాస్ రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి పేరి కామేశ్వరరావు (పి.కె.రావు)కు రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పదవి లభించడంతో, ఒక కార్పొరేషన్ పదవుల్లో ఒక కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఉండకూడదనే నైతిక ఆలోచనతో డైరెక్టర్ పదవికి రాజీనామా చేస్తున్నానన్నారు. వైసీపీలోనే కొనసాగుతూ పార్టీ అభివృద్ధికి ఎప్పటిలాగే కృషి చేస్తానని శ్రీనివాస్ తెలిపారు.



# మేము సైతం" బాబు కోసం" పాతర్ల గడ్డలో రచ్చబండ ...

## : ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి

## : మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణమూర్తి

**కాకినాడ రూరల్,కరప, అక్టోబరు 20(ప్రభాతవార్త):**

రాష్ట్రం లో నియంత పాలన చేస్తున్న వైసిపి ప్రభుత్వంపై పోరాడి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలోని కరప మండలం పాతర్లగడ్డ గ్రామంలో 'బాబుతో నేను" రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ చంద్రబాబుకు మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని, నిరంతరం ప్రజల కోసం పనిచేసే చంద్రబాబును అరెస్టు చేసిన వైసీపీ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం చేయడం చేతకాని జగన్ ప్రభుత్వం ప్రతిపక్షనేత చంద్రబాబుపై అక్రమకేసులు పెట్టి రాజకీయ కక్ష సాధింపులు చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించకుండా రాష్ట్రాన్ని ఎడారిగా మారుస్తున్నారన్నారు. ఏ గ్రామంలోకి వెళ్లినా, తాగునీటి కోసం ప్రజలు పడుతున్న కష్టాలు ప్రత్యక్షం అవుతున్నాయన్నారు. ప్రజలు అందరు చైతన్యవంతులై వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు వేసి విజయం చేకూర్చాలని, చంద్రబాబును సీఎంగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు బుంగా సింహాద్రి, మట్టా ప్రకాష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఆట్ల గోవిందరాజు, మాజీ సర్పంచ్ లు రెడ్డి వీర



వెంకట సత్యనారాయణ ఓలేటి సూర్యనారాయణ పార్టీ నాయకులు పేపకాయల సత్తిబాబు, మేడిశెట్టి దుర్గారావు, గంజా రాంబాబు, జల్దాని నాగేశ్వరరావు, మాత అబ్బాయి, చాట్ర ఇమ్మానీయేలు, వై సుకుమార్ గ్రామ నాయకులు గుత్తుల శ్రీనివాసరావు, పులుపకూర రాంబాబు, బొంతు వీరబాబు, పులపుకూర వీర వెంకట సత్యనారాయణ, గొడుగు రాజేష్, పెండెం పార్వతి, నక్కా శ్రీనుబాబు, బత్తెన శీను తదితరులు పాల్గొన్నారు.

## దుళ్ల లో భక్తి శ్రద్ధలతో సరస్వతి పూజలు...

**కడియం అక్టోబర్ 20 ప్రభాతవార్త:-**

కడియం మండలం దుళ్ళ మార్కెట్ సెంటర్ లో గల శ్రీ శారదా దేవి అమ్మవారి 47 వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం సుమారు1200 మంది విద్యార్థి విద్యార్థులు చే మోహన్ శర్మ చే సరస్వతీ పూజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పడాల ప్రసాద్ కమిటీ సభ్యులు తాతపూడి బాబి చందన సత్తిబాబు కొరుప్రోలు పుల్లం తొట్టా సత్తిబాబు కవిలి సతీష్ మిద్దే వీరబాబు పుచ్చల శ్రీను ఇమంది సతీష్ మాబు తదితరులు పాల్గొన్నారు



## మండల టీడీపీ ఆధ్వర్యంలో బాబు కోసం... మేము సైతం.

**మామిడికుదురు.అక్టోబర్20 ప్రభాతవార్త.**

మామిడికుదురు మండల తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ నాయకుల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ కమ్యూనిటీ భవనం నందు శుక్రవారం బాబు కోసం మేము సైతం కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.గొల్లపల్లి మాట్లాడుతూ టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ను అక్రమంగా అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీ గా ఉంచడం చాలా దారుణం అన్నారు.రాజకీయ కక్షతో చేసిన ఈ దారుణాన్ని ప్రజలకు తెలియ జేయవలసిన బాధ్యత ప్రతీ కార్యకర్తపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రాజోలు మండల పరిషత్ అధ్యక్షుడు కేతా శ్రీనివాస్, టీడీపీ నాయకులు సూదా బాబ్జీ,ఈలి శ్రీనివాస్,వర్ధినేని వెంకటరామయ్య,బోనం బాబు,కొండా జగదీష్,చుట్టుగుల్ల కిషోర్,జాలెం సుబ్బారావు,ఉండ్రు శ్రీరామారావు,ఇంటి గణపతి జనసేన నాయకులు జాలెం శ్రీనివాస రాజా, రుద్రా శ్రీనివాస్ అధిక సంఖ్యలో ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానాం, అక్టోబర్ 20, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాం లోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో క్రీడాకారులకు యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కిట్లును పంపిణీ చేశారు. శుక్రవారం స్థానిక ఇండోర్ స్టేడియంలోని స్పోర్ట్స్ అథారిటీలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం ఆయా క్రీడాకారులకు కిట్లు అందించారు. అథారిటీ అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్లపల్లిని ఘనంగా సత్కరించారు.



## ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

**రావులపాలెం, అక్టోబరు 20 ( ప్రభాతవార్త) :**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఆరవ రోజు శుక్రవారం కోనసీమ ముఖద్వారం రావులపాలెంలోని పలు ఆలయాల్లో అమ్మ వార్లకు సరస్వతీ అలంకారం చేసారు. స్థానిక ఆదిలక్ష్మి, భద్రమహంకాళమ్మ, అంకాలమ్మ, కనక దుర్గాదేవి, శ్రీ సీతారామచంద్ర స్వామి, శ్రీ అలివేలు మంగ పద్మావతి ఆండాళ్ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి తదితర ఆలయాల్లో అమ్మవారిని సరస్వతి దేవి రూపంలో అలంకరించారు. విద్యార్థులు పూజలు నిర్వహించారు. సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు పాణింగపల్లి జనార్ధన కేశవమూర్తి, శ్రీనివాసాచార్యుల బ్రహ్మత్వంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పూజలు నిర్వహించారు. అలాగే రావులపాలెం మండలం ఈతకోట జాతీయ రహదారి చెంతన కొలువై ఉన్న కనకదుర్గ అమ్మవారి ఆలయంలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ కమిటీ ఛైర్మన్ వెలిగట్ల రామకృష్ణ, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అర్చకులు అమ్మ వారికి సరస్వతి అలంకారం చేసారు. ఈ సందర్భంగా సుమారు 1200 మంది విద్యార్థులతో అమ్మ వారికి పూజలు నిర్వహించారు. పూజలో పాల్గొన్న చిన్నారులకు, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు సరస్వతీ దేవి ఫొటోలను అందజేసారు.



## ఆధ్యాత్మిక భక్తి భావాలు పెంపొందించుకోవాలి

## విజయ కనకదుర్గా ఆలయం లో సరస్వతి పూజలు

## పిల్లలకు పెన్నులు పుస్తకాల పంపిణీ

**శంఖవరం అక్టోబర్ 20 ప్రభాతవార్త**

ఆధ్యాత్మిక భక్తి భావాలు పెంపొందించు కోవడం ద్వారా మనసుకు ప్రశాంతత లభిస్తుందని విజయ కనకదుర్గ ఆలయ నిర్వాహకులు లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతు ఆర్జి బాబు పేర్కొన్నారు. శరన్నవరాత్రుల ఉత్సవాల లో భాగంగా అమ్మవారి ఆలయాల్లో సరస్వతీ పూజలు ఘనంగా నిర్వహించారు. .శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలో వేంచేసి ఉన్న విజయ కనకదుర్గ అమ్మవారు సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు.. ఆలయ పురోహితులు ద్వివేదుల జగన్నాథ శర్మ, నాని లు. మాట్లాడుతూ. లోక కళ్యాణార్థం దేశ వ్యాప్తంగా శరన్నవరాత్రుల ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని, ఎంతో పరమ పవిత్రంగా నిర్వహించే ఈ ఉత్సవాల వల్ల భక్తుల్లో, ప్రజల్లో ఆధ్యాత్మిక భక్తి భావాలు మరింతగా పెరుగుతాయని ఆకాంక్షించారు. దశమి రోజు న ఆలయంలో విశేష కుంకుమ పూజలు నిర్వహించినున్నమని పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి పాదాలు చెంత ఉంచి పూజలు నిర్వహించిన పెన్ , పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల నుండి భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వెలగా బుల్లి పాపారావు గాబు ఈశ్వరరావు దేశలంక నారాయణరావు బాబ్జి తదితరులు పాల్గొన్నారు.



## వవర్‌గ్రిడ్ ఆధ్వర్యంలో పిఐడిపిఐ తీర్మానంపై అవగాహనా వారోత్సవాలు

### -ప్రగతి కళాశాల విద్యార్థులకు పోటీలు

**గండేపల్లి అక్టోబర్ 20( ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెంలోని వవర్‌గ్రిడ్ ఆధ్వర్యంలో విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా ప్రజా సంబంధిత హక్కుల ప్రకటన, ప్రజావేగుల రక్షణ తీర్మానం పై విద్యార్థులలో అవగాహన కల్పించడానికి ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో పిఐడిపిఐ ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి ప్రిన్సిపాల్ కె. నత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అవినీతిని అరికట్టడానికి ఫిర్యాదు దారుని రక్షణ కోసం రూపొందించిన పిఐడిపిఐ లో తీర్మానం గురించి వివరించారు. వవర్‌గ్రిడ్ డిజిఎం జి. సత్యవర్ధన్ మాట్లాడుతూ విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా సూరంపాలెం దగ్గరలో ఉన్న కళాశాలలో వివిధ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.' ఈ పోటీలలో సుమారు 150 విద్యార్థులు పాల్గొన్నారని. ఈపోటీలలో గెలుపొందిన వారికి డిజిఎం బి. సత్యవర్ధన్ చేతులమీదుగా బహుమతి ప్రధానం చేశారు. సహకరించిన ప్రగతి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వవర్‌గ్రిడ్ ప్రతినిధులు ఎ.హెచ్.వి. కుమార్, శ్రీ ఎ.ఎస్.ఎన్. మూర్తి, కోటేశ్వరారావు, ప్రగతి కళాశాల సతీష్, అరుణ పాల్గొన్నారు.




## 9వ రోజు నవగ్రహ శాంతి హెూమం

### -పీఏ ప్రసాద్ సురేఖ దంపతులు

### -టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట/గండేపల్లి అక్టోబర్ 20 (ప్రభాతవార్త):**

రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ తలపెట్టిన తొమ్మిది రోజుల నవగ్రహ శాంతి హెూమం 9వ రోజు నెహ్రూ పిఏ ప్రసాద్, సురేఖ దంపతులు హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ న్యాయపోరాటం, ధర్మపోరాటంతో పాటు భగవంతుడి ఆశీస్సులతో చంద్రబాబు సత్య శీలుడుగా కడిగిన ముత్యంల బయటికి రావాలని ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యా లు ప్రసాదించి రాష్ట్రానికి మళ్ళీ ముఖ్యమంత్రి అవ్వాలని ఈ నవగ్రహ శాంతి హెూమం తొమ్మిది రోజులపాటు తొమ్మిది జంటలతో ఘనంగా నిర్వహించుకున్నామని ఈనెల 21 తేదీ శనివారం నాడు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులతో పూర్ణాహుతి కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. కావున భక్తులందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని యాగం ప్రతిఫలం పొందాలని తీర్థప్రసాదాలు స్వీకరించాలని నెహ్రు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పైడిపాల సూరిబాబు, దాపర్తి సీతారామయ్య,తదితరులు పాల్గొన్నారు.



## ఆదిత్య ఫార్మసీ, కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో అమృత కలశ యాత్ర

**గండేపల్లి అక్టోబర్ 20 (ప్రభాతవార్త):**



గండేపల్లి మండలం సూరంపాలెం లో గల ఆదిత్య ఫార్మసీ కళాశాల లో భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు విద్యార్థులు, అధ్యాపకులు.ఎన్.ఎస్ .ఎస్ . ఆధ్వర్యంలో మేరీ మట్టీ మేరీ దేశ్ లో భాగంగా అమృత కలశ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. డి.సతీష్ కుమార్ తెలిపారు.ఎన్.ఎస్ .ఎస్ ., విద్యార్థినీ విద్యార్థులు తమ ఇంటి దగ్గర వివిధ ప్రాంతాల నుంచి మట్టిని సేకరించి కళాశాలకు తీసుకొని వచ్చారు. కళాశాల ఆవరణలో విద్యార్థులు పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేయించారు. అమృత కలశ యాత్ర ఆవశ్యకత కళాశాల ఎన్.ఎస్.ఎస్ . ప్రోగ్రాం ఆఫీసర్ పరిణయ శ్రీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. సి.హెచ్ .ఎస్. ఫణి కుమార్, డాక్టర్. ఉదయ్ కుమార్ , స్వరూప , సుజయ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ఆశయాన్ని వివరించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎం. రఘునందన్ ఆధ్వర్యంలో 40 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఆయురారోగ్యాలతో ఉండాలని సత్య ప్రభ పూజలు

**శంఖవరం అక్టోబర్ 20 ప్రభాతవార్త**



తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆయురా రోగ్యాలతో ఉండాలని ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వరుపుల సత్యప్రభ పూజలు నిర్వహించారు. మండలంలోని వజ్ర కోటం గ్రామంలోకీర్తి వెంకట సుభాష్ గురు భవానిలు యండపల్లి వీర బాబు కేళంగి సుబ్బారావు మరియు వజ్రకూటం భవానిలు ఆధ్వర్యం లో దేవి నవరాత్రులు సందర్భంగా గ్రామంలో వెలచియున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం లో నారా చంద్రబాబు నాయుడు గారు ఆయురారోగ్యాలతో ఉండాలని అక్రమ కేసులనుండి త్వరగా బయట పడాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబుపై ఎన్ని అక్రమ కేసులు పెట్టిన కడిగిన ముత్యం వలె బయటకు వస్తారని రాబోయే రోజుల్లో టిడిపి అధికారం చేపట్టడం ఖాయమని ఆమె పేర్కొన్నారు అనంతరం దుర్గమ్మ అమ్మవారి సంతర్పణ కార్యక్రమం లో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆమె వెంట వెన్న శివ బద్ది రామారావు , ఉల్లి వీరబాద్రరావు కేళంగి వీర నాగేశ్వరరావు,కేళంగి లోవరాజు, కీర్తి రమణ, వాసంశెట్టి సూరిబాబు, కండిపల్లి సూరిబాబు , కేళంగి సూర్యారావు శ్రీపతి వెంకటరావు మరియు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్'..అదే సీఎం జగనన్న సంకల్పం...

### -జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు మెరుగైన వైద్యం..

### - గ్రామాల్లోజగనన్న ఆరోగ్య సురక్ష'కు అద్భుత స్పందన..

**కడియం అక్టోబర్ 20 ప్రభాతవార్త:-**

జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా రాష్ట్ర ప్రజల ఆరోగ్య ప్రదాతగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేకమైన శ్రద్ధ ఏర్పాటు చేసింది ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కడియం మండల జేసిఎస్ అధ్యక్షులు తాడాల విష్ణు చక్రవర్తి అన్నారు.శు క్రవారం స్థానిక బుర్రిలంక సచివాలయం-3లో ప్రజలకు జగనన్న వైద్య సురక్షా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చక్రవర్తి మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా చూడాలన్నదే సీఎం జగనన్న సంకల్పమన్నారు. వివిధ విభాగాలకు చెందిన వైద్యసౌకర్యాలతో ఈశిబిరాలుజరుగుతున్నాయన్నారు.హిమోగ్లోబిన్, బీపీ, మధుమేహం తదితర దీర్ఘకాల వ్యాధులను ఇక్కడ పరీక్షించి తగు వైద్యం, ఉచితంగా మందులు అందజేస్తారన్నారు. వివిధ విభాగాలకు చెందిన డాక్టర్లు పేద ప్రజలకు క్రమం తప్పకుండా చెకప్‌లు చేసే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య శ్రీలో కవర్ కాకుండా గతంలో చికిత్సలు చేయించుకున్న పాత రోగుల విషయంలో శ్రద్ధ తీసుకోవాలని ద్వారా వారికి మెరుగైన ఆరోగ్యం అందించవచ్చని, ఆరోగ్య పరంగా, చికిత్సల పరంగా, చెకప్‌ల పరంగా, మందులపరంగా ఎవరికి ఏ అవసరాలు ఉన్నా వారికి అవి తీర్చే దిశగా ఈ ఆరోగ్య సురక్ష క్యాంపులు పనిచేయాలన్నారు. మూడు దశలుగా విభజించి ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని, దీని కోసం ప్రతి సచివాలయం వారీగా ఇలా ఎవరెవరు ఉన్నారనేది వివరాలు తీసుకోవాలని దీనికి అవసరమైన నిధులను ప్రభుత్వం వెంటనే సమకూరుస్తుందన్నారు. విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లతో దీన్ని అనుసంధానం చేయాలని అన్నారు. నాణ్యమైన మందులు, పౌష్టికాహారంఅందిస్తున్నామన్నారు. అన్ని రకాల వైద్యపరీక్షలు కూడా చేస్తున్నట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారాకార్పోరేట్వైద్యంఅందుతోందని చెప్పారు.దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న



, చికిత్స అనంతరం వీరు వాడాల్సిన మందులు ఎంత ఖరీదైనా సరే వారికి అందించాల్సిన అవసరం ఉందనిఅన్నారు. ప్రభుత్వమే ఉచితంగా అందించడం జరుగుతుందని అన్నారుఈ కార్యక్రమంలో తాడాల చక్రవర్తి జే సి ఎస్ కన్వీనర్, కడియపులంక వైఎస్ఆర్సిపి అధ్యక్షులుబోడపాటి సత్యనారాయణ, పాఠం శెట్టి రాంజీ గ్రామ సర్పంచ్ కడియపులంక ఇంచార్జ్ ఊటుకూరు శైలజ, బోడపాటి మూర్తి కన్వీనర్, మండీల బంగారయ్య కన్వీనర్, అడగట్ల రమేష్, అన్నందేవుల శ్రీను, తానంకి ఏసు,వై.ఎస్.ఆర్.సిపి నాయకులు, కడియం తహసిల్దార్ కే సుజాత, ఈవోపీఆర్డి లక్ష్మి, సచివాలయం సిబ్బంది, ఆశా వర్కర్లు,పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాలలో మహిళా ఇంజనీరింగ్ కళాశాలలకు ఆదర్శం "ఐఎస్.టిఎస్'

### -భావి భారత యువ మహిళా ఇంజనీర్లను తీర్చిదిద్దడంలో అగ్రగామి

### -అందరికి ఆదర్శం ఛైర్మన్ ఉపేందర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ అనూష

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 20(ప్రభాతవార్త):**





తెలుగు రాష్ట్రాలలో మహిళా ఇంజనీరింగ్ కళాశాలలకు ఆదర్శం గా తూర్పు గోదావరి జిల్లా రాజానగరం లోని ఐఎస్.టిస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల నిలుస్తుంది అనడంలో ఎటువంటి సందేహమూ లేదు.విద్యను వ్యాపారంగా చేస్తున్న నేటి తరుణంలో ఇంజనీరింగ్ విద్యలో తెలుగు రాష్ట్రాల ఖ్యాతి ప్రపంచ దేశాలలో చాటిచెప్పే విదంగా విద్యార్థినిలకు విద్యతో పాటు అన్ని రంగాల్లో ను నైపుణ్యం సాధించే విధంగా శిక్షణ ఇస్తూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించడం కోసం ఐఎస్.టిఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ వి. అనూష చేస్తున్న కృషి వర్ణనాతీతం.ఇటీవల హైదరాబాద్ లో జరిగిన సథరన్ ఇండియా అవార్డ్స్ ప్రధానోత్సవంలో భాగంగా ఐఎస్.టిఎస్ ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజ్ కి "బెస్ట్ ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజ్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్" అనే బిరుదుతో తెలంగాణ గవర్నర్,పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ తమిళ సై సౌందరరాజన్ చేతుల మీదుగా ఛైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ వి.అనూష లకు అవార్డు అందించి ఘనంగా సత్కరించారు.ఈ అవార్డు మహిళా ఇంజనీరింగ్ విద్యా రంగంలో అకడమిక్ ఎక్సలెన్స్, ఇన్నోవేషన్ కు నిదర్శనమన్నారు.ఈ విజయం ఐఎస్.టిఎస్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు,సిబ్బంది విద్యార్థుల అంకితభావంతో కృషిని ప్రతిబింబిస్తుందన్నారు. తెలుగు రాష్ట్రాలలోని విద్యార్థినిల తల్లిదండ్రులు తమ కళాశాల పై నమ్మకం ఉంచి ప్రోత్సాహం ఇస్తున్నందుకు కళాశాల ఛైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ వి.అనూష లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇంజనీరింగ్ విద్యలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పి సాంకేతికత, ఇంజినీరింగ్ రంగంలో మహిళలకు సాధికారత కల్పించడంలో ముఖ్యమైన పాత్ర పోషించడంలో యాజమాన్యం, అధ్యాపక బృందం చేస్తున్న కృషి కి ఈ అవార్డు నిదర్శనమని పలువురు విద్యార్థినిల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ గవర్నర్,పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ తమిళసై సౌందరరాజన్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాల విద్యకు విశిష్టమైన సహకారాన్ని అందించినందుకు మహిళలు ఇంజనీరింగ్ రంగంలో రాణించేలా వాతావరణాన్ని పెంపొందించడంలో నిబద్ధతతో ఆంధ్రప్రదేశ్ లో మహిళా ఇంజనీర్ల భవిష్యత్తును రూపొందించడంలో సంస్థ పాత్రను ప్రశంసిస్తూ ఛైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ వి.అనూష లను అభినందించారు.చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న కళాశాలలో సొంత ఇంటి వసతులతో హాస్టల్ నిర్వహించడం ఈ కళాశాల ప్రత్యేకత.వైస్ ఛైర్మన్ అనూష పర్యవేక్షణ లో విద్యార్థిని లకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా లేకుండా చూస్తూ విద్యలో ఉత్తమ ఫలితాలతో పాటు విదేశాల్లో సైతం అత్యుత్తమ ప్యాకేజీలతో ఉద్యోగాలు సాధించే విధంగా శిక్షణ ఇస్తూ ఐఎస్.టిఎస్ విద్యాసంస్థ దూసుకుపోతుంది.



## కిడ్నీ బాధితునికి ఎస్వీ డిగ్రీ కళాశాల ఆర్థిక సాయం

**అమలాపురం టౌన్, అక్టోబర్ 20 ప్రభాతవార్త.**

ఇటీవల అనారోగ్యానికి గురై కిడ్నీ వ్యాధిగ్రస్తుడు అయిన పోతుముడి ప్రేమ్ చంద్ (అల్లవరం) అనారోగ్య స్థితిని శ్రీ వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల యాజమాన్యం చూసి చలించి బాధితుడి తండ్రి శ్రీను కి నలభై అయిదు వేల రూపాయలు తక్షణ ఆర్థిక సాయం అందించి విద్యార్థులు, ఉపాధ్యాయలు తమ దాతృత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.వి. అర్.ఎన్ నరసింహారావు, ప్రిన్సిపాల్ కె. మనోహర్, వైస్ చైర్మన్ కరాటం ప్రవీణ్,ఎండి కె.శ్రావణ్ దీలిప్,డా. కె. హెమవిజిత, యాలంగి వరప్రసాద్,బి.శ్రీనివాస్, చోడే జాన్ పాల్, కె. వెంకటేష్, సంసొన్,నాగరాజు,సూర్యకుమారి, శ్రీలక్ష్మి, పార్వతి,సత్య, వాణి, కవిత, స్నేహిత, వై బిఎన్ ఎల్, అనురాధ, దివ్యా, తదితరులు పాల్గొన్నారు.




## సైన్స్ సంబరాలు గోడపత్రిక ఆవిష్కరించిన కలెక్టర్

**అమలాపురం,అక్టోబర్20,ప్రభాతవార్త.**

జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాల గోడపత్రికను శుక్రవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆవిష్కరించారు.ఈసందర్భంగా విద్యార్థులలో జనవిజ్ఞానవేదిక చేసే కృషి ని కలెక్టర్ అభినందించారు. వేదిక అధ్యక్షులు,చెకుముకి సైన్స్ మాసపత్రిక ఎడిటోరియల్ బోర్డు మెంబర్ డా.ఈ.ఆర్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 33సం.లుగా జన విజ్ఞాన వేదిక విద్యార్థుల్లో సైంటిఫిక్ ఆలోచన కలిగించి,సైంటిఫిక్ జీవన విధానం అలవర్చుకునేందుకు కృషిచేస్తున్నదని వివరించారు. అందులోభాగంగా విద్యార్థి చెకుముకి సైన్సు మాసపత్రికను నడుపుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో పిల్లలలో నిభిడీ కృతమైవున్న సామర్థ్యాలను వెలికి తీయడానికి సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందిస్తున్నామన్నారు.జన విజ్ఞానవేదిక గత 33సం.గా చెకుముకి సైన్సు సంబరాలను నాలుగు స్థాయిలలో నిర్వహిస్తు న్నామన్నారు.నవంబరు10న పాఠశాల స్థాయి,30న మండల, పట్టణ స్థాయి,డిసెంబర్17న జిల్లా స్థాయి,వచ్చే ఏడాది జనవరి 27, 28 తేదీలలో రాష్ట్రస్థాయి నిర్వహించ బడతాయని సుబ్రహ్మణ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.వి.వి. సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.ఖాజా మొహిద్దీన్,జిల్లా కోశాధికారి జి. త్రినాథ్ కుమార్,అబ్బిరెడ్డి రామకృష్ణ,జిల్లా ఆడిట్ కన్వీనర్ బి.ఎన్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గా మీనాక్షికి వెండి పాదాలు బహుకరణ

**శంఖవరం అక్టోబర్ 20 ప్రభాత వార్త**



దుర్గా మీనాక్షి అమ్మవారికి వెండి పాదాలు వెండి గిన్నె బహుకరించారు. మండలంలోని సీతయ్యమ్మ పేట గ్రామంలో గొంతు మెట్టపై వేంచేసి యున్న అమ్మవారికి అన్నవరం గ్రామానికి చెందిన రాయుడు సత్తిబాబు మల్లేశ్వరి దంపతులు 60 తులాల వెండితో చేయించిన అమ్మవారి పాదాలను బహుకరించారు అదే విధంగా సీతమ్మ పేట గ్రామానికి చెందిన కొయ్య అర్జున్ లక్ష్మీ దంపతులు 16 తులాల వెండి కుంకుమ భరణి బహుకరించారు. మూల నక్షత్రం శుక్రవారం పురస్కరించుకొని ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్వహకులు కోదండ రామానికి వీటిని అందజేశారు. అదేవిధంగా అమ్మవారి మూలక్షేత్రం సందర్భంగా ఆలయంలో ఆలయ పూజారి సతీష్ కుమార్ శర్మ విశేష కుంకుమ పూజలు నిర్వహించారు. సర్పంచ్ తోట నాగజ్యోతి కత్తిపూడి సర్పంచ్ వెంకట సత్యనారాయణతో పాటు పలువురు భక్తులు అమ్మవారి దర్శించుకుని కుంకుమ పూజలు నిర్వహించారు

## జనసేనలో 40 కుటుంబాలు చేరిక

**రాజవొమ్మంగి, అక్టోబరు 20, ప్రభాతవార్త**

అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వంచంగి గ్రామంలో శుక్రవారం 40 కుటుంబాలు జనసేన పార్టీ లో చేరారు. డివిజన్ నాయకులు కుర్ల రాజశేఖర్ రెడ్డి సమక్షంలో రాజవొమ్మంగి మండల అధ్యక్షులు బోదిరెడ్డి త్రిమూర్తులు జనసేన కండువాలను వేసి 40 కుటుంబాలను పార్టీ లోకి ఆహ్వానిం చ్చారు.. అనంతరం చికిలింత గ్రామానికి చెంది ప్రమాదంలో గాయపడి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యసేవలు సేవలు పొంది ఇంటికి చేరిన విద్యార్థి జుర్రా రిషివర్ధన్ కు రూ.5వేలు సహాయాన్ని పార్టీ తరుపున కుర్ల రాజశేఖర్ రెడ్డి అందించారు.. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు బోదిరెడ్డి త్రిమూర్తులు, యువజన నాయకులు కొచ్చా లోకేష్, పోకల మల్లికాసులు, పల్లి చిట్టిబాబు, డివిజన్ నాయకులు కొంతం శ్రీనివాస్, కుప్పాల జయరాం, పొడుగు సాయి, కుంజం సిద్దు, జానకి దుర్గాప్రసాద్, కోప్పాన శివ బారీ ఎత్తున యువకులు పాల్గొన్నారు





## విద్యార్థులచే సామూహిక సరస్వతీ పూజ.

**మామిడికుదురు.అక్టోబర్20 ప్రభాతవార్త.**
శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మామిడికుదురు సెంటర్లో ఉన్న శ్రీ విజయదుర్గ అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం అమ్మవారి మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని విద్యార్థినీ, విద్యార్థులచే సామూహిక సరస్వతీ పూజను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆలయ అర్చకుడు చంద్రమౌళి భాస్కరశర్మ విద్యార్థులచే సరస్వతీ దేవి పూజ చేయించారు.ఈ సందర్భంగా పాయసం సత్తిబాబు,ఇంటి మహేంద్ర,అప్పన బాలాజీ ల ఆర్ధిక సహాయంతో పూజల్లో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులందరికీ పుస్తకాలు,పెన్నులు,సరస్వతీ దేవి చిత్ర పటాలను అందించారు. అధిక సంఖ్యలో విద్యార్థులు పూజల్లో పాల్గొనడంతో ఆలయ ప్రాంగణ మంతా కోలాహలంగా మారింది.

## ఒక్కొక్క డ్వాక్రా గ్రూప్ కి 10 లక్షల రుణం మంజూరు చేయాలి..

### ఎమ్మెల్యే గొల్లపల్లి



**యానాం, అక్టోబర్ 20, ప్రభాతవార్త**
యానం నియోజకవర్గం యానాంలో గల అన్ని డ్వాక్రా గ్రూపులకు రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. ఈ మేరకు పుదుచ్చేరిలో డి.ఆర్.డి.ఏ.అర్బన్ డవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ను కలిసినట్టు తెలిపారు. గతంలో గ్రూపుకు ఐదు లక్షలు చొప్పున రుణాలు మంజూరు చేశారని, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఒక్కో గ్రూపుకు 10 లక్షలు చొప్పున రుణాలు మంజూరు చేసే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ ను కోరినట్టు ఆయన తెలిపారు. గతంలో 23 గ్రూపులకు రుణాలు మంజూరు చేయడం జరిగిందని, ప్రస్థుతం 438 గ్రూపులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని కోరినట్టు తెలిపారు. రుణాలు కోసం డ్వాక్రా మహిళలు ఎప్పటినుంచో ఎదురు చూస్తున్నారని, త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డైరెక్టర్ ను కోరగా సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. అతి త్వరలోనే డ్వాక్రా మహిళలకు రుణాలు మంజూరు చేసే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని డైరెక్టర్ హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే గొల్లపల్లి తెలిపారు.

## 2 5 కోట్ల అలంకరణలో మహాలక్ష్మీ దేవిగా వాసవీ మాత



**అమలాపురం టౌన్, అక్టోబర్ 20 ప్రభాతవార్త.**
2 కోట్ల 50 లక్షల రూపాయల కొత్త కరెన్సీ నోట్లతో శ్రీ మహాలక్ష్మి దేవిగా దర్శనం ఇచ్చిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి. దేవి నవరాత్రుల మహోత్సవములలో భాగంగా అమలాపురం మెయిన్ రోడ్డులో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారు శుక్రవారం శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో 2 కోట్ల 50 లక్షల రూపాయల కొత్త కరెన్సీ నోట్లతో గర్భాలయము అంతరాలయము ముఖమండపములలో అలంకరణ తో భక్తులకు దర్శనం ఇచ్చారు . ఈ కార్యక్రమం శ్రీ కన్యకా పరమేశ్వరీ వైశ్య సంఘ ఉత్సవ కమిటి సభ్యులు శ్రీ వాసవీ మాత ను మహా లక్ష్మీ దేవి అమ్మ వారు గా కొత్త రూపాయ నోట్లను శ్రమ తో ప్రత్యేక అలంకరణ తో తీర్చిన విధానం పలువురిని అబ్బుర పరిచింది. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ 40 లక్షల తో ప్రారంభించిన ఇప్పటికి ఇంత పెద్ద మొత్తంలో అలంకరణ చేసి సేవ చేసుకోవడం పూర్వ జన్మ సుకృతం గా భావిస్తున్నామన్నారు. మహాలక్ష్మి అమ్మ వారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకుని పారవశ్యం చెందారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు నందిపాటి శ్రీనివాస్, నూలు రమేష్, వరదా సూరిబాబు

## అక్టోబర్ 26న అధికారులు అందుబాటులో ఉండాలి

### జిల్లా కలెక్టర్ మాధవీలత



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 20 (ప్రభాతవార్త):**
అక్టోబర్ 26వ తేదీ గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తూర్పుగోదావరి జిల్లా పర్యటన నేపథ్యంలో ముందస్తు అనుమతి లేకుండా ఎవ్వరూ సెలవులపై వెళ్లరాదని జిల్లా కలెక్టర్ కే మాధవి లత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు .ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంలో స్థానికంగా జిల్లాలో ఒక ప్రవేటు కార్యక్రమంలో పాల్గొననున్న దృష్ట్యా జిల్లా లో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు

## ఘనంగా సరస్వతి పూజ



**గండేపల్లి అక్టోబర్ 20 (ప్రభాతవార్త):**
దేవీ నవరాత్రులు పురష్కరించుకుని శుక్రవారం మూల నక్షత్రము కావడంతో సరస్వతి దేవి అమ్మవారి పూజలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు సరస్వతి అమ్మవారికి కుంకుమార్చన చేసి పూజించారు.పురోహితులు వైష్ణవదాసు నాగేశ్వరరావు ఆద్వర్యంలో పూజలు నిర్వహించారు.















## సర్వవరం పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ

### పాల్గొన్న జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్





**కాకినాడ రూరల్, అక్టోబర్ 20(ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్ .సతీష్ కుమార్ వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం సర్పవరం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. సి ఐ ఆకుల మురళీకృష్ణ పుష్పగుచ్చం తో స్వాగతం పలికారు. స్టేషన్ హౌస్ అధికారితో మాట్లాడుతూ పాత కేసుల దృష్టి సారించి దర్యాప్తు వేగంగా పూర్తి చేసి చార్జ్ షీట్ దాఖలు చేయాలని,ఎన్ బి డబ్ల్యు జారీ అయినా ముద్దాయిల మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పలు కేసులలో సీజ్ చేసిన ఆస్తులను భద్రపరిచే ఈ -మల్కాన వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలనికొన్ని సూచనలు, సలహాలు చేశారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. స్టేషన్ లో ఉన్న అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ చేశారు. ఎస్ ఐ మురళీకృష్ణ, రైటర్ నాగేశ్వరరావు, రామకృష్ణ, ఏడుకొండలు, సతీష్ సుబ్రమణ్యం పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.


పత్రికా రంగంలో దినదినాభివృద్ధి చెందుతున్న జాతీయ దినపత్రిక "వార్త"కు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కోటిపల్లి ఉమా సతీష్
సర్పంచ్ కొవ్వాడ గ్రామ పంచాయితీ

బి. సత్యన్నారాయణ
సెక్రటరీ ఇంద్రపాలెం గ్రామపంచాయితీ

జి. రమేష్ బాబు
సెక్రటరీ చీడిగ గ్రామ పంచాయితీ

A. Ravi Kumar
D.E.E.
Irrigation Sub Division
Kakinada











## భువనేశ్వరికి సంఘీభావం తెలిపిన పలువురు నేతలు



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 20 (ప్రభాతవార్త):**
నారా భువనేశ్వరికి పలువురు టీడీపీ నేతలు, వివిధ వర్గాల ప్రజలు సంఘీభావం తెలిపారు. శ్రీకాకుళం, నెల్లిమర్ల, విజయనగరం, గోపాలపురం, చిత్తూరు, నగరితో పాటు ఇతర ప్రాంతాల నుండి వచ్చి భువనేశ్వరికి తమ మద్దతు తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టుతో ప్రభుత్వాన్ని ప్రజలు తప్పుబడుతున్నారని, అరెస్టు చేసి ఆరు వారాలవుతున్నా ఆధారాలు చూపించడంలేదన్న చర్చ ప్రజల్లో ఉందన్న విషయాన్ని భువనేశ్వరి దృష్టికి తీసుకొచ్చారు.భువనేశ్వరిని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే ఎస్.సీ.వీ.నాయుడు, పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవీబీ రాజేంద్రప్రసాద్, వివిధ జిల్లాల నుండి సర్పంచులు, తదితరులు ఉన్నారు.

**నారా భువనేశ్వరి ప్రత్యేక పూజలు**
శుక్రవారం ఉదయం రాజమండ్రిలోని ఉమామార్కండేయేశ్వర స్వామి, దేవీ చౌక్ లోని బాలత్రిపుర సుందరాదేవిని భువనేశ్వరి దర్శించుకున్నారు. దర్శన అనంతరం ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బుచ్చయ్య చౌదరి, నిమ్మకాయల చిన్నరాజప్ప, రాష్ట్ర కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





















Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

## శ్రీశక్తి పీఠంలో మంత్రి ఆర్.కె.రోజా



**రామచంద్రపురం, అక్టోబర్ 20 ప్రభాతవార్త:** రాయలచెరువు సమీపంలో వెలసియున్న శ్రీ శక్తి పీఠాన్ని శుక్రవారం రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్.కె.రోజా సందర్శించారు. కుర్తాళం పీఠాధిపతి శ్రీసిద్ధేశ్వరానంద మహాభారతి స్వామి ఆధ్వర్యంలో దసరా మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో మాతాజీ రమ్యానంద భారతిని సందర్శించి ఆశీర్వాదం తీసుకున్నారు. పీఠం ప్రాంగణంలో వెలసియున్న మరకతశక్తి కాళీమాతను, శ్వేత వారాహిదేవిని దర్శించుకున్నారు. స్వామీజీ మంత్రికి నూతన వస్త్రాలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఠం నిర్వాహకులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## గోనెపూడి గ్రామంలో వాగులో పడి అన్నదమ్ములు మృతి

**నరసరావుపేట, (పల్నాడుజిల్లా) అక్టోబర్ 20, ప్రభాతవార్త:** మండలంలోని గోనెపూడి గ్రామంలో ప్రమాదవశాత్తు అన్నదమ్ములు ఇరువురు వాగులో పడి మృతిచెందారు. గ్రామానికి చెందిన వెలుగు చెంచయ్య - కోటేశ్వరమ్మల దంపతులకు వెలుగు మణికంఠ, నవీన్ ఇరువురు కుమారులు. వారు గ్రామంలోని వాగు వద్దకు ఆడుకునేందుకు వెళ్లారు. ప్రమాదవశాత్తు వాగులో పడి ఊపిరాడకపోవడంతో వారు మృతిచెందారు. కాగా గ్రామస్తులు వాగులో పడిన వారిని గుర్తించే సమయానికే నీటిలో ఊపిరాడక కనుమూసినట్లు కుటుంబసభ్యులు తెలియజేశారు. కాగా వారి మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సీమ రైల్వే సహకార సొసైటీ ఎన్నికల్లో 79 శాతం పోలింగ్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 20 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాలతోపాటు కర్ణాటక తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల పరిధి వరకు విస్తరించి ఉన్న గుంతకల్లు దక్షిణమధ్య రైల్వే ఉద్యోగుల సహకార పరపతి సొసైటీ పాలక మ ండలికి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం 5,585 ఓట్లకుగాను 4,426 ఓట్లు పోల్‌కాగా, మరో 202 పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలిపి గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో మొత్తం 79 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో మొత్తం 21 పోలింగ్ కేంద్రాల్లో జరిగిన పోలింగ్ వివరాలు ఇలా ఉన్నాయి. గుంతకల్లులోని సీనియర్ డిపిఓ కార్యాలయం పోలింగ్ కేంద్రంలో మొత్తం 551 ఓట్లు ఉండగా, 432 ఓట్లు పోల్ అయి 78 శాతం పోలింగ్ నమోదైంది. అలాగే ఎస్ఎంఆర్ పోలింగ్ కేంద్రంలో మొత్తం 474 ఓట్లకు గాను 307 ఓట్లు పోల్ అయి 65 శాతం పోలింగ్ జరిగింది. స్థానిక డీజిల్ షెడ్‌లో 387 ఓట్లకుగాను 348 ఓట్లు పోల్ అయి 90 శాతం పోలింగ్ నమోదైంది. సిటిటిఐ కేంద్రంలో 268 ఓట్లకుగాను 140 ఓట్లు పోల్ అయి 52 శాతం పోలింగ్ జరిగింది. యస్‌యస్ఇ/పివే కేంద్రంలో మొత్తం 279 ఓట్లకుగాను 205 ఓట్లు పోల్ అయి 73 శాతం పోలింగ్ జరిగింది. గుత్తి స్టేషన్‌లో మొత్తం 270 ఓట్లకు గాను 211 ఓట్లు పోల్ అయి 78 శాతం, డీజిల్‌షెడ్‌లో మొత్తం 433 ఓట్లకుగాను, 211 ఓట్లు పోల్ అయి 78 శాతం పోలింగ్ నమోదైంది. అనంతపురంలో మొత్తం 188 ఓట్లకు గాను 137 ఓట్లు పోల్ అయి 73 శాతం, మదనపల్లెలో 42 ఓట్లకుగాను 37 ఓట్లు పోల్ అయి 88 శాతం, పాకాలలో మొత్తం 83 ఓట్లకుగాను 60 ఓట్లు పోల్ అయి 72 శాతం, తిరుపతిలో మొత్తం 260 ఓట్లకుగాను 208 ఓట్లు పోల్ అయి 80 శాతం, సిఆర్ఎస్ తిరుపతిలో మొత్తం 465 ఓట్లకుగాను 418 ఓట్లు పోల్ అయి 90 శాతం పోలింగ్ నమోదైంది. రేణిగుంటలో మొత్తం 402 ఓట్లకుగాను 285 ఓట్లు పోల్ అయి 71 శాతం, ముద్దనూరులో 145 ఓట్లకుగాను 104 ఓట్లు పోల్ అయి 72 శాతం, కడపలో మొత్తం 249 ఓట్లకుగాను 168 ఓట్లుపోల్ అయి 67 శాతం, నందలూరులో మొత్తం 215 ఓట్లకుగాను 150 ఓట్లు పోల్ అయిన 70 శాతం పోలింగ్ జరిగింది. యాద్గీర్‌లో మొత్తం 213 ఓట్లకుగాను 158 ఓట్లు పోల్ అయి 74 శాతం, రాయచూరులో మొత్తం 313 ఓట్లకుగాను 246 ఓట్లు పోల్ అయి 79 శాతం, ఆధోనిలో మొత్తం 128 ఓట్లకుగాను 97 ఓట్లు పోల్ అయి 76 శాతం, డోన్‌లో మొత్తం 154 ఓట్లకుగాను 108 ఓట్లు పోల్ అయి 70 శాతం, జమ్మలమడుగులో మొత్తం 66ఓట్లకుగాను 54 ఓట్లు పోల్ అయి 88 శాతం ఓట్లు పోల్ అయ్యాయి.

## రాష్ట్రంలో సమగ్ర భూసర్వే విధానం బాగుంది : అస్సాం అధికారి గొట్మారె

**విజయవాడ, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** మన రాష్ట్రంలో జరుగుతున్న సమగ్రభూసర్వే విధానం భావితరాలకు సైతం మార్గదర్శిగా ఉందని అస్సాం ల్యాండ్ రికార్డ్స్, సర్వేడైరెక్టర్, పరిపాలనాసంస్కరణలు, శిక్షణశాఖ కార్యదర్శి కంతను పి.గొట్మారె కొనియాడారు. రాష్ట్రంలో జరుగుతున్న భూముల సర్వే విధానాన్ని అధ్యయనం చేసేందుకు రాష్ట్రానికి వచ్చిన ఆయన గత రెండురోజులుగా క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వేవిధానాన్ని పరిశీలించారు. శుక్రవారం విజయవాడలోని సర్వేసెటిల్‌మెంట్ భూరికార్డుల కమిషనర్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. రాష్ట్రసర్వేసెటిల్‌మెంట్, భూమిరికార్డుల కమిషనర్ సిద్ధార్థజైన్, అదనపు సంచాలకులు గోపాలకృష్ణలతోకలిసి కమిషనర్ కార్యాలయంలోని సెంట్రల్ క్వాలిటీ చెక్ ల్యాబ్‌ను గొట్మారెకు చూపించి అక్కడ జరుగుతున్న రికార్డుల తనిఖీ విధానాన్ని ఆయనకు వివరించారు. విభిన్నస్థాయిల్లో జరుగుతున్న నాణ్యతాప్రమాణాల తనిఖీపట్ల గొట్మారె ప్రత్యేక ఆసక్తి కనపరచారు. సిద్ధార్థజైన్ రాష్ట్రంలో దశలవారీగా జరుగుతున్న రీసర్వే పురోగతిని గొట్మారెకు వివరించారు. సర్వేప్రాజెక్టులో కీలకఅంశాలుగా ఉన్న మీభూమి పోర్టల్, రీసర్వే ఎండ్‌టుఎండ్ ప్రాసెస్, సర్వేకోసం విలేజ్ సర్వేయర్ల నియామకం, రీసర్వే బృందాల మోహరింపు, కార్స్ నెట్ వర్క్, ఓఆర్ఐల ఉత్పత్తి, వెక్టరైజేషన్, గ్రౌండ్ ట్రూథింగ్, గ్రౌండ్‌వెరిఫికేషన్ ప్రక్రియ, వివాదాల పరిష్కర యంత్రాంగం, రీసర్వేరికార్డుల జనరేషన్ తదితర అంశాలను సిద్దార్ధజైన్ వివరించారు. ఈకార్యక్రమంలో సంయుక్త సంచాలకులు ప్రభాకరరావు, సర్వేఅకాడమీ వైస్‌ప్రిన్సిపాల్ కుమార్, కాకినాడ ప్రాంతీయ సంయుక్తసంచాలకులు కెజియా.కుమారి.

స్పెషల్ ఆఫీసర్ ఉదయభాస్కర్, సెంట్రల్ సర్వే ఆఫీస్ సహాయసంచాలకులు శ్రీనివాసరెడ్డి, ప్రాజెక్టుడైరెక్టర్ యం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి నిరోధకుడు చంద్రబాబు : మంత్రి పెద్దిరెడ్డి

**చౌడేపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** రాష్ట్రాభివృద్ధి నిరోధకుడు, ప్రజాసంక్షేమ పథకాల ఆకంటకుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విమర్శించారు. బోయకొండ గంగమ్మకు ఆయన పట్టు వస్త్రాలందించినంతరం గంగాపురంలో నూతన ధర్మకర్తల మండలి సభ్యుల అభినందన సభ ఏర్పాటు చేసారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పతంలో పయనిస్తోందన్నారు. ఓర్వలేని చంద్రబాబు నాయుడు కోర్టులకెళ్ళి కేసులు బనాయించి పనులు అడ్డుకొంటున్నాడన్నారు. ప్రతి ఇంటికీ నీరందించాలనే సంకల్పంతో ముందుకు వెళుతున్నామన్నారు. ఈప్రాంత నీటి కష్టాలను చూసిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి 3రిజర్వాయర్లు మంజూరు చేయించి పనులు చేపట్టామనీ, అయితే వాటిని అడ్డుకొనే క్రమంలో చంద్రబాబు కేసులు పెట్టారన్నారు. త్వరలో కేసులు తొలగిపోయి పనులు ప్రారంభించి మంచినీరు, సాగునీరు కొరతను అధిగమిస్తామన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు బూటకపు హామీలతో వస్తారనీ, అతని జిమ్ముక్కులను ప్రజలు తిప్పికొట్టాలన్నారు. ఎన్నికల హామీలను నిలబెట్టుకోవడంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ముందుంటారన్నారు. ఆయన్ను మరలా ముఖ్యమంత్రిగా ప్రజలు ఎన్నుకొని మరింతగా అభివృద్ధి చెందేలా చూద్దామని ఆయన పిలుపునిచ్చారు. వైకాపా ప్రభుత్వానికి ముందు పుంగనూరు అభివృద్ధి తర్వాత ఏమి చేశామో అందరికీ తెలుసన్నారు. రాగల 40యేళ్ళ అభివృద్ధిని 4యేళ్ళల్లో చేశామనీ, మిగిలిపోయిన పనులు ఎన్నికల్లోపు చేసి చూపిస్తామన్నారు. పుంగనూరుకు బైపాస్, ఆర్టీసీ డిపో, ప్రతి గ్రామానికి తారు, సిమెంట్ రోడ్లు వంటి పనులు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలచిపోయామన్నారు. శక్తిక్షేత్రం బోయకొండ, అగస్తీశ్వరస్వామి ఆలయం, రాజనాలబండ, చౌడేపల్లిలోని మృత్యుంజయేశ్వరాలయం, వేణుగోపాలస్వామి ఆలయం వంటి చరిత్రగల ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళుతున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి నిరోధకులకు తగని గుణపాఠం చెప్పి వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా నిలబెట్టి రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి దిశగా పయనించేలా చూడాలన్నారు. చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డెప్ప, తంబళ్ళపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, జడ్పీ ఛేర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్, వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, రాష్ట్ర జానపద కళల అభివృద్ధి కార్పోరేషన్ ఛేర్మన్ కొండవీటి నాగభూషణం, రాష్ట్ర దృశ్యకళలు అకాడమీ సభ్యుడు కూరపర్తి అంజిబాబు, పికెఎం హుడా ఛేర్మన్ వెంకట్రెడ్డి, బోయకొండ ఛేర్మన్ నాగరాజరెడ్డి, జడ్పీటీసీ నడింపల్లి దామోధర్‌రాజు, రాష్ట్ర పాల ఏకరిల కార్పోరేషన్ సభ్యుడు లడ్డు రమణ, చౌడేపల్లి, పుంగనూరు ఎంపిపిలు గాజుల రామ్మూర్తి, అక్కిసాని భాస్కర్‌రెడ్డి, నాయకులు మిద్దింటి శంకరనారాయణ, కృష్ణమూర్తి, చంద్రారెడ్డి యాదవ్, తొండా శ్రీరాములు, బోయకొండ రఘు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## శివయ్యసేవలో వివియస్ లక్ష్మణ్

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 20 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం రద్దీ ఓ మోస్తరుగా ఉంది. అతిధులు ఁకూడా గణనీయంగా వచ్చారు.అధికారికంగా దేవస్థానం అందించిన సమాచారం మేరకు 20వేల మంది భక్తులు దర్శించుకున్నారు. తిరుమలేశుని సన్నిధిలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నా భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గింది.వరుస సెలవుల సందర్భంగా వచ్చే భక్త జనులు కూడా రాలేదు.దాంతో వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్లను సుదర్శనం చేసుకున్నారు. శుక్రవారం ప్రముఖ మాజీ క్రికెటర్ వివియస్ లక్ష్మణ్ కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.అమ్మవారికి శుక్రవారం సందర్భంగా బంగారు చీర అలంకారం చూపరులకు వేయి కళ్ళు చాలవన్నట్లు తీర్చి దిద్దారు.అధికారికంగా అందించిన సమాచారం మేరకు రాహుకేతుదోష నివారణ పూజలు 1921 జరిగాయి ఇక అభిషేకాలు ఁకూడా పరిమితంగా ఉండటంతో భక్తులు సుదర్శనం చేసుకున్నారు. స్వామి అమ్మవార్ల అభిషేకాలు 38 జరిగాయి.అలాగే ఏకాదశ రుద్రాభిషేకాలు 20జరిగినట్లు పేర్కొన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులకు భక్తి పారవశ్యం కల్పించుటకు దసరా సందర్భంగా అమ్మవారి గర్భగుడి ఎదురుగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ఇట్టే ఆకట్టుకుంటుంది. ఒక్కొక్క రోజు ఒక్కొక్క అలంకారంతో బొమ్మల కొలువు రూపొందించటంతో భక్తులు భక్తి భావంతో దర్శించుకుంటున్నారు. అంతేకాక మూల విరాట్లు జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారుకు బంగారుచీర అలంకారం వజ్రకిరీటం కన్నులుమిరుమిట్లు గొల్పుతుంది. ఇక ఆలయంలోని బెజవాడ కనకదుర్గమ్మ విగ్రహం వద్ద అలంకారాలు అకట్టుకుంటున్నాయి.దసరా సందర్బంగా ఆలయానికి నిత్య కళ్యాణం పచ్చతోరణం అన్నట్లు మామిడి చెట్లు, అరటిచెట్లతో ముస్తాబు చేసారు.



## కాత్యాయని అలంకారంలో జ్ఞాన ప్రసూనాంబ నవరాత్రి ఉత్సవాలతో ఆలయాల్లో సందడి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 20 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పండగలు సంబరాల్ని నింపుతున్నాయి. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో అమ్మవారు జ్ఞాన ప్రసూనాంబ దేవిగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. శుక్రవారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జ్ఞాన ప్రసూనాంబ దేవిని కాత్యాయని అలంకారం నిర్వహించారు.ఈ అలంకారం భక్తుల్ని ఇట్టే ఆకట్టుకునేటట్లు తీర్చి దిద్దారు. ఇక్కడ వెలసిన దేవేరి శివయ్యకొసం తపస్సు చేసి జ్ఞానాన్ని పొందిందికాబట్టి జ్ఞాన ప్రసూనాంబగా వెలసి భక్తుల మనోరధాన్ని తీర్చుతున్నారు. శుక్రవారం ఉదయం రాహుకాల సమయంలో దేవి ఆలయాలు మహిళా భక్తులతో కిట కిట లాడాయి.కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయానికి వేకువజాము నుంచి భక్తులు బారులు తీరారు. పట్టణ నలుమూలల నుంచి మహిళలు ముత్యాలమ్మగుడివీధి, పిట్టలవారి సందు మార్గంలోంచి కొండపైకి చేరుకున్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. పిండిదీపాలను వెలగించారు. అమ్మవారికి విశేష అలంకారాలు జరిపారు. ఈ ఏడాది ఉత్సవాలకు సంబందించి ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులు, సిబ్బంది, అర్చకులకు స్పష్టమైన ఆదేశాలు జారి చేసారు. వచ్చిన భక్తులు దర్శనం చేసుకునేందుకు వీలు కల్పించటమే కాకుండా సకల సదుపాయాలు కల్పించాలన్నారు.ఆలయంలోనే కాకుండా అనుంబంధంగా కూడా పలు ఆలయాలు వెలసి ఉన్నాయి. ఇక్కడ దసరా నవరాత్రి ఉత్సవాల సందర్బంగా విశేష అలంకారాలు నిర్వహిస్తున్నారు. పోటీలు పడి అలంకారాలు జరుపుతున్నారు. ఆలలయానికి అనుబంధంగా ముత్యాలమ్మ ఆలయం ఏడు గంగమ్మల ఆలయం అలాగే కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయాలు ఉన్నాయి. పూర్వ కాలం నుంచి దసరా ఉత్సవాలంటే కనకాచలంపై వెలసి దుర్గమ్మ ఆలయమే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు గుర్తింపు.ఇక్కడ 9 రోజులపాటు ఉత్సవాలను నిర్వహించటం ఆనవాయితి. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో నియమించిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి అనుబంధంగా ఉన్న ఆలయాలకు మహాకుంభాభిషేకం నిర్వహిస్తున్నారు. సాధారణంగా 12 సంవత్సరాలకొక మారు నిర్వహించాల్సిన మహాకుంభాభిషేకాలు శాస్త్ర ప్రకారం నిర్వహించటం లేదు.ఈ దుస్థితిని గుర్తించిన ప్రస్తుత శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి,ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రతి ఆలయానికి మహాకుంభాభిషేకం నిర్వహించాలని నిర్ణయించి నూతనత్వాన్ని కల్పించారు. ఈ ఏడాది నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహిళల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేసారు.ఉత్సవాలకు భారీ ఎత్తున మహిళలు హాజరై మొక్కులు తీర్చుకుంటున్నారు.ఇక ముత్యాలమ్మగుడి వీధిలని ముత్యాలమ్మ ఆలయంలోనూ, ఏడుగంగమ్మలు వెలసిన ఆలయాల్లో విశేష పూజలు నిర్వహిస్తున్నారు.



## సబ్ జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్‌లో ఆంధ్ర జట్టు విజయకేతనం

### 24 రాష్ట్రాలు పాల్గొన్న జాతీయ స్థాయి పోటీల్లో ఛాంపియన్‌షిప్ కైవసం రన్నర్స్‌గా నిలిచిన బాలికల జట్టు -జాతీయ స్థాయిలో రాణిస్తున్న రాష్ట్ర క్రీడాకారులు



**నగరి, అక్టోబరు 20 ప్రభాతవార్త:** జాతీయ స్థాయి సబ్ జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో బాలుర విభాగంలోను, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ పోటీల్లోను ఆంధ్ర జట్టు విజయకేతనం ఎగురవేసి ఛాంపియన్‌షిప్‌ను గోల్డ్ మెడల్స్‌ను కైవసం చేసుకుంది. జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి బాలాజీ శుక్రవారం వివరాలను వెల్లడించారు. బాల్ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు ప్రతి ఏడాది నిర్వహించే పోటీల్లో భాగంగా ఈ ఏడాది ఛత్తీష్‌ఘడ్ బిలాయ్‌లోజాతీయ స్థాయి పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నెల 15 తేదీ నుంచి 19 తేదీ వరకు నిర్వహించిన ఈ పోటీల్లో 24 రాష్ట్రాలకు చెందిన జట్లు పాల్గొన్నాయన్నారు. తొలి నుంచి ప్రతిభను కనబరస్తూ అన్ని జట్లు ఓడిస్తూ ఫైనల్‌కు చేరుకున్న జట్టు ఫైనల్స్‌లో తెలంగాణ జట్టును ఓడించి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుందన్నారు. అలాగే డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లోను ఆంధ్ర జట్టు ఛాంపియన్ అయిందన్నారు. బాలికల జట్టు ప్రతిభను చాటి ఫైనల్‌కు చేరుకున్నా తమిళనాడు జట్టుతో ఓటమిపాలవడంతో రన్నర్‌గా నిలిచిందన్నారు. క్రీడలకు, క్రీడాకారులకు అత్యంత ప్రోత్సాహం లభిస్తుండడంతో ఈ సాధన సాధ్యమైందన్నారు. ఛాంపియన్‌గా నిలిచిన బాలుర రాష్ట్ర జట్టులోను, రన్నర్‌గా నిలిచిన బాలికల రాష్ట్ర జట్టులోను ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరచారు. జిల్లా నుంచి బాలుర విభాగంలో చిత్తూరు జిల్లా, నగరి పట్టణానికి చెందిన కె.సి.తేజేష్, బాలికల విభాగంలో తిరుపతి జిల్లా పెళ్ళకూరు మండలం అక్కగారిపేటకు చెందిన ఆర్.ప్రశాంతి రాష్ట్రజట్టులోస్థానం పొంది జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిభకనబరచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. జాతీయస్థాయిలో నిర్వహించిన పోటీలో అత్యంత ప్రతిభ కనబరచి ఛాంపియన్ షిప్ సాధించిన ఆంధ్ర, రాష్ట్ర జట్టుకు రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి రోజా ప్రశంసలు అందజేశారు. రాష్ట్ర క్రీడాకారులు ఇతర రాష్ట్రాల వారికంటే ముందంజలో ఉంటారని నిరూపించారన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలి




నగరిలో దీక్ష చేస్తున్న ఉపాధ్యాయులు

**నగరి, అక్టోబరు 20 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు నగరి డివిజన్ పరిధిలోని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరవధిక దీక్ష శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అధికారం చేపట్టిన ఒక్క వారంలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ప్రతిపక్షనేతగా హామీ ఇచ్చినటువంటి ముఖ్యమంత్రి ప్రస్తుతం తన హామీ నిలబెట్టుకోవాలని పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని ఉద్యోగ ఉపాధ్యాయ భవిష్యత్‌కు అత్యంత ప్రమాదకరంగా ఉన్నటువంటి సీపీఎస్, జీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఉద్యోగ ఉపాధ్యాయ భవిష్యత్‌కు భరోసా కల్పించాలని దీక్షలో పాల్గొన్న పలువురు నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల్లో హామీ ఇవ్వని పలు రాష్ట్రాలు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రస్తుతం పునరుద్ధరిస్తున్నాయి. ఇటువంటి సందర్భంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులకు ఆమోదయోగ్యం కానటువంటి, విధి విధానాలు కూడా లేనటువంటి జీపీఎస్ విధానాన్ని ప్రస్తుతం అమలు చేయకుండా ఆపి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని గట్టిగా కోరడం జరిగింది. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తే భవిష్యత్‌లో అంటే రాబోయే వంద సంవత్సరాల్లో పెన్షనర్లకై ఖర్చు పెట్టేటువంటి ప్రభుత్వ వ్యయం భారీగా పెరిగి అది ఆర్థిక సంక్షోభానికి దారి తీస్తుందని ఇప్పుడు ఉన్న ప్రభుత్వం నేతలు మోసపూరితమైనటువంటి ప్రకటనలు చేస్తున్నారు ఇది ఉద్యోగ ఉపాధ్యాయులు ఖండిస్తున్నారు. 2024 జరగబోయే ఎన్నికల్లో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేటటువంటి పార్టీలకే ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలు పూర్తి మద్దతు ఇస్తుందని ఓట్ ఫర్ ఓపీఎస్ నినాదంతో ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబ సభ్యులు కలసి ముందుకు వెళ్తారని ప్రస్తుత ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎన్.మణిగండన్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.కుప్పరాజు, కె.వంశీకృష్ణ, నగరి మండల కామ్రేడ్స్ మాసిలామణి, యువరాజు, హరిదాసు, ఆనందయ్య, షణ్ముగం, ఎస్.గాయత్రి, బి.జె.సురేష్‌బాబు, విజయ కుమార్, మణి, ఇక్బాల్, పి.ప్రకాష్, నింద్ర మండల కామ్రేడ్స్ భువనేశ్వరి విజయపురం మండలం కామ్రేడ్స్ సి.రవి, కె.రూబెన్, టి.ఎన్.జనార్ధన్, చంద్రకళ, పి.సుధ, రామకృష్ణ, జి.సురేష్‌బాబు, ఎం.జి.సురేష్, పూర్ణచంద్ర, నగరి డివిజన్ పరిధిలోని యూటీఎఫ్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ అంతటా వైఎస్సార్సీకి అనుకూలంగా ఉంది

### -జగన్మోహనరెడ్డి పరిపాలనలో ప్రతి ఇంటికి మేలు జరిగింది : ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ అంతటా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉందని, ప్రతి ఇంటికి మేలుచేసిన ఘనత కేవలం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి మాత్రమే దక్కుతుందని ప్రభుత్వవిప్, టిటిడి పాలక మండలి సభ్యులు, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని బి కన్వెన్షన్ హాలులో శుక్రవారం జరిగిన వైఎస్ఆర్‌సిపి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కుల, మత, ప్రాంత పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికి మేలు చేసే విధంగా సిఎం జగనన్న పరిపాలన కొనసాగుతోందని, ప్రజలకు ఆయనపట్ల గల సదభిప్రాయాన్ని ప్రతి కార్యకర్తల ప్రతి ఇంటికి తీసుకువెళ్ళి రాబోవు ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చెయ్యాలని ఉదయభాను కోరారు. సిఎం సహకారంతో జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిపథంలో నడిపిస్తున్నామన్నారు. అయినప్పటికీ అభివృద్ధి పనులు జరుగుతుంటే ఓర్వలేక, మంచిపేరు వస్తుందేమోనన్న భయంతో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ వారు అభివృద్ధి పనులకు అడ్డుపడుతూ కోర్టుల్లో పిటీషన్లు వేస్తున్నారని ఆరోపించారు. ఎవరు ఎన్ని రకాలుగా అడ్డుపడినా అభివృద్ధి పనులను అమలుచేస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రజల చిరకాల వాంఛగావున్న పాసింజర్ రైలు గురించి ఢిల్లీ వెళ్ళి అక్కడ రైల్వేశాఖ మంత్రిని, రైల్వేశాఖ చైర్మన్‌లతో మాట్లాడి అతి త్వరలో పాసింజర్ రైలు ఏర్పాటుకు తాము చేసిన కృషి ఫలిస్తోందని సంతోషం వ్యక్తం చేశారు. పర్యాటక కేంద్రంగా ఊరచెర్వును రూ.5 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని, రూ.75 లక్షలతో షాదీఖానా ఏర్పాటు, రూ.2.50 కోట్లతో టిటిడి కళ్యాణ మండప నిర్మాణం, రూ.14 కోట్లతో ఫోర్‌లైన్ నిర్మాణం, రూ.3 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి, రూ.1 కోటితో రెండు నూతన అర్బన్ హెల్త్ సెంటర్ల ఏర్పాటు ఇప్పటికే జరిగిందన్నారు. పెనుగంచిప్రోలు మండలంలో మూడు కోట్లతో మంచినీటి పైపులైన్ ఏర్పాటుచేసి ప్రతి ఇంటికి పంపులు మంజూరు చేస్తున్నామన్నారు. వత్సవాయి మండలంలో రూ.4 కోట్లతో మంచినీటి పైపులైన్లు ఏర్పాటుచేస్తున్నామన్నారు. వైఎస్ఆర్‌సిపి రీజనల్ కో-ఆర్డినేటర్, ఎంఎల్‌సి మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా పార్టీకి అనుకూలంగా ఉండటం వలన అక్కడ జగనన్నను, ఇక్కడ ఉదయభానును మంచి మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకుల మధ్య చిన్నచిన్న అభిప్రాయబేధాలు ఉండటం సహజమేనని వాటిని చర్చల ద్వారా పరిష్కరించుకుని అందరూ కలిసి పార్టీ విజయానికి పాటుపడాలని విజ్ఞప్తిచేశారు. కాగా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, యార్డు చైర్మన్ మానేపల్లి నాగబ్రహ్మం, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. పట్టణంలో విప్ ఉదయభాను ఏర్పాటుచేసిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమంలో శుక్రవారానికి 80వ రోజుకు చేరుకోగా 850 మంది పేదలు, అనాధలు, నిరాశ్రయులు, కార్మికులు భోజనంచేసి ఆకలి తీర్చుకున్నారు.



వైఎస్ఆర్‌సిపి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

## బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

### హైదరాబాద్ నుంచి మహారాష్ట్రకు స్మగ్లింగ్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త :** హైదరాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు రేషన్ బియ్యం స్మగ్లింగ్ ఆగడం లేదు. నగరంలోని పలు ప్రాంతాల నుంచి తక్కువ ధ రకు సేకరించిన రేషన్ బియ్యాన్ని జహీరాబాద్‌లో దాచవుంచి అక్కడి నుంచి ఎక్కువ ధరకు మహారాష్ట్రలో అమ్ముతున్న వైనం ఇది. ఇద్దరు వ్యక్తులు ఈ గోల్‌మాల్ వ్యవ హారానికి పాల్పడుతుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టుచేశారు. ఈ సందర్భంగా 23,500 కిలోల రేషన్ బియ్యం బస్తాలతో పాటు దీనిని తరలిస్తున్న ఇద్దరు నేరగాళ్ల తో పాటు లారీని కూడా జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ఓల్డ్ మలక్‌పేట్‌కు చెందిన మహమ్మద్ ఇమ్రాన్ (30) ఓ రౌడీషీటర్. రేషన్ బియ్యం స్మగ్లింగ్‌లో ఆరితేరిన ఇతనిపై ఇప్పటికే అనేక కేసులున్నాయి. స్థానికంగా పాన్ షాప్‌ను నిర్వహించే ఇ తను ఇదే సమయంలో రేషన్ బియ్యం స్మగ్లర్‌గా ఆరితేరాడు. మలక్‌పేట్‌తో పాటు చుట్టుపక్కన గల ప్రాంతాలలో మురికివాడల ప్రజల నుంచి కిలో ఏడు రూపాయల చొప్పున రేషన్ బియ్యం కొని దానిని జహీరాబాద్‌లోని ఓ గోదాములో దాచి వుంచే వాడు. ఆ తరువాత ఇదే బియ్యాన్ని 30 రూపాయలకు కిలో చొప్పున అమ్ముతుంటా డు. ఈ బియ్యాన్ని మహారాష్ట్రలోని నాండేద్‌కు చెందిన సమద్ బేగ్ అమీర్ బేగ్ (22) అనే మరో స్మగ్లర్ కొనేవాడు. ఇతను ఈ బియ్యాన్ని మహారాష్ట్రలో మరింత ఎక్కు వ ధరకు అమ్ము తుంటాడు. కాగా ఇమ్రాన్ కొన్ని రోజులుగా ఆయా ప్రాంతాల మురికి వాడల నుంచి 23వేల 500 కిలోల రేషన్ బియ్యాన్ని ఖరీదు చేశాడు. ఈ బియా ్యన్ని ఒక లారీలో లోడ్ చేసి జహీరాబాద్‌కు తరలిస్తుండగా సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ నేతృత్వంలోని పోలీసు బృందం, పౌర సరఫరాల విభాగం అధికారులు గురువారం రాత్రి మలక్‌పేట్ వద్ద దాడిచేసి పట్టుకున్నారు.




టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పట్టుబడిన రేషన్ బియ్యం, ఇద్దరు స్మగ్లర్లు

# ఇజ్రాయెల్‌లో ఇండియన్ సూపర్ ఉమెన్..



బతికి ఉంటే బలుసాకు తిని బతకవచ్చు. అనుకునే భయానక పరిస్థితుల్లో ఉండి కూడా, తమకు ఏమైనా ఫరవాలేదు. నిస్సహాయులైన వృద్ధదంపతులకు ఏమీ కాకూడదని వారిని కంటికి రెప్పలా కాపాడారు ఇజ్రాయెల్‌లో హోమ్ నర్స్‌లుగా పనిచేస్తున్న కేరళకు చెందిన సబిత, మీరా మోహన్‌లు... దక్షిణ ఇజ్రాయెల్.. గాజా సరిహద్దుకు రెండో కిలోమీటర్‌ల దూరంలో ఉన్న నిర్ ఓజ్ కిల్బట్జ్ పట్టంలో ఒక ఇంట్లో 85 సంవత్సరాల షాలిక్, 76 సంవత్సరాల రహెల్ దంపతులకు నలుగురు పిల్లలు. పిల్లలు వేరు వేరు ప్రాంతాలలో ఉంటున్నారు. రహెల్ అనారోగ్యంతో బాధపడుతోంది. ఆమెను చూసుకోవడానికి ఆ రోజు ఆ ఇంట్లో సబిత, మీరా మోహన్ అనే ఇద్దరు హోమ్‌నర్స్‌లు ఉన్నారు.

ఉదయం ఆరున్నర ప్రాంతంలో సైరన్ మోత వినిపించింది. ప్రజలు బాంబ్ షెల్టర్‌లలో తల దాచుకోవాలని చెప్పే సైరన్ అది. 'ఆ ఉదయం సైరన్ మోగేసరికి గుండెల్లో రైళ్లు పరుగెత్తాయి. సెకండ్ల వ్యవధిలో సేఫ్టీరూమ్‌లోకి వెళ్లాలి. ఇంతలో రహెల్ కుమార్తె నుంచి ఫోన్ వచ్చింది. బయట పరిస్థితి భయానకంగా ఉంది అని ఆమె చెప్పింది. మాకు ఏం చేయాలో తోచలేదు. ఇంటిముందు, వెనుక తలుపులకు తాళాలు వేసి అమ్మానాన్నలను తీసుకొని, పాస్‌పోర్ట్, డైపర్‌లు, యూరిన్ పాట్, మందులతో సెక్యూర్ రూమ్‌లోకి వెళ్లాలని ఆమె చెప్పింది. షాలిక్, అనారోగ్యంతో ఉన్న రహేల్‌ను నడిపించుకుంటూ షెల్టర్ రూమ్‌లోకి వెళ్లాం. ఈలోపే మిలిటెంట్‌లు ఇంట్లోకి ప్రవేశించారు. అద్దాలు బద్దలు కొట్టారు. వస్తువులు ధ్వంసం చేశారు. షెల్టర్‌రూమ్‌పై కాల్పులు జరుపుతున్నారు. ఐరన్ డోర్ వెనకే మా శరీరాలను గట్టిగా ఆనించి ఎన్నో గంటలపాటు నిల్చున్నాం. అదృష్టవశాత్తు ఐరన్ డోర్ ధ్వంసం కాలేదు. ధ్వంసం అయి ఉంటే ఎవరి ప్రాణాలు మిగిలేవి కావు' అంటూ ఆ భయానక ఘటనను గుర్తు తెచ్చుకుంది 39 సంవత్సరాల సబిత. కేరళకు చెందిన సబిత, మీరా మోహన్‌ల సాహసం, మానవత్వం గురించి ఢిల్లీలోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం ఇండియన్ సూపర్ ఉమెన్ అంటూ ప్రశంసించింది. ❑

నేటి అలంకరణ

# శ్రీ లలితా త్రిపుర సుందరి



" ప్రాతఃస్మరామి లలితా వదనారవిందం
బింబాధరం పృథుల మౌక్తిక శోభినాశమ్
ఆకర్ణదీర్ఘ నయనం మణికుండలాఢ్యం
మందస్మితం మృగమదోజ్జ్వల ఫాలదేశమ్"

దసరా ఉత్సవాలలో ఏడవ రోజున అమ్మవారిని శ్రీ లలితా త్రిపురసుందరీ దేవిగా అలంకరిస్తారు. త్రిపురాత్రయంలో రెండో శక్తి లలితా అమ్మవారు. దేవీ ఉపాసకు లకు ఈమె ముఖ్యదేవత. త్రిగుణాతీతమైన కామేశ్వర స్వరూపం లలిత త్రిపురసుందరీదేవి అమ్మవారు. శ్రీ పార్వతి, శ్రీలక్ష్మి, శ్రీ సరస్వతిల శక్తులతో కూడిన దివ్యశక్తులను కలిగిన మాతగా శ్రీ లలితా త్రిపురసుందరీదేవి దర్శనమిస్తుంది. పంచదశాక్షరీ మహామంత్ర అధిష్టాన దేవతగా లలిత త్రిపురసుందరిని ఆరాధిస్తారు. సకల లోకాతీతమైన కోమలత్వం కలిగిన మాతృమూర్తి ఈ అమ్మవారు. చెరుకుగడ, విల్లు, పాశాంకుశాలను ధరించిన రూపంలో కుడివైపున శ్రీలక్ష్మీదేవి, ఎడమ వైపున శ్రీసరస్వతీదేవి సేవలు చేస్తుండగా లలితాదేవి భక్తులను అనుగ్రహిస్తుంది. ఇరు ప్రక్కల లక్ష్మి సరస్వతు లను వుంచుకొని, మనం ప్రార్థించిన వెంటనే దారిద్ర్య దుఃఖాలను తొలగించి, సకల ఐశ్వార్యాభీష్టాలను ఈ అమ్మ వారు సిద్ధింపజేస్తుంది. ఈమె శ్రీవిద్యా స్వరూపిణి. సృష్టి, స్థితి, సంహార రూపిణి, కుంకుమతో నిత్యపూజలు చేసే సువాసినులకు(ముత్తైదువలు) ఈ తల్లి మాంగల్య సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది.

**అలంకారం :** అమ్మవారిని గంధపు వర్ణంతో పట్టు చీరతో అలంకరిస్తారు.
**మంత్రం:** "ఓం ఐం హ్రీం శ్రీం శ్రీమాత్రేనమః " అనే మంత్రాన్ని 108సార్లు జపించాలి. శ్రీచక్రానికి లలితా అష్టోత్తరంతో కుంకుమార్చన చేస్తూ పూజించాలి.
**నివేదన :** గారెలు నివేదన చెయ్యాలి. మాంగల్యబలం కోరుతూ సువాసినిలకు పూజ చేయ్యాలి.

-భట్టిప్రోలు నటరాజకుమార్, ప్రభాతవార్త, విజయవాడ

# అందమైన దుర్గమ్మ నగలు





శరన్నరాత్రులు అద్వితీయమైన అందం.. అమ్మది. దసరా ఉత్సవాల్లో మాత్రమే అలంకరించే ఈ నగలతో.. బెజవాడ దుర్గమ్మ అందం రెట్టింపవుతుంది. స్వర్ణకవచం, అభయముద్రలు, త్రిశూలంతో స్వర్ణకవచాలంకృత దుర్గాదేవి మెరిసిపోతుంటే, బాల త్రిపుర సుందరీదేవి బంగారు కిరీటం, ముత్యాల హారాలతో మురిసిపోతుంది. ఇక సరస్వతీదేవి రూపం.. బంగారువీణ, పగడాల హారం, వడ్డాణంతో చూడ్డానికి రెండుకళ్లూ సరిపోవు. కాసులపేరు పూలజడ ఏ రూపానికైనా ఒదిగిపోతాయి. బతుకమ్మ, దసరా అంటేనే దాండియా, గర్బా నృత్యాల కోలాహలం! ఈ నవరాత్రులూ యువతులు, మహిళలు 'దాండియా ఆటలు ఆడ.. సరదా పాటలు పాడ..' అంటూ తమ ఆటపాటలతో అమ్మవారిని ప్రసన్నం చేసుకుంటుంటారు. అయితే ఈ సరదా ఆటల్లో దాండియా స్టిక్స్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంటాయి. ఎందుకంటే చాలామంది అమ్మాయిలు సాధారణ కోలలతో పాటు వివిధ రకాలుగా అలంకరించిన దాండియా స్టిక్స్‌ని ఎంచుకోవడానికి ఆసక్తి చూపుతుంటారు. వారి అభిరుచులకు తగినట్లుగానే ఏటికేడు ఆకర్షణీయంగా ముస్తాబై అతివల మనసు దోచుకుంటుంటాయివి.
















# వెన్న ముద్దల బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో 8వ రోజైన వేపకాయ బతుకమ్మ అని పిలుస్తారు. తంగేడు, గునుగు, తదితర పూలను ఎనిమిది ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.
**ఈ రోజు నైవేద్యం :** బెల్లం దంచి, నువ్వులు, వెన్న కలుపుతారు, వాటి ముద్దలు చేస్తారు

# బరువు తగ్గడం లేదా..

కొంతమంది ఎన్ని ప్రయత్నాలు చేసినా పెద్దగా బరువు తగ్గరు.

అన్నీ సరిగ్గానే చేస్తున్నా కదా అనుకుంటారు. అందుకు గల కారణాలేంటో తెలుసుకుందామా ...

అతిగా వ్యాయామాలు చేయడమే. ఎంత చక్కటి వర్కవుటైనా.. ఇన్నిసార్లు.. ఇంతసేపు చేయాలనే నియమం ఉంటుంది. అలా కాకుండా త్వరలో బరువు తగ్గాలని మితి మీరి వర్కవుట్లు చేస్తే అనారోగ్యాల బారిన పడతారు. కాబట్టి క్రమపద్ధతిలో చేయాలి. మధ్య మధ్యలో విరామాలూ తప్పనిసరి.



**నిద్ర లేకపోవడం..** కంటి నిండా నిద్ర పోకపోతే జీవక్రియల వేగం నెమ్మదిస్తుంది. ఒత్తిడి పెరుగుతుంది. నిద్రలేమి వల్ల కూడా బరువు పెరుగుతారని పరిశోధనలు చెబుతున్నాయి. రోజులో కనీసం ఏడు నుంచి ఎనిమిది గంటల నిద్ర ఉండేలా చూసుకోవాలి. అలాగే రోజూ ఒకే సమయానికి నిద్రపోయేందుకు ప్రయత్నించాలి.

**సరిపడా తినక..** అవును మీరు చదివింది కరెక్టే. మీ శరీరానికి సరిపడా ఆహారం తీసుకోకపోతే మీ మెదడు ఇప్పటికే ఉన్న కొవ్వు నిల్వలను ఎక్కువగా ఖర్చు చేయదు. జీవ క్రియలూ మందగిస్తాయి. దాంతో కెలొరీలు ఖర్చుకావు. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు ఆహారం మానేయకుండా పోషకభరితమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని మితంగా తీసుకోవాలి.

**అతిగా తినడం..** బరువు తగ్గాలనుకునే వాళ్లు ఆహారం మీద నియంత్రణ తెచ్చుకోవాలి. ఆకలిని పెంచే జ్యూస్‌లు, కెలొరీలు ఎక్కువగా ఉండే శీతల పానీయాలు తీసుకోవద్దు. వీటికి ప్రత్యామ్నాయంగా నీళ్లు తాగండి. పోషకాలుండే ఆహారం మితంగా తీసుకోండి.

**పిండి పదార్థాలు ..** కార్బొహైడ్రేట్స్ ఎక్కువగా ఉండే బియ్యం, చక్కెర, బ్రెడ్ లాంటివి వీలైనంత వరకు తగ్గించాలి. వీటి నుంచి అందే పోషకాలు తక్కువ. అలాగే ఎక్కువ మొత్తంలో గ్లైసిమిక్ లభ్యమవుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచి బరువు తగ్గకుండా తడ్డుకుంటుంది. కాబట్టి వాటికి ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలి. ❑

# పిల్లల్లో రేచీకటి - 2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**నిర్ధారణ :** రక్త పరీక్షలు, ఎక్స్ రే, కంటి పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు.

**జాగ్రత్తలు - చికిత్స :.....** ఆరునెలల నుండి ఆరేళ్ల వయస్సు లోపు పిల్లల్లో విటమిన్ 'ఎ' లోపం లేకుండా ముందే ఆహార పదార్థాల్ని ఇవ్వాలి.

చూపులో తేడా ఉన్నప్పుడు కంటి డాక్టర్ దగ్గరకెళ్లి కంటి కండరాల పనితీరు, దృష్టి స్పష్టత, ఐబాల్ కాంతికి ఎలా స్పందిస్తుంది. కంటి ఆరోగ్యం గురించి ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.

విటమిన్ 'ఎ' డ్రాప్స్ ఎక్కువగా వాడరాదు. విటమిన్ 'ఎ' శరీరంలో ఎక్కువ కావడాన్ని హైపర్ విటమినోసిస్ 'ఎ' అంటారు. దీనివల్ల కూడా వికారం, వాంతులు, తలనొప్పి, న్యూరాలాజికల్, సమస్యలు, లివర్‌వాపు, ఎముకలు బలహీనమైన వాపురావడం, విరగడం, కన్‌ఫ్యూజన్, నోటిలో అల్సర్స్ ఏర్పడతాయి. కాబట్టి కంటి చూపు మెరుగు కాగానే విటమిన్ 'ఎ' లోపాన్ని సరిదిద్దనట్లే కాబట్టి డాక్టర్ల పర్యవేక్షణలో ఆహార పదార్థాల ద్వారా విటమిన్ 'ఎ) అందివ్వడం అన్ని విధాలా మంచిది.

అవసరాన్ని బట్టి కంటిఅద్దాలు, కాంటాక్ట్‌లెన్స్, సర్జరీ, మందులు వాడుకోవాల్సి ఉంటుంది. కారణాన్ని బట్టి చికిత్స చేయాల్సి ఉంటుంది.

ప్రెగ్నెన్సీగా ఉన్నప్పుడే తల్లికి పోషకాహార లోపం లేకుండా విటమిన్ 'ఎ' ఇవ్వగలిగితే చాలా వరకు పుట్టుకతో లోపాలు రాకుండా ఆరికట్టవచ్చు.



**హోమియో చికిత్స:** ఆర్జెంటమ్ నైట్రికం : కనురెప్పలు పుండువలె ఉండి దళసరిగ, ఉబ్బరించి ఉండి ఉదయాన అంటుకొనిపోతాయి. రేచీకటి, వెచ్చని గదిలో కన్నులు త్వరగా అలిసిపోతాయి. చూపు సరిగా కన్పించక తలనొప్పి, కండ్లు చికిలింఇ చూడడం ఉండే పిల్లకు మంచి మందు.

**రానన్క్యులస్ :** పగలు అంధ్యత్వం ఉంటుంది. కన్నుల ముందు పొగమంచు ఉన్నట్లు రాత్రిళ్ల ఉంటుంది. కనుగ్రడ్లయందు బరువుగా, పొపస్పిగా, మంటగా ఉండే వారికిది ఉపయోగపడే మందు

**సల్ఫర్ :** ..నడినెత్తిన వేడిగా ఉంటుంది. కన్నుల్లో మంట బాధ, ఎర్రబడడం, చర్మ వ్యాధులతో మురికిగా ఉండే పిల్లలు ముందుకు వంటి నడచునట్టి, కూర్చుండు నట్టి వారికిది ఉపయోగపడే మందు.

**స్ట్రమోనియం :** కన్నులు బాగా తెరుచుకొని ప్రకాశవంతంగా ఉంటాయి. కనుపాపలు చాలా పెద్దవై దేన్ని గ్రహించలేవు. చీకటిలో, ఒంటిరిగా ఉన్నప్పుడు భయంతో నడువలేరు. నిద్ర నుంచి లేవగానే భయంతో చుట్టి చూడ్డానికి కాంతికి యిష్టం లేన ట్లుం టారు. పిల్లల్ని కోప పడిన పుడు వారి కనుపాప లు పెద్దవై ఆడ్డ వస్తువులు సరిగా కనపడక అస్పష్టంగా మాట్లాడుతారు.

**ఆసిడ్ నైట్రికమ్ :** శారీరక మానసిక నీరసం, నిద్రలేమి బలబద్ధకం, తేలికగా జలుబు దీర్ఘ వ్యాధులతో బాధ పడే వారిలో కన్పించే విటమిన్ ఎ' లోపానిది మంచి మందు కంటిలో పుల్లముక్క గ్రుచ్చుకున్నట్లుండి ఆందోళనతో కండ్లు మూసుకొని, నులుముకొనే పిల్లలికిది మంచి మందు. ఇవేగాక వ్యాధి లక్షణాల్ని బట్టి బెల్లడోనా, పచ్చటిల్లా, లెకోపొడియం, మెడోరినమ్, యంగ్రేషియ మందుల్ని వాడుకోవచ్చు. ❑

ఆరోగ్య భాగ్యం

# పండగను పిల్లలకు పరిచయం చేద్దామా ?



భారతదేశంలో ముఖ్యమైన పండగల్లో దసరా ఒకటి. చెడుపై మంచి విజయాన్ని సాధించిన రోజుగా విజయదశమిగా సంబరాలు చేసేఉకుంటాం. వేడుకలేనా.. మరి వాటి వెనక ఉన్న కథలూ పిల్లలకి తెలియాలిగా! కాబట్టి...

- దసరాలో సరస్వతి పూజ చేస్తాం కదా! పిల్లలను పూజలో వారి పుస్తకాలను ఉంచమనండి. అవి దేవీ స్వరూపమని చెప్పండి. పుస్తకాలను, చదువును గౌరవించడం నేర్చుకుంటారు.
- దేశంలో విజయదశమి నాడు కొన్ని ప్రాంతాల్లో రావణ దహనం నిర్వహిస్తారు కదా! ఇంట్లో పిల్లలతో రావణుడి బొమ్మను తయారు చేయించి, దాని వెనక కథను చెప్పండి. మధ్యలో తమ మార్చుకోవాల్సిన చెడు లక్షణాలనూ ఉదహరిస్తే సరి. తీరు మార్చుకోవడానికి ప్రయత్నిస్తారు.
- మీ పిల్లలకి తమ స్నేహితులను ఆహ్వానించమని చెప్పండి. అందరినీ కూర్చోబెట్టి దసరాల సంబంధిత కథలనరు చెప్పండి. ఆసక్తిగా వింటారు. పూర్తయ్యాక ప్రశ్నలు వేస్తానని చెబితే ఇంకా ఉత్సాహం చూపిస్తారు. అయితే గెలిచిన వారికి బహుమతులూ ఇవ్వాలి మరి.
- పిల్లలకు ఆహ్లాదంతో పాటు ఉత్తేజాన్ని కలిగించే కార్యకలాపాలను చేయించాలి. అందుకు పూజా మందిరం పూజా స్థలంలో పువ్వులతో రంగోలి వేయమని చెప్పాలి. పని పంచుకోవడం తెలియడమే కాదు.. మీకూ సాయంగా ఉంటారు.
- దసరాకి కొందరికి బహుమతులు ఇచ్చే అలవాటు ఉంటుంది. పిల్లలతో ఇప్పించానుకుంటే వారితోనే సిద్ధం చేయించండి. స్వయంగా బొమ్మలు, గ్రీటింగ్ కార్డులు వంటివి తయారు చేయిస్తే ఇంకా మంచిది. రంగులు వేసిన మట్టి దీపాలు ఇప్పించినా సరే స్వయంగా ఇచ్చామన్న భావన వారికీ కలుగుతుంది వారి సృజనాత్మకతా బయటపడుతుంది.
- పూజా ప్రసాదాల తయారీలో సాయం చేయయనండి. వారితో లడ్డూలు చుట్టించి బంధువులకి, స్నేహితులకి పంచేలా చేయాలి. పిల్లల సందడితో ఇల్లంతా ఆహ్లాదంగా మారుతుంది.
- కొందరు పిల్లలు సౌకర్యంగా లేవంటూ సంప్రదాయ దుస్తులను ధరించరు. వాటి తయారీ, వాటితో ముడిపడిన మన సంప్రదాయాల గురించీ చెప్పండి. వేయించాక ఇంట్లో వాళ్లందరినీ ఎలా ఉందో అడిగి కనుక్కోమనండి. అందరూ బాగుంది అంటే వాళ్లూ ఉత్సాహంగా వేసుకుంటారు. ❑




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 11-37, Morampudi Centre, Rajahmundry-533103. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No. 64863